తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం

fb.com/vaartha


Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 236 పేజీలు: 8+16 వెల: 6.50





గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిరు 7



## 297 పురాతన వస్తువులు భారత్‌కు ఇచ్చిన అమెరికా

**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** భారత్‌నుంచి అక్రమరవాణా వివిధ మార్గాల్లోతరలిపోయి అమెరికాను చేరిన కళాఖండాలు తిరిగి భారత్‌కు వస్తున్నాయి. క్వాడ్ శిఖరాగ్రసదస్సులోభాగంగా భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికా పర్యటనలో భారత్‌కు చెందిన 297 పురాతన వస్తువులు తిరిగి ఇచ్చేందుకు భారత్ అమెరికాలమధ్య ఒప్పందం కుదిరింది. భారత్‌నుంచి అమెరికాకు వెళ్లిన 297 పురాతన వస్తువులు వెనక్కి ఇస్తున్నందుకు అమెరికాకు ప్రధాని మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాదిజులైలో ఢిల్లీలోజరిగిన 46వ ప్రపంచ వారసత్వ కమిటీ సమావేశంలో సాంస్కృతిక వస్తువులను తిరిగి రప్పించడంపై అమెరికా భారత్‌లమధ్య ఒప్పందం జరిగింది. భారత్‌నుంచి యుఎస్‌కి కళాఖండాల అక్రమరవాణాను నిరోధించడం సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడంలో నిబద్ధతను బలోపేతంచేసుకోవాలని రెండుదేశాలునిర్ణయించాయి. వలసపాలకులు కొల్లగొట్టిన పురాతన వస్తువులు, సాంస్కృతిక సంపద చోరీ లూటీ అయిన వాటిని ఆయా దేశాలకు తిరిగి అప్పగించాలని 1970లో యునెస్కో తీర్మానించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనుంచి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, సింగపూర్, ఆస్ట్రేలియా, కెనడాలనుంచి అనేక పురాతన వస్తువులను స్వదేశానికి తీసుకురాగలిగింది. ఇందులో భాగంగా అమెరికా ఇప్పటివరకూ 578 పురాతన ఉత్పత్తులు అప్పగించింది. 2004-2013మధ్యకాలంలో భారత్‌కు కేవలం ఒకే వస్తువు వెనక్కివచ్చింది. 2014లో ఎన్డీయే ప్రభుత్వం పురాతన వస్తువులు వెనక్కి రప్పించాలని ముమ్మరంగా కృషిచేసింది. ఈ క్రమంలోనే 2021లో మోడీ అమెరికా పర్యటన అనంతరం 157 పురాతన వస్తువులు వెనక్కిరాగా 2023లో మరో 105 కళాఖండాలు తిరిగి భారత్‌కు చేరాయి. ఒక్క అమెరికానుంచే మొత్తం 578 వస్తువులు వెనక్కివచ్చాయి. వీటిలో 12వ శతాబానదనికిచెందిన అద్భుతమైన కాంస్యనటరాజ విగ్రహం కూడా ఉంది.

# జమిలిపై అంతా అలర్ట్

## ఎమ్మెల్యేలు ప్రజలతో మమేకం కావాలి

### ఇన్‌చార్జి మంత్రి వారానికి రెండు సార్లు జిల్లాలకు..


### సిఎల్పీ సమావేశంలో కొందరు ఎమ్మెల్యేలకు సిఎం వార్నింగ్

### ప్రధాని మోడీకి భవిష్యత్తు లేదు: ముఖ్యమంత్రి రేవంత్




సిఎల్పీ సమావేశంలో సిఎం రేవంత్, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్22:** దేశంపై నాలుగోసారి పట్టు సాధించడానికి మోడీ ప్రయత్నాలు చేస్తున్నాడని, నాలుగోసారి గెలవడం కోసమే ప్రధాని మోడీ జమిలీ ఎన్నికలు తీసుకువస్తున్నారని, జమిలీ ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌లో సిఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ పిసిసి నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సన్మానం చేశారు. మహేశ్‌కుమార్‌గౌడ్‌ను తెలంగాణ పిసిసి అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ,రాహుల్‌గాంధీలకు ధన్యవాదాలు తెలుపుతూ సిఎల్పీ ఏకగ్రీవ తీర్మానం చేసింది. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ,ప్రభుత్వం సమన్వయంతో ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. ప్రజల్లో ఉన్నవారికే జిల్లా అధ్యక్ష పదవులు ఇవ్వాలని పిసిసికి సూచించారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 36మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చామన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసినందుకే వారికి పదవులు ఇచ్చామన్నారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ఖచ్చితంగా అవకాశాలు వస్తాయన్నారు. నరేంద్రమోడీని ఓడించాల్సిన చారిత్రాత్మక అవసరం ఉన్న సమయంలో పిసిసి చీఫ్‌గా మహేశ్‌కుమార్ గౌడ్ బాధ్యత >>2



అమెరికాలోని విల్మింగ్టన్‌లో జరిగిన క్వాడ్ సదస్సులో ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్, ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్, జపాన్ ప్రధాని కిషిడా

# చైనా దూకుడుకు 'క్వాడ్' కళ్లెం!

## సదస్సులో అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ

### బంగ్లాదేశ్, ఉక్రెయిన్ పరిస్థితులపై ఆందోళన

### గర్భాశయ కేన్సర్ నిర్మూలనకు ఉమ్మడిపోరు

**న్యూయార్క్, సెప్టెంబరు 22:** నాలుగుదేశాల కూటమి క్వాడ్ సమావేశంలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కీలక వ్యాఖ్యలుచేసారు. చైనా దూకుడుగా ప్రవర్తిస్తూనే ఉందని, ఇలా దూకుడు చూపిస్తూ ఇండోపసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక,సాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాల్లో చైనామనందరినీ పరీక్షిస్తోందని,అయితే ఈసందర్భంలో దేశాలమధ్య పోటీకిదౌత్యం అవసరమని మేం నమ్ముతున్నామని >>2

## శివయ్యకు వాసనలేని నెయ్యి.. కాళహస్తిలోనూ కల్తీ మాయ 3



### శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా

# దిసనాయకే

## మార్క్సిస్టు నేతకే మొగ్గు చూపిన లంకేయులు

**కొలంబో, సెప్టెంబరు 22:** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠకు తెరపడింది. దేశ తొమ్మిదో అధ్యక్షుడుగా ఎన్పీపీనేత మార్క్సిస్టునేత అనురకుమార దిస్సనాయకే విజయం సాధించారు. తొలివిడత ఓటింగ్‌లో విజయానికిఅవసరమైన 50శాతానికిపైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాలేదు. దీనితో గెలుపును నిర్ధారించే రెండోరౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఈ లెక్కింపులో మార్క్సిస్ట్ నేత అనురకుమార దిస్సనాయకే తొలినుంచీ ఆధిక్యంలోకి రావడంతో చివరకు ఆయనే విజేతగా నిలిచారు.దిస్సనాయకేకు 56శాతం ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థులు సాజిత్‌ప్రేమదాస, ప్రస్తుత అద్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేలకు 19శాతం చొప్పున ఓట్లు >>2

# హడలెత్తిస్తున్న హైడ్రా

## అటు అమీన్‌పూర్.. ఇటు కూకట్‌పల్లి


### ఒకేరోజు 3 చోట్ల అక్రమ నిర్మాణాలు నేలమట్టం

### 8 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం




సంగారెడ్డిలో ఆదివారం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రా

**హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** నీటివనరులు పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా 12రోజుల తర్వాత హైదరాబాద్‌లో మరోసారి పంజా విసిరింది. మూడుచోట్ల బుల్డోజర్లతో విరుచుకుపడి ,పెద్దఎత్తున ఆక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి నల్లచెర్వు, సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని కిష్టారెడ్డి పేట, పటేల్‌గూడలో ప్రభుత్వ >>2



# గుట్టలెక్కిన జలం!

గోడ కట్టిన చోట ఎంత నీరు ఉండేదో విద్యుత్ స్తంభాలు చెప్తున్న సాక్ష్యం

### మారిపోయిన చెరువుల హద్దులు..

### అగ్రి వర్సిటీ వద్ద ఎఫ్‌టిఎల్ స్కాం

### జవాబు దాటవేస్తున్న అధికార గణం

### పెద్ద చెరువులో ఇరిగేషన్ లీలలు ఇంతింత కాదయా!

**సైబరాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** నీరు పల్లమెరుగు అన్న విశ్వజనీన సత్యానికి మరో నిర్వచనం చెప్పింది మన మహానగర నీటిపారుదల శాఖ.. న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతానికి కొత్త భాష్యం చెబుతూ పల్లంవైపు పారే చెరువు నీటిని సునాయసంగా గుట్టలెక్కించింది.. పెద్దచెరువును మింగుతున్న గద్దలపై ప్రభాతవార్త వరుస కథనాలు ప్రచురిస్తుండగా వారిని కాపాడేందుకు పడరాని పాట్లు పడుతోంది.. మూడువైపులా కొండగుట్టలు ప్రకృతి సోయగాలతో అలరారే చెరువును అంతర్రాష్ట రియలెస్టేట్ ముఠాకు అప్పగించేందుకు అనువైన అన్ని దార్లనూ వెతుకుతోంది.. ప్రేమావతిపేట పెద్ద చెరువులో వెతికేకొద్దీ ఇరిగేషన్ వారి లీలలు ఒక్కొక్కటిగా బయటపడుతున్న వైనమిది. రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పక్క నేవున్న ప్రేమావతి పేట పెద్దచెరువు రెవెన్యూ రికార్డుల ప్రకారం 98.450 >>2




ఇరిగేషన్ శాఖ విడుదల చేసిన మ్యాప్‌లో హిల్ ఏరియా వెనకకు ఎఫ్‌టిఎల్ ఉన్న దృశ్యం (వృత్తంలో)



# గుట్టలెక్కిన జలం!

>> ఎకరాల విస్తీర్ణంలో ఉండగా ఇరిగేషన్‌శాఖ అధికారుల సౌజన్యంతో అది దాదాపు 18 నుంచి 20 ఎకరాలు కుచించుకుపోయింది. చెరువు పక్కనే నిర్మాణాలు చేపడుతున్న రెండు అంతర్రాష్ట రియలెస్టేట్ కంపెనీలకు చెరువు భూమిని కట్టబెట్టేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు తమ శక్తియుక్తులన్నింటినీ వడ్డారు. ఇందులో భాగంగానే తూర్పువైపు ఉండాల్సిన ఎఫ్‌టిఎల్ ప్రాంతాన్ని ఏకంగా పడమటివైపు జరిపేశారు. పడమటివైపు ఉన్న ప్రభుత్వ స్థలంలోని కొండగుట్టలు నీటికి అడ్డం రాగా ఏకంగా నీటినే కొండగుట్టలెక్కించే విచిత్రాలు చేశారు. ఈవిషయమై గట్టిగా అడిగితే ప్రభుత్వ స్థలంలోని కొండల్లోనే పదెకరాల ఎఫ్‌టిఎల్ ఉందంటున్నారు. చెప్పడమేకాదు తాము రూపొందించిన మ్యాపులో హిల్ ఏరియా అని చూపిస్తూ విచిత్రంగా దాని వెనకవైపు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌ను చూపిస్తున్నారు. గత 15 సంవత్సరాలుగా గుగుల్ ఉపగ్రహ చిత్రాల్లో ఏనాడూ నీరుచేరని, అసలు నీరు చేరే అవకాశమే ఉండని కొండ ప్రాంతాన్ని ఎఫ్‌టిఎల్ కింద చూపిస్తూ రెండేళ్ల క్రితం మట్టి నింపేవరకు నిండనీటితో కళకళలాడిన ప్రాంతాన్ని అసలు నీరే తాకని పట్టాభూమి అంటున్నారు. అధికారులు ఎంత బుకాయించినా చెరువునీటికి అడ్డంగా కట్టిన బండ్ పక్కనే ఉన్న విద్యుత్ స్థంభాలు మూడొంతుల మేర మునిగివుండి అక్కడి చెరువు లోతుకు సాక్షంగా నిలుస్తున్నాయి.

**చుట్టు కొలతల్లోనూ చుట్టి పడేశారు..!**

ఇటీవల హైడ్రా అధికారులు చెరువుల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతల నేపథ్యంలో ఆగమేఘాల మీద కదిలిన ఇరిగేషన్‌శాఖ బడా నిర్మాణసంస్థలకు అనుకూలంగా కాగితాల్లో పెద్దచెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లను గీసి హెచ్‌ఎమ్‌డిఏ అధికారిక వెబ్‌సైట్‌లో చేర్చారు. వారు మ్యాపులో పేర్కొన్న ప్రకారం యూనివర్సిటీవైపు ఉన్న చెరువుకట్ట పొడవు 628 మీటర్లు సరిగానే ఉన్నా చెరువు చుట్టుకొలత మాత్రం పొంతన లేకుండా ఉంది. మ్యాపులో 3,158 మీటర్లు ఉంటే ఫీల్డ్ ఏరియా మెజర్‌మెంట్‌లో 2,700మీటర్లు దాటడంలేదు. అవసరంకోసం కొంత చెరువును కొండెక్కించినా కూడా చుట్టుకొలత సరిపోని పరిస్థితి నెలకొంది. ఈవిషయమై ఇరిగేషన్ అధికారి విశ్వంను వివరణ కోరగా ఇప్పటికీ అంతా సవ్యంగానే ఉందని సమాధానమిస్తున్నాడు.

**ఇరిగేషన్ వారే కేసులు నమోదు చెయ్యాలి:డిప్యుటీ కలెక్టర్**

ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టేవారిపై చట్టప్రకారం ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని రాజేంద్రనగర్ డిప్యుటీ కలెక్టర్ రాములును వార్త ప్రతినిధి వివరణ కోరగా ఆ అధికారం తమకులేదన్నారు. గతంలో కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఆ అధికారం పూర్తిగా ఇరిగేషన్‌శాఖకే ఉంటుందన్నారు. కసాయివాడికే గొర్రెనప్పజెప్పినట్లు గత ప్రభుత్వం అమూల్యమైన చెరువులను అక్రమనిర్మాణ సంస్థలకే అప్పగించగా నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తమను తామేసమర్థించుకుంటున్నారు. ఇప్పటికైనా ఈవిషయ మై ప్రభుత్వపెద్దలుస్పందించి చెరువులపరిరక్షణలో పారదర్శకత చూపించాలనిప్రజలు కోరుతున్నారు.





న్యూయార్క్‌లో మోడీ- అండ్ యూఎస్-ప్రొగ్రెస్ టుగెదర్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రధాని, హాజరైన ప్రవాస భారతీయులు

# ప్రవాస భారతీయుల నిబద్ధత సాటిలేనిది

## అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్22:** ప్రవాస భారతీయులు ఎల్లప్పుడూ దేశానికి బలమైన బ్రాండ్ అంబాసిడర్లుగా ఉన్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. అమెరికాలోని భారతీయుల నైపుణ్యాలు, నిబద్ధత సాటిలేనివని, వారు ఇరు దేశాలను అనుసంధానించినట్లు చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ... న్యూయార్క్ వేదికగా నిర్వహించిన మోడీ అండ్ యూఎస్-ప్రొగ్రెస్ టుగెదర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ మేరకు ప్రసంగించారు. తాను ఎటువంటి పదవుల్లో లేని సమయంలోనే అగ్రరాజ్యంలోని దాదాపు 29 రాష్ట్రాల్లో పర్యటించినట్లు మోడీ గుర్తు చేసుకున్నారు. ప్రధానిగా అమెరికా పర్యటనల్లో భాగంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాలను ప్రస్తావించారు. ఇక్కడి భారతీయులు ప్రతిసారీ పాత రికార్డులను చెరిపేశారని పేర్కొన్నారు. ఇండో అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యుఎస్ఏ(ఐఏసియు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రవాస భారతీయులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు దేవీశ్రీ ప్రసాద్ తదితరులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రధాని మోడీ ఈనెల 23న (సోమవారం) న్యూయార్క్‌లోని ఐరాస జనరల్ అసెంబ్లీలో 'సమ్మిట్ ఆఫ్ ది ఫ్యూచర్'ను ఉద్దేశించి ప్రసంగించారు.

# జమిలిపై అంతా అలర్ట్

>> చేపట్టారన్నారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్‌గాంధీ బలమైన ఆలోచన అని, రాహుల్ ఆలోచన మేరకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించామన్నారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే కచ్చితంగా జనాభాను లెక్కించాల్సిందేనన్నారు. బీసీ జనగణన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. 9 నెలల్లో ఒక్క రోజు కూడా నేను సెలవు తీసుకోలేదని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాగా, కాంగ్రెస్ పార్టీలోని పలువురు ఎమ్మెల్యేలను ఉద్దేశించి సిఎం వార్నింగ్ ఇచ్చారు. పార్టీలోని కొందరు ఎమ్మెల్యేలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, జాగ్రత్తగా మెలగాలని వారికి సిఎం రేవంత్‌రెడ్డి హితవు పలికారు. ప్రతి ఎమ్మెల్యే సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు నియోజకవర్గ ప్రజలను కలిసేందుకు సమయం కేటాయించాలని పార్టీ ఎమ్మెల్యేలకు సూచించారు. భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 27 రోజుల్లో రూ.18వేల కోట్ల రుణమాఫీ చేయలేదన్నారు. రైతు రుణమాఫీ కావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు తీసుకురాబోతున్నామని, ఈ కార్డు ఆధారంగానే ఆ ఫ్యామిలీకి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. అధికారం కోల్పోయిన అసహనంతో ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఇంచార్జ్ మంత్రులు వారానికి రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలని సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టే విధంగా సన్నద్ధంగా ఉండాలని పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం స్పష్టం చేశారు.

సిఎల్పీ సమావేశంలో మొదట మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పిసిసి అధ్యక్ష పదవిని ఒక బాధ్యతగా భావిస్తానని స్పష్టం చేశారు. పార్టీని ముందుకు నడపడంలో సమిష్టి బాధ్యత అవసరమని నేను నమ్ముతున్నానని తెలిపారు. కార్యకర్తలు, నాయకులకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తగా ఉంటానని తెలిపారు. కార్యకర్తలు, కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలను గెలిపించుకోవాలని చెప్పారు. జిల్లా ఇంచార్జ్ మంత్రులపై ఎక్కువ బాధ్యత ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం స్థానాలను గెలవాలన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలను పార్టీ, ప్రజా ప్రతినిధులు జనంలోకి తీసుకెళ్లాలన్నారు. కెసిఆర్ అబద్ధాలతో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించారన్నారు. కెసిఆర్ పదేళ్లలో రూ.7లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లారని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ ఈ దేశానికి ఆశాకిరణం... రాహుల్‌ను ప్రధాని చేయడమే ధ్యేయంగా అంతా పనిచేయాలన్నారు. ప్రధాని మోడీకి భవిష్యత్తు లేదన్నారు. కులం, మతం పేరుతో యువతను తప్పుదారి పట్టిస్తున్నారని, వారిని చైతన్య పరచాలన్నారు. రాహుల్‌గాంధీతో చేయి కలిపి ముందుకు సాగాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనారిటీలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఆశీస్సులు ఎప్పుడు రాష్ట్ర కాంగ్రెస్‌కు ఉంటాయన్నారు. కార్యకర్తల కష్ట సుఖాలు తెలుసుకొని ముందుకు వెళ్తానన్నారు. రెండోసారి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు.

**పార్టీ కోసం పని చేయాల్సిందే... దీపాదాస్ మున్షీ ఆదేశం**

స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి పేర్కొన్నారు. సిఎల్పీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేలు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పార్టీ బలోపేతం కోసం పనిచేయలన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసినప్పుడు లీడర్లకు మైలేజ్ పెరుగుతుందని,. ఇందుకోసం ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. తాను పార్టీ డెవలప్‌మెంట్ విషయంలో స్ట్రిక్ట్‌గా ఉంటానని, కానీ కష్టపడి పని చేసినోళ్ల విలువను కచ్చితంగా పెంచుతామని తెలిపారు. తాను ఏఐసిసికి ఇచ్చే రిపోర్టు కూడా ఇదే లైన్‌లో ఉంటాయన్నారు. పార్టీ కోసం పనిచేయాల్సిందేనని దీపాదాస్ మున్షి నొక్కి చెప్పారు. సిఎల్పీ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు తదితరులు హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 23-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి మ.1.51
రోహిణి రా.10.06
వర్జ్యం : మ.2.25-3.57,
(2) తె.3.39-5.14
దు.మ.12.33-1.21, (2)మ.2.58-3.46
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** శాస్త్ర సాంకేతిక విషయంలో ఆసక్తి చూపుతారు. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**వృషభం :** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. సమీప బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మిథునం:** సంఘంలో గౌరవంపొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమించి ముందుకు సాగుతారు.

**కర్కాటకం :** ఆరోగ్యం మెరుగు పడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం:** కాంట్రాక్టులు చేపట్టే వీలుంది. ప్రముఖులనుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**కన్య :** పారిశ్రామిక, సాంకేతిక, కళారంగాల వారికి యోగదాయకమైన కాలం.

**తుల :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు తుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** పనుల్లో ఆటంకాలు ఎదురైనా అధి గమిస్తారు. విద్యార్థులు, నిరుద్యోగులు యత్నాలలో ఆటంకాలు ఎదురై సన్నిహితుల సాయం అందుకొంటారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. రాజకీయ రంగాలవారికి పదవియోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 22/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 746946
2nd Prize Rs.7000/- 17406
3rd Prize Rs.3500/-
00770 01344 16669 24850 25399
26894 35826 71252 79739 90028
4th Prize Rs.200/-
0178 0870 2107 2507 3284
5569 6239 8617 9295 9366
5th Prize Rs.100/-
0808 1053 3021 3183 3290
6592 7680 7908 9440 9590
6th Prize Rs.50/-
0168 2668 3997 5214 6580 8429
0265 2779 4304 5385 6666 8443
0399 2849 4468 5468 6690 8547
0519 2899 4473 5488 6826 8578
0563 2944 4496 5638 6857 8605
0730 3339 4503 5674 6914 8762
1036 3436 4592 5772 6968 8836
1222 3510 4594 5950 7625 8956
1244 3518 4724 5962 7628 8974
1245 3534 4788 5972 7632 8978
1250 3537 4898 5981 7642 9049
1469 3540 4928 6049 7669 9145
1570 3543 5048 6078 7989 9470
1594 3600 5049 6147 7998 9794
1777 3613 5051 6196 8062 9963
2065 3981 5085 6320 8165
2068 3985 5206 6449 8344

**SINGAM SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 135479
2nd Prize Rs.7000/- 51587
3rd Prize Rs.3500/-
02200 09776 13655 33861 42934
50949 59186 62590 64186 85592
4th Prize Rs.200/-
1162 1683 1968 2993 4513
5515 5620 6794 8970 9154
5th Prize Rs.100/-
0092 0510 0565 1382 3151
5228 7235 7556 8494 8920
6th Prize Rs.50/-
0135 1741 3915 5704 7273 9072
0201 2250 4056 5709 7491 9090
0371 2337 4073 5793 7755 9201
0464 2616 4119 5930 8025 9236
0471 2640 4438 5970 8076 9362
0508 2681 4481 6114 8151 9460
0696 2850 4488 6257 8231 9519
0747 2909 4593 6290 8293 9600
0842 3057 4828 6342 8575 9604
0942 3161 4859 6700 8663 9615
0959 3311 5055 6713 8689 9690
1219 3327 5085 6753 8772 9704
1392 3600 5122 6891 8837 9749
1455 3608 5164 6928 8840 9819
1609 3685 5421 6944 8994 9846
1665 3740 5520 6962 9055
1695 3834 5657 7272 9061

**KUIL SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 711264
2nd Prize Rs.7000/- 51309
3rd Prize Rs.3500/-
13325 20699 37187 43745 58413
61505 78780 87779 98528 99292
4th Prize Rs.200/-
0151 1351 2603 2613 3830
6594 7133 8925 8977 9137
5th Prize Rs.100/-
1527 2032 3554 4629 4704
5361 8015 8673 8850 9937
6th Prize Rs.50/-
0185 1726 3044 4650 6231 8573
0203 1839 3361 4760 6330 8763
0227 1846 3382 4841 6647 8915
0336 1855 3411 4939 6710 9065
0362 1955 3492 5118 6732 9116
0637 2236 3539 5171 6936 9173
0833 2248 3577 5300 6964 9237
0845 2264 3604 5687 7164 9679
0897 2381 4058 5736 7291 9686
0947 2507 4208 5754 7385 9790
1195 2546 4313 5818 7550 9793
1320 2627 4371 5846 7635 9841
1396 2645 4372 5872 7657 9860
1519 2756 4400 5884 7687 9873
1568 2761 4586 5988 7797 9876
1573 2862 4616 6158 7976
1580 2980 4631 6175 8178

**ROSA SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 566478
2nd Prize Rs.7000/- 74248
3rd Prize Rs.3500/-
11921 13259 22287 23753 40276
49443 55995 74903 84298 93907
4th Prize Rs.200/-
0210 1579 3433 3533 3744
5720 6692 8265 9553 9606
5th Prize Rs.100/-
0179 2670 4530 4599 5075
6564 6894 7267 7661 8850
6th Prize Rs.50/-
0079 1896 4180 5542 7263 8410
0113 1908 4208 5780 7332 8429
0191 2088 4225 5984 7377 8872
0374 2244 4247 6081 7521 8899
0495 2333 4358 6111 7616 9127
0558 2508 4374 6159 7670 9182
0724 2871 4585 6230 7805 9288
0908 2962 4617 6482 7899 9486
0970 3042 4625 6533 7970 9488
1019 3108 4631 6680 8023 9638
1208 3241 4692 6831 8033 9779
1231 3246 4758 6864 8074 9784
1374 3574 4952 6923 8177 9906
1412 3647 5025 6973 8219 9965
1418 3766 5248 7071 8263 9985
1616 3829 5345 7189 8355
1707 3984 5503 7213 8397

**DEAR SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 683744
2nd Prize Rs.7000/- 41181
3rd Prize Rs.3500/-
09197 15381 18249 19235 34972
43163 52176 70515 80112 95394
4th Prize Rs.200/-
1166 2948 3496 3569 5758
5975 6457 7234 7969 8561
5th Prize Rs.100/-
0389 1658 1726 1912 2052
3638 4286 6796 8365 8902
6th Prize Rs.50/-
0011 1510 3239 4592 6287 8383
0068 1517 3285 4605 6307 8501
0174 1754 3291 4681 6312 8606
0211 1824 3710 4716 6394 8648
0509 2300 3712 4872 6429 8748
0578 2334 3715 4931 6476 8968
0762 2407 4015 5123 6621 9331
0851 2433 4026 5182 6897 9425
0859 2497 4117 5315 7188 9477
0878 2512 4128 5361 7215 9600
0907 2702 4157 5586 7326 9627
1003 2881 4173 5588 7995 9688
1068 2910 4247 5613 8077 9821
1199 2923 4281 5702 8078 9826
1332 3013 4424 5785 8175 9923
1380 3046 4441 6067 8200
1405 3232 4545 6146 8317

**THANGAM SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 269857
2nd Prize Rs.7000/- 36252
3rd Prize Rs.3500/-
10717 18413 21146 32069 39492
66274 77781 81285 86272 86868
4th Prize Rs.200/-
1665 1983 2661 4240 4254
6145 8097 9276 9349 9351
5th Prize Rs.100/-
1243 2152 2154 3608 3747
4271 4805 5152 5755 8007
6th Prize Rs.50/-
0081 1446 3125 4916 6569 8409
0086 1521 3216 4918 6585 8462
0252 1554 3361 4919 6704 8489
0286 1563 3514 5001 7079 8779
0419 1655 3626 5018 7090 8796
0498 1974 3842 5435 7147 8882
0622 2005 3945 5509 7148 8974
0635 2121 4106 5723 7181 9034
0764 2149 4308 5762 7436 9049
0815 2256 4440 5878 7544 9246
0927 2257 4501 5934 7696 9429
0966 2294 4503 5986 7761 9742
1029 2323 4521 6080 7909 9820
1088 2521 4623 6160 8032 9950
1272 2547 4769 6197 8049 9955
1280 2563 4832 6220 8093
1376 2751 4895 6565 8321

## THE GOVERNMENT OF BODOLAND
Results of 22/09/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 457533
2nd Prize Rs.7000/- 83399
3rd Prize Rs.3500/-
13288 13388 34500 49283 69207
70467 70889 81216 84054 92724
4th Prize Rs.200/-
0142 0431 3885 5022 5112
5175 7027 7755 8315 9657
5th Prize Rs.100/-
0289 0576 2775 3854 4207
5820 6707 7227 8184 8462
6th Prize Rs.50/-
0003 1907 3501 4817 6900 8596
0045 1995 3534 4922 6936 8651
0072 2275 3598 4953 6940 8924
0481 2318 3636 5048 7050 9261
0634 2370 3638 5057 7068 9267
0696 2509 3732 5097 7098 9434
0725 2579 3822 5118 7161 9549
0837 2727 3957 5254 7323 9685
1061 2897 4059 5260 7386 9702
1150 2919 4085 5406 7486 9772
1282 2928 4301 5453 7627 9826
1292 2933 4561 5541 7714 9846
1573 3237 4575 5678 7720 9904
1705 3341 4577 5873 7764 9940
1738 3365 4632 6030 8076 9950
1757 3397 4639 6359 8217
1877 3473 4760 6697 8304

**NALLANERAM SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 869940
2nd Prize Rs.7000/- 82716
3rd Prize Rs.3500/-
03876 16849 47639 54243 58901
81573 82304 85586 85835 91568
4th Prize Rs.200/-
0689 1390 1543 1800 1825
4507 5841 7675 8071 9830
5th Prize Rs.100/-
0925 1589 2341 2494 4074
4209 5775 6898 9145 9316
6th Prize Rs.50/-
0006 1477 3738 5450 7556 8726
0069 1566 3835 5755 7633 8950
0119 1637 3884 5764 7772 9008
0120 1811 4019 5911 7917 9180
0232 1817 4020 6145 7985 9234
0233 2035 4024 6180 7993 9239
0450 2163 4383 6186 8121 9275
0497 2230 4407 6255 8144 9284
0516 2366 4800 6587 8461 9363
0603 2377 4801 6595 8478 9400
0742 2509 4836 6647 8502 9434
0808 2661 4954 6780 8542 9695
0838 3336 5075 6827 8554 9720
0865 3497 5141 7169 8556 9824
0953 3529 5199 7233 8600 9963
1212 3598 5297 7324 8605
1282 3608 5375 7431 8689

**KUMARAN SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 132645
2nd Prize Rs.7000/- 10495
3rd Prize Rs.3500/-
07721 19884 24480 53084 54342
56156 72958 86775 91021 92371
4th Prize Rs.200/-
0204 2292 2697 2844 2862
3171 3847 5065 5397 8351
5th Prize Rs.100/-
0286 1178 1259 1295 7111
7608 8977 9393 9613 9669
6th Prize Rs.50/-
0089 1543 3471 4844 6469 8736
0120 1589 3474 4913 6698 8807
0137 1678 3521 5334 7086 8905
0187 1710 3538 5367 7157 8964
0249 1759 3955 5411 7437 9004
0296 1918 4078 5420 7614 9030
0353 2102 4146 5794 7737 9242
0559 2109 4155 5880 7763 9319
0572 2130 4249 5981 7787 9436
0587 2217 4344 5991 7927 9524
0820 2442 4433 5994 7987 9802
0922 2611 4465 6062 8045 9827
1060 2848 4505 6218 8046 9922
1219 3036 4556 6247 8159 9935
1271 3160 4638 6280 8259 9961
1389 3237 4700 6295 8464
1534 3297 4730 6376 8695

**VISHNU SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 475308
2nd Prize Rs.7000/- 18389
3rd Prize Rs.3500/-
10231 11979 28476 31216 55851
59640 74715 74824 80111 98334
4th Prize Rs.200/-
1314 1851 2740 2783 4848
6179 6808 6881 7168 8501
5th Prize Rs.100/-
2345 2611 2923 4064 4644
5101 6537 7740 9112 9379
6th Prize Rs.50/-
0137 1019 2877 4194 6067 7803
0201 1155 2937 4387 6092 7864
0202 1261 3027 4482 6108 7940
0290 1517 3155 4541 6151 8071
0350 1597 3177 4587 6482 8177
0468 1637 3192 4718 6544 8250
0471 1679 3313 4902 6551 8413
0592 1730 3328 5143 6618 8828
0815 1811 3331 5188 6788 8914
0821 1886 3512 5192 7052 8978
0845 1903 3620 5218 7371 9092
0854 2200 3833 5266 7452 9389
0892 2338 3918 5442 7491 9491
0929 2346 3978 5525 7530 9712
0939 2498 4034 5882 7686 9831
0952 2674 4111 5946 7713
1013 2840 4136 6049 7757

**SWARNALAXMI SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 697933
2nd Prize Rs.7000/- 42515
3rd Prize Rs.3500/-
18288 18768 29404 31952 53229
53465 64364 64867 75630 86625
4th Prize Rs.200/-
0116 1789 2679 3349 3608
3838 4744 7015 7599 8400
5th Prize Rs.100/-
0959 1616 3366 5974 6243
7221 7693 8805 9445 9720
6th Prize Rs.50/-
0015 1651 3363 5689 7463 8596
0019 1653 3436 5902 7480 8707
0114 1794 3478 5984 7484 8920
0149 1881 3740 6224 7524 9119
0194 1889 3876 6343 7567 9152
0321 2010 4019 6428 7572 9170
0668 2015 4290 6503 7650 9205
0733 2283 4432 6904 7685 9246
0943 2368 4460 6911 7759 9558
1010 2391 4604 6995 7816 9628
1136 2506 4622 7143 7879 9684
1168 2535 4683 7146 7882 9704
1191 2617 4839 7308 7897 9783
1211 2642 5040 7316 8039 9787
1300 2747 5113 7333 8395 9959
1506 2761 5125 7364 8455
1626 3049 5656 7409 8524

**LION SERIES Dr No:12**
1st Prize Rs.100000/- 863768
2nd Prize Rs.7000/- 85137
3rd Prize Rs.3500/-
17596 39293 41427 52497 63329
74261 74751 85528 96497 96692
4th Prize Rs.200/-
1270 1609 3821 4671 5013
5608 7109 7545 7878 9351
5th Prize Rs.100/-
0384 0908 1886 2121 6404
7050 7278 8730 9171 9517
6th Prize Rs.50/-
0066 2358 3751 5122 7023 8611
0068 2383 3765 5147 7118 8681
0304 2400 3910 5183 7120 8682
0400 2529 4019 5185 7132 8877
0495 2581 4070 5246 7166 8986
0621 2709 4245 5291 7500 9248
0810 2726 4252 5455 7540 9260
0841 2815 4256 5477 7544 9285
0943 2907 4277 5622 7570 9371
1496 3036 4347 5883 7575 9410
1740 3048 4605 6178 7632 9511
1771 3250 4858 6259 7746 9608
1779 3257 4892 6730 7917 9651
1894 3371 4978 6831 8075 9664
1905 3498 5032 6853 8133 9878
1996 3577 5074 6867 8221
2222 3627 5115 6979 8280

## గురునానక్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్22:** సిక్కు మత స్థాపకుడు గురునానక్ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్ర పటానికి ఆదివారంనాడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

# చైనా దూకుడుకు 'క్వాడ్' కళ్లెం!

>> జోబైడెన్ అన్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సైతం ఆదేశ ప్రయోజనాలను దూకుడుగా కొనసాగించేందుకు ఇతర దేశాలతో దౌత్యపరమైన విధానాలు అమలుచేయాలనియోచిస్తున్నారని విన్నానని, ముఖ్యంగాచైనాలో దేశీయ ఆర్థిక సవాళ్లపై జీజిన్‌పింగ్ దృష్టిసారించారని, చైనాలో అల్లకల్లోలం తగ్గించేందుకు దృష్టిసారించినట్లు తెలుస్తోందని అన్నారు. దక్షిణచైనా సముద్రం, తూర్పు చైనా సముద్రంలోచైనా ఆధిపత్యం ప్రదర్శించేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్నతరుణంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ వ్యాఖ్యలుప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మొత్తం దక్షిణచైనా సముద్రంపై తమదే సార్వభౌమాధికారం అని చైనా వాదిస్తున్న సంగతి తెలిసిందే. చైనా వైఖరిపై వియత్నాం, మలేసియా, బ్రూనై, ఫిలిప్పీన్స్ ఇతర ఆగ్నేయాసియా దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. క్వాడ్ సదస్సులో కాన్సర్ మూన్‌షాట్‌పై ఎక్కువ నిర్వహించారు. కేన్సర్‌పై పోరాటానికి ప్రపంచ నేతలంతా మద్దతు తెలిపారు. ప్రధానిమోడీ మాట్లాడుతూ గర్భాశయ కేన్సర్‌పై పోరాడేందుకు భారత్ అమలుచేసిన కార్యక్రమాలు వివరించారు. కేన్సర్ సంరక్షణలో నివారణకు సహకారం అవసరమని, కేన్సర్ భారాన్ని తగ్గించేందుకు స్క్రీనింగ్, రోగనిర్ధారణ, చికిత్సకు సమగ్ర విధానం అవసరం అవుతుందని, ఈప్రోగ్రామ్‌ను భారత దేశంలో భారీ స్థాయిలో అమలుచేయబడుతోంది. భారత్‌ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్యబీమా పథకం అమలుచేస్తోందన్నారు. వన్ ఎర్‌నత వన్ హెల్త్ స్ఫూర్తితో క్వాడ్‌మూన్‌షాట్ ఇనిషియేటివ్‌కింద నమూనా కిట్‌లు వ్యాక్సిన్‌లకోసం 7.5 మిలియన్ డాలర్లను మోడీప్రకటించారు. దీనితోపాటు ఇండో పసిఫిక్ దేశాలకు గావి, క్వాడ్ కార్యక్రమాలకింద భారత్‌నుంచి 40 మిలియన్ డోసులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ 40 మిలియన్లవ్యాక్సిన్‌డోసులు కోట్లాదిప్రజల జీవితాల్లో ఆశాకిరణాలుగా మారనున్నాయన్నారు. క్వాడ్ పనిచేస్తోంది కేవలం దేశాలకోసం కాదని, ప్రజల సంక్షేమంకోసమన్నారు. రేడియోథెరపీ చికిత్స, సామర్థ్యం పెంపొందించడంలోకూడా భారత్ సహకరిస్తుందని ప్రధాని అన్నారు. అమెరికా ఇప్పటికే చర్యలుప్రారంభించిందని, 95 కంటే ఎక్కువ కొత్త విధానాలుప్రకటించినట్లు బైడెన్ చెప్పారు.

# హడలెత్తిస్తున్న హైడ్రా

>> స్థలాలలను ఆక్రమించి నిర్మించిన నివాసాలను ,బిల్డింగ్‌లను నేలమట్టం చేసింది. ఈమేరకు ఆదివారం జరిగిన కూల్చివేతలకు సంబంధించిన వివరాలను హైడ్రా మీడియాకు వెల్లడించింది. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో నివాసం కోసం కాకుండా వ్యాపారం కోసం ఏర్పాటు చేసిన నిర్మాణాలను మాత్రమే నేడు కూల్చివేసినట్లు స్పష్టం చేసింది. కూకట్‌పల్లి నల్లచెర్వు 27 ఎకరాల విస్త్రీర్ణంలో ఉండగా సర్వే నెంబర్ 66,67,68,69లో 16 కమర్షియల్ షెడ్లు, ప్రహరీ గోడలను ఆక్రమంగా నిర్మించినట్లు గుర్తించామని వాటిని కూల్చివేసి 4ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. అలాగే సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట్, పటేల్‌గూడలో ఉన్న ప్రభుత్వం భూములను ఆక్రమించి వాణిజ్య కార్యకలాపాల కోసం భవనాలు నిర్మించారని పేర్కొంది. కిష్టారెడ్డిపేటలో సర్వేనెంబర్ 164లో వాణిజ్యపరంగా నిర్వహిస్తున్న 3 ఐదంతస్తుల భవనాలను కూల్చివేశామని, అక్కడ ఎకరం ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. అలాగే పటేల్‌గూడలోని సర్వే నెంబర్ 12/2, 12/3లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి 25 నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని, వాటిని తొలగించి 3ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఈమూడు ప్రాంతాల్లో కలిపి మొత్తం 8ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించినట్లు హైడ్రా వివరించింది. ఇందుకు రెవెన్యూ, నీటిపారుదల, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి సంయుక్తంగా మూడుచోట్ల ఆపరేషన్ చేపట్టామని వెల్లడించింది. కాగా హైడ్రా ఏర్పడి రెండు నెలలుపూర్తిగా ఇప్పటివరకు 26చోట్ల 306 అనధికారిక నిర్మాణాలను కూల్చివేసి 119 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుంచి విడిపించింది.

**బాధితుల కన్నీళ్లు...** అమీన్‌పూలో ఆక్రమణల తొలగింపు సందర్భంగా బాధితులు కంటతడి పెట్టారు. తెల్లవారుజామునే వచ్చి పోలీసుల బందోబస్తుతో కూల్చివేతలు చేపట్టారని అమీన్‌పూర్ మాజీ సర్పంచి, బిల్డర్ చంద్రశేఖర్, బాధితులు హైడ్రా అధికారులపై మండిపడ్డారు. కోర్టులో స్టేటస్‌లో ఉన్నా కూడా కూల్చివేతలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పాటి శాపంగా మారిందని.. ఇంట్లో కిరాయికి నివాసం ఉంటున్న వారి ఇండ్లను కూడా వదలకుండా ఇంట్లోని విలువైన సామాన్లు కూడా తీసుకోనివ్వలేదని, పోలీసులతో తమను అడ్డుకున్నారని బాధితులు వాపోయారు.

గతంలో అధికారులు అట్టి భవన నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చి ఇప్పుడు మాకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని బాధితులు, ప్రజా సంఘాలు మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు అమీన్‌పూర్ ప్రభుత్వ స్థలాల్లో పర్మిషన్ జారీ చేసిన అధికారుల జాబితాను బయటకి తీసి వెంటనే వారిని ఉద్యోగం నుంచి తొలగించాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి ఢిల్లీలో కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్22:** 10వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ 23,24వ తేదీలలో ఢిల్లీలో జరుగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాశ్ ముదిరాజ్ ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వీరు ఢిల్లీకి వెళ్లారు. వీరితో పాటు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, జాయింట్ సెక్రటరీ ఉపేందర్‌రెడ్డిలు కూడా ఈ సదస్సులో పాల్గొంటారు.

## శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా దిసనాయకే

>> వచ్చాయి. రెండో విడత మొదటి రౌండ్‌లో నేషనల్ పీపుల్స్ పవర్ అభ్యర్థి అనుర కుమార దిస్సనాయకే ఏకంగా 39.52 శాతం ఓట్లుసాధించారు. విపక్షనేత సాజిత్‌ప్రేమదాస 34.28శాతం ఓట్లతో రెండోస్థానంలో ఉన్నారు. దిస్సనాయకే, ప్రేమదాసలు అత్యధికశాతం ఓట్లను సాధించినట్లు ఎన్నికల కమిషన్ చైర్మన్ ఆర్ ఎంఎల్ రత్నాయకే తెలిపారు. అయినా కూడా విజయానికి అవసరమైన 50శాతానికిపైగా ఓట్లను ఎవరూసాధించలేదని అన్నారు. అందుకే రెండోప్రాధాన్య ఓట్లను లెక్కించి ఇద్దరు అభ్యర్థుల ఓట్లకు జోడించి అత్యధిక మెజార్టీ వచ్చినవారిని విజేతగా ప్రకటిస్తామన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా ఓటర్లు ప్రాధాన్యక్రమంలో ముగ్గురు అభ్యర్థులకు ఓటువేసారు. తొలి ప్రాధాన్య ఓట్లలో 50శాతానికి పైగా ఓట్లు సాధించినవారు విజేతగా నిలుస్తారు. గెలుపుకోసం అవసరమైన 50శాతం ఓట్లు ఎవరికీ రాకుంటే రెండుమూడో ప్రాధాన్య ఓట్లను లెక్కించడం ద్వారా విజేతను నిర్ణయిస్తారు. శ్రీలంక ఎన్నికల్లో రెండో ప్రాధాన్యతా ఓట్లు లెక్కించేపరిణామాలు ఎప్పుడూ రాలేదు. మొదటి ప్రాధాన్య ఓట్ల సమయంలోనే విజేత ఎవరో ఖరారయ్యేవారు. ప్రస్తుతం 5.6 మిలియన్ ఓట్లు రాబట్టుకుని దిస్సనా యకే అధిక్యంలో ఉన్నారు. సాజిత్ ప్రేమదాస 4.3 మిలియన్ ఓట్లతో రెండోస్థానంలో ఉన్నారు. జెవిపి ఫ్రంట్ నేషనల్‌పీపుల్స్ పవర్ సుమారు ఏడుమిలియన్‌ఓట్లను సాధించుకునే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, దీనివల్ల 50 శాతం మార్కు దాటుతుందని ముందు అంచనాలువేసారు. అయితే తొలిరౌండ్‌రాకపోవడం తో రెండోప్రాధాన్యతా ఓటింగ్‌లో ఈ ఓట్లు వచ్చాయి. ఈ ఎన్నికల్లో దేశంలోని 22జిల్లా ల్లో15 జిల్లాల్లో ఆధిక్యం ప్రదర్శించారు. మొత్తం 160 పోలింగ్ డివిజన్లలో దిస్సనాయ కేకు 42.31శాతం ఓట్లు వచ్చాయి. అదే ప్రేమదాసా కు 32.76శాతం వచ్చాయి. రణిల్ విక్రమ్‌సింఘేకు 17.27శాతం ఓట్లు వచ్చి మూడోస్థానంలో నిలిచారు.



శ్రీకాళహస్తీశ్వరుడి ఆలయం

# శివయ్యకు వాసన లేని నెయ్యి!

## ముక్కంటి ఎదుటనే కంట్రాక్టర్ల మాయాజాలం
## పొగచూరుతున్న స్వామి, అమ్మవార్ల గర్భగుడులు
## అధికారుల చేతివాటం.. పాలకుల ఉదాశీనత
## శ్రీకాళహస్తిలోనూ తిరుమల తరహా కల్తీ!

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సరఫరా చేస్తున్న ప్రసాదం తయారీ, స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతలకు వెలిగిస్తున్న నెయ్యిలో నాణ్యత శాతం ఎంత? కాంట్రాక్టర్లు మాయాజాలంతో శివయ్య కు శఠగోపం వేస్తుండగా కాంట్రాక్టర్లకు పుర్తి స్థాయిలో అధికారులు సహకరిస్తున్నారు. పాలకుల ఉదాసీనతతో అంతర్యమేమిటనేది చర్చనీయాంశంగా మారింది. ఆలయంలో అటెండర్ నుంచి అధికారి వరకు కనీసం పది శాతం మామూళ్ళు అందించాలన్నది జగమెరిగిన సత్యం. గతంలో టిటిడి లడ్డూల తయారికి వాడుతున్న నెయ్యి అంశం వివాదాస్పదంగా మారింది.కల్తీ నెయ్యి అంటూ విచారణకు ఉద్యమాలు సాగుతున్నాయి.అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించుటకు ల్యాబ్ లేదు. ఏటా రూ.200కోట్ల ఆదాయాలు వస్తున్న ఆలయానికి విధి విధానాలు లేవు.సరకుల కొనుగోళ్లకు సంబంధించి పర్యవేక్షణ లేదు. టెండర్లు వేసుకున్నామా? సర్దుకున్నామా? అనే దిశగానే సాగుతుంది. సరకులు వచ్చినప్పుడు టెండర్లో ఏం పొందుపరిచారు? ఏం సరకులు వస్తున్నాయి? నాణ్యత ఏమిటి? అనేది పరిశీలించుటకు విజిలెన్స్ విభాగం లేదు.

**శ్రీకాళహస్తి సరుకుల్లో నాణ్యత ప్రశ్నార్థకం**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సేవలు, పూజలు, అభిషేకాలు,ప్రసాదాలు, నిత్యాన్నదాన పథకానికి వాడే సరకులను టెండర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. అయితే టెండర్లలో కాంట్రాక్టర్లు పది సంవత్సరాల క్రితమే తమ పలుకుబడిని ఉపయోగించి నిబంధనల ముసుగులో కొందరికే అర్హత సాధించేలాగా వారు సరఫరా చేసే సరకుల్లో తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారు.శ్రీకాళహస్తికి సరకులు సరఫరా చేసే కాంట్రాక్టర్ టెండర్ షెడ్యూల్లో మూడు రకాల నేతిని పొందుపరచారు. అందులో ఓ ప్రైవేటు కంపెనికి సంబంధించిన నేతిని కిలో రూ.573లకు సరఫరా చేస్తామంటూ పొందుపరచారు. ఈ మేరకు దేవస్థానం ఆమోదించింది. సుమారు 15 సంవత్సరాలుగా ఒకే కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్నారు. గత ప్రభుత్వంలో వైకాపా నేతతో కాంట్రాక్టర్ చేతులు కలిపి తన ఇష్టారాజ్యంగా సరఫరా చేసారు. ప్రస్తుతం అధికార పార్టీ నాయకులతో ఆ కాంట్రాక్టర్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు చర్చ జరుగుతుంది.

**లోపభూయిష్ట టెండర్లు:**
**అనుభవం లేని అధికారులు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సరకులను సరఫరా చేసే కాంట్రాక్టర్ సమర్పించే టెండర్లు లోపభూయిష్టంగా ఉంటున్నాయి.అయితే ఇక్కడ అనుభవం లేని అధికారులు 'కాంట్రాక్టర్ నజరానాలకు' జీ హుజూర్ అంటూ ఆమోదం తెలపటం దేవాదాయశాఖ నుంచి అనుమతి పొందుతున్నారు. దేవా దాయ శాఖ కార్యాలయంలో ముందు గానే కాంట్రాక్టర్ వారికి సమర్పిం చాల్సిన ముడుపులు చెల్లిస్తుంటారు కాబట్టి వీరి ఫైళ్లు వెనక్కు రావు. అయితే శ్రీకాళహస్తి దేవస్థానంకు నేతిని సరఫరా చేయటానికి కాంట్రాక్టర్ పొందుపరచిన నేతి కంపెనీలు ఎక్కడ ఉన్నాయి? అనే పరిశీలన చేయటం లేదు. టెండర్లో మూడు కంపెనీల పేర్లను పొందు పరచగా కాంట్రాక్టర్ ఒకే రకం కంపెనీ సరకులను అందిస్తున్నారు. శ్రీకాళహస్తి దేవస్థానంకు నెయ్యిని సరఫరా చేస్తున్న కంపెనీ ప్రధాన శాఖ ఉత్తర భారత దేశంలో ఉన్నట్లు సమాచారం ఈ పేరుతో ఆంధ్ర ప్రదేశ్లోను, తెలంగాణాలో కొందరు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టర్ సరఫరా చేస్తున్న కంపెని శ్రీకాళహస్తీశ్వరాలయానికి సుమారు 12 కిలో మీటర్ల దూరంలో నెల్లూరుజిల్లా పెళ్లకూరు మండలంలోని పునబాక గ్రామంలో ఉంది. ఈ కంపెనీలేబుల్తో సరఫరా చేస్తున్న కంపెనికి ఫ్యాక్ లేదు. బ్యాచ్ నెంబర్, కోడ్ నెంబర్ లేదు.ఇన్సు రెన్సు కోడ్ లేదు.ఇలాంటి కంపెనీ నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారులు గుడ్డిగా కొనుగోలు చేస్తున్నారు.

**నాణ్యతలేని నెయ్యి అని గగ్గోలు**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి కంట్రాక్టర్ అందిస్తున్న నెయ్యి నాసిరకం అని స్వామి అమ్మవార్ల గర్భగుడిలో దీపాలు వెలిగిస్తున్న పూజారులు కూడా పొగ వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆముదం, మంచినూనెను వినియోగిస్తుంటే గర్భగుడులు మసిబారిపోతున్నాయని నేతి దీపాలనే ఉపయోగించుటకు నిర్ణయించారు. ఒక నెలకు కనీసం 500 డబ్బాలు( ఏడు టన్నుల) నెయ్యిని వాడుతున్నారు. ఉత్సవాల సమయంలో మరో వంద డబ్బాలు అదనంగా వాడతారు. ప్రస్తుతం టిటిడి కర్నాటకు సంబంధించిన నందిని నెయ్యిని కిలో రూ.475కు కొనుగోలు చేయనున్నట్లు సమాచారం.అయితే కర్నాటక భక్తులు శ్రీకాళహస్తికి అత్యధికంగా వస్తున్నారు.వారితో ఎందుకు కాంటాక్టు కావటం లేదనేది చర్చనీయాంశంగా మారింది.వందలకు వందల డబ్బాల నేతిని శివయ్య సన్నిధిలో వాడుతున్నారు.కానీ ఆ నేతిలో ఎంత ఉందను. కారణం నెయ్యిలో దాల్డ కల్తీ ఉందా!లేదా మైదా కల్తీ ఉందాలని పరీక్షించి చెబుతున్నారు. నెయ్యిలో తేమ శాతం అధికంగా ఉండటంతో కరగటం లేదనే ఆరోపణలున్నాయి. దానికి కారణం పౌడర్ మిక్స్ చేస్తారని చర్చించుకుంటున్నారు.

నేడు శ్రీకాళహస్తి కొనుగోలు చేస్తున్న కంపెనీ టిటిడికి కూడా టెండర్లు 8 సార్లు దాఖలు చేయగా వారు తిరస్కరించినట్లు సమాచారం.మరి శ్రీకాళహస్తి దేవస్థానం ఎలా తీసుకుంటున్నదనేది చర్చనీయాంశం. ఇందులో కాంట్రాక్టర్ల మాయాజాలం ఏమిటి? అధికారుల వాటా ఎంత? అనేది శివయ్యకే ఎరుక. కాంట్రాక్టర్ పొందుపరచిన రేటును చెల్లిస్తూ ఎందుకు నాసిరకం ఎలాంటి సమాచారం లేని నేతిని కొనుగోలు చేస్తున్నారు? అనేది సవాలక్ష ప్రశ్నలు.మరి ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు? శివయ్యా! నీ భక్తులను నీవే కాపాడుకో!!



## రాజన్న ఆలయంలో 3 నుంచి 12 రోజులపాటు దేవీ నవరాత్రుత్సవాలు

- 11న తెప్పోత్సవం, 12న ఆయుధ పూజ

వేములవాడ, ప్రభాతవార్త: దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు 10 రోజుల పాటు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. 12 వరకు నిర్వహించే ఉత్సవాలను ఎంతో వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సవాలకు ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారు, ఆలయ ప్రాంగణంలో మహిషాసురమర్ధిని ఆలయం ఉండటంతో శ్రీ దేవి శరన్నవరాత్రులకు వేములవాడ రాజన్న ఆలయంలో ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నవరాత్రులలో ప్రతి రోజూ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించుకునే ఆనవాయితీ ఆచరిస్తారు ఉంది. ఆలయంలో నిత్య పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, ఆఖండ దీపారాధన, శ్రీ రాజరాజేశ్వర్ మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, పార్వతీ దేవికి తొమ్మిది మంది భక్తులు ప్రతి ఉదయం సాయంత్రం శ్రీ దుర్గ సూక్త ద్వారా మహాభిషేకాలు నిర్వహిస్తారు. 12 మంది బ్రహ్మచారులతో గాయత్రి జపములు, ఐదుగురు ఋత్విక్కులతో లలిత సహస్ర నామ స్తోత్ర సహిత ఉపచార పూజలు, సాయంత్రం పారాయణం, జపము, హవనము, పురాణ ప్రవచనములు జరుగుతాయి. శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి శ్రీ సూక్తం, దుర్గా సూక్తం ద్వారా లలిత సహస్ర నామ అష్టోత్తర శతనామ సహిత, చతుషష్టి ఉపచార, కన్యక సువాసిని పూజలు చేస్తారు. ప్రతి రోజూ పెద్ద సేవ అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. 11వ తేదీన తెప్పోత్సవం, 12న ఆయుధ పూజ చేస్తారు. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



ముగింపు సమావేశంలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దాజీ, పక్కన మంత్రి జూపల్లి కృష్ణారావు

# మానవాళి మనుగడను కాపాడాలి

## ఇంటర్నేషనల్ యూత్ కైండ్‌నెస్ సదస్సు ముగింపు సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**నందిగామ, ప్రభాతవార్త, (సెప్టెంబరు 22) :** ప్రపంచంలో మానవాళి మనుగడ కేవలం శాంతి, సామరస్యాలతోనే కుదురుతాయని, మానవాళి భవిష్యత్తుకు అందరూ ప్రయత్నం చేయడం ఎంతో గొప్ప విషయమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఇంటర్నేషనల్ యూత్ కైండ్‌నెస్ సెమినార్ ముగింపు సమావేశం సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజర య్యారు. నియోజక వర్గం లోని నందిగామ మండ లం చేగూరు కన్హా శాంతి వనంలో ఇంట ర్నేషనల్ యూత్ కైండ్‌నెస్ సెమి నార్ ముగింపు సమావే శాన్ని ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విలువైన సేవలను ఇక్కడ కన్హా శాంతివనంలో కొనసాగించడం గొప్ప విషయమని అభినందించారు. ప్రపంచ శాంతి సౌభ్రాతృత్వాల కోసం కృషి చేస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు. యువతను దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ సెమినార్ కోసం దేశ విదేశాల నుంచి ఇక్కడికి ప్రతినిధులు రావడం సంతోషకరమని అన్నారు. కన్హా శాంతివనం ఈ ప్రాంతానికి, ఈ దేశానికి తద్వారా ప్రపంచానికి మంచి సంకేతాలను అంద జేస్తుందని అన్నారు. ప్రభుత్వం తరుపున ఏ సహాయం కావాలన్నా తప్పకుండా వారికి లభిస్తుందని భరోసా ఇచ్చారు. మానవాళి భవిష్యత్తుకు కన్హా శాంతివనంలో జరిగే ప్రతి కార్యక్రమం ఒక దిక్సూచి లాంటిదని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు ఖాళీ స్థలాలు బీడు వారినట్లు కనిపించేవని, ఇప్పుడు కన్హా శాంతివనం ఏర్పాటు అయ్యాక అందమైన సుందరీకరణ పనులు పచ్చని చెట్లు, పర్యావరణం ఎంతో గొప్పగా సంసిద్ధం చేశారని వారు కొనియాడారు. కన్హా వ్యవస్థాపకులు దాజీ ఇంత గొప్ప కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం తీస్తూ ముందుకు సాగుతుండడం అభినందనీయమని కొనియాడారు. మొదటి నుండి ఈ ఆశ్రమానికి తనవంతు సహకారం లభిస్తుందని తెలిపారు.

# జగన్ ఇంటివద్ద బిజెవైఎం ఆందోళన, ఉద్రిక్తత



జగన్ ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న బీజేవైం కార్యకర్తలు

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా తాడేపల్లిలో వైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జగన్ ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.ప్రదర్శనగా జగన్ ఇంటి వైపుకు వచ్చిన బీజేవైఎం ఆధ్వర్యంలో యువకులు అక్కడ ఆందోళన చేపట్టారు. గేట్లు తోసుకుని లోపలకు వెళ్ళేందుకు ప్రయత్నించారు.జగన్‌కు వ్యతిరే కంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీ నెయ్యిని వినియోగిం చిన వ్యవహారంపై జగన్‌ను కుడా దోషిగా నిర్దా రించాలని నినాదాలు చేసారు.వారిని జగన్ భద్రతా సిబ్బంది,అక్కడ ఉన్న వారు నియం త్రించేందుకు ప్రయత్నించగా వాగ్వాదం తోపు లాట చోటు చేసుకుంది.సవాళ్ళు,ప్రతి సవాళ్ళు చోటు చేసుకున్నాయి.జగన్ ఇంటి గేటు బయట కొందరు బిజెవైఎం కార్యకర్తలు బయటకు చేరారు. ఈ ఆందోళన నేపథ్యంలో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అక్కడ గుమిగూడుతున్న క్రమంలో పోలీసులు అక్కడికి చేరుకుని ఆం దోళనకారులను అరెస్ట్‌చేసి తాడేపల్లి పీఎస్‌కు తరలించారు.

# ఫోర్త్ సిటికి అనుకూలంగా రీజనల్‌రింగ్ రోడ్ అలైన్‌మెంట్

## రీజినల్ రింగ్‌రోడ్ తుది అలైన్‌మెంట్ ఖరారుకు 12 మంది సభ్యుల కమిటీ కసరత్తు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫోర్త్‌సిటికి అనుగుణంగా రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పులు చేయనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దక్షిణ భాగంలో అలైన్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. రీజినల్ రింగ్ రోడ్ తుది అలైన్‌మెంట్‌కు సవరణలు చేపట్టేందుకు 12 మందితో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో రోడ్లు భవనాలుశాఖ ముఖ్య కార్యదర్శి కన్వీనర్‌గా ఉంటారు. రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బి,ఎన్‌హెచ్‌ఏ అధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఢిల్లీకి చెందిన కన్సల్టెన్సీ దాదాపు సంవత్సరం పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి దక్షిణ భాగానికి చెందిన అలైన్‌మెంటన్ రూపొందించారు. రోడ్డు నిర్మాణంకు అడ్డుగా వస్తున్న వాగులు, గుట్టలు, జలాశయాలను పరిగణలోకి తీసుకొని అలైన్‌మెంట్‌ను తయారించారు. మూడు అలైన్‌మెంట్లు రూపొందించగా వాటిలో 189.25కి.మి నిడివి గల అలైన్‌మెంట్‌ను కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ ఖరారుచేయడానికి సమ్మతి తెలిపింది. కేంద్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో రూపొందించిన అలైన్‌మెంట్ తెలంగాణ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఫోర్త్ సిటికి అనుకూలంగా లేకపోవడంతో ముఖ్యమంత్రి దానికి సవరణలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఫ్యూచర్ సిటి కోసం పూర్తిగా కొత్త అలైన్‌మెంట్ రూపొందించడం మంచిదని అధికారులు కూడా నిర్ణయించారు. గూగుల్ మ్యాప్ సహాయంతో తాత్కాలిక అలైన్‌మెంట్‌ను 194కి.మి నిడివితో ప్రతిపాదిత రోడ్డును అధికారులు తయారించి ప్రభుత్వానికి సమర్పించారు. రాష్ట్రప్రభుత్వం సొంత అలైన్‌మెంట్ రూపొందించుకొంటుడటంతో దక్షిణ భాగం రోడ్డు నిర్మాణం బాధ్యత కేంద్రం తీసుకోదని మొత్తం నిర్మాణ భారం రాష్ట్రప్రభుత్వంపై పడుతుందని చర్చకొనసాగుతోంది. దక్షిణభాగంలో రోడ్డు నిర్మాణంకు దాదాపు రూ.18వేల కోట్లు రూపాయలు ఖర్చు కానున్నది. రాష్ట్రప్రభుత్వం ఏప ప్రాంతాలకు రవాణా మౌళిక వసతులు కల్పించాలో ప్రాధాన్యత క్రమంలో ప్రజలకు సమ్మతిగా సౌకర్యంగా ఉండే విధంగా రోడ్డు నిర్మాణానికి వీలుగా నిర్ణయం తీసుకుంటుంది. తెలంగాణ ప్రభుత్వం సొంతగా ఏర్పాటు చేసుకుంటున్న అలైన్‌మెంట్ అటవీపర్యావరణ అనుమతులు, వ్యవసాయక్షేత్రాలు, వ్యవసాయేతర భూములు వంటివి సమస్యలు లేకుండా సాఫిగా సాగిపోతుందా అని అంతా ఆసక్తిగా తుది రోడ్డు నక్షా కోసం ఎదురు చూస్తున్నారు.

# ఉగ్రవాదులను పెంచి పోషించేది ఎంఐఎం పార్టీ

## బీఆర్ఎస్, కాంగ్రెస్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారు
## అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలి
## సెక్యులర్ అనేవాళ్లు హిందూ పండుగలు ఏనాడైనా జరుపుకున్నారా..?
## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ప్రభాతవార్త :** బీజేపీ పార్టీ మెంబర్ షిప్ అభ్యయాన్‌లో భాగంగా 10 కోట్లు సభ్యత్వాలు టార్గెట్‌గా పెట్టుకొని నమోదు చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని 57వ డివిజన్‌లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొని, మాట్లాడారు. మెంబర్ షిప్ డ్రైవ్‌కి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సభ్యత్వ నమోదు వేగంగా జరుగుతోందన్నారు. దేశ వ్యాప్తంగా 25వ తేదీ మెంబర్ షిప్ డ్రైవ్ చేయాలని పార్టీ అధినాయకత్వం నిర్దేశించిందన్నారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు కరీంనగర్లో రెండు రోజుల పాటు డ్రైవ్ నిర్వహించనున్నామని తెలిపారు. అతి తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందన్నారు. కేరళ ప్రజలు బిజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారన్నారు. 15 నిమిషాలు కేటాయిస్తే నరికి చంపుతానన్న ఓవైసీకి ఏం ఫోబియా ఉందన్నారు. హిందూ దేవుళ్లను కించపరిచే ఓవైసీకీ ఏం ఫోబియా ఉందని ఆరోపించారు. ఎంఐఎం నేతలు ఇప్పటికీ జాతీయ గీతం ఆలపించరన్నారు. ఓల్డ్ సీటు న్యూసీటుగా మారుస్తానన్న వ్యాఖ్యలను ముస్లిం పెద్దలే సమర్ధించారనీ గుర్తు చేశారు. ఓవైసీ కాలేజీలో ఫ్యాకల్టీ ఉగ్ర వాదిగా పట్టుబడ్డారనీ ఆరోపించారు. సెక్యులర్ అనేవాళ్ళు హిందువుల పండుగ ఏనాడైనా జరుపుకున్నారా అని ప్రశ్నించారు. ఉగ్రవాదులను పెంచి పోషించేది ఎంఐఎం పార్టీ అని సంచలన వాఖ్యలు చేశారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. కేటీఆర్‌కి మీడియా ఫోబియా అని అన్నారు. అమృత్ పథకం అక్రమాలపై ఫిర్యాదు చేస్తే కేంద్రం విచారిస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఓటుకు నోటుకు కేసు విచారణ ఎందుకు జరపలేదన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్‌లోపాయి కారీ ఒప్పందం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కొంతమంది కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారనీ తెలిపారు. హైడ్రాకి వ్యతిరేకం కాదు, నిష్పాక్షికంగా కూల్చివేతలు జరగాలన్నారు. అక్రమ కట్టడాలకు కారణమైన బిఆర్ఎస్ నేతలపై చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి లడ్డూలో కల్తీ హిందూ ధర్మంపై దాడి అని తెలిపారు. తిరుపతి లడ్డులో కల్తీ హిందువుల మనోభావాలను దెబ్బ తీయడమే అని అన్నారు. పవిత్రమైన తిరుమల ప్రసాదంలో ఆరోపణలురావడం సిగ్గు చేటనున్నారు. తిరుమల లడ్డు కల్తీ వివాదంపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా దృష్టి సారించారనీ తెలిపారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. టీటీడీలో అన్యమతస్తులకు చోటు కల్పించకూడదన్నారు. గతంలోనే టీటీడీలో అన్యమతస్తుల విషయంలో ఫిర్యాదు చేశారన్నారు.



తిరుమల బ్రహ్మోత్సవాలకి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందించిన టీటీడీ ఇఒ,పండితులు

# తిరుమల బ్రహ్మోత్సవాలకు ఎపి సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలలో 4వ తేదీ నుంచి జరిగే బ్రహ్మోత్స వాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను టీటీడీ ఆహ్వానించింది. ఉండవల్లిలోని చంద్ర బాబు నివాసానికి వచ్చిన దేవస్థానం ఈవో జె.శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి ముఖ్యమంత్రి బ్రహ్మోత్స వాల ఆహ్వాన పత్రిక అందించి బ్రహ్మోత్స వాలకు రావాల్సిం దిగా కోరారు. ఈ సందర్భంగా అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆశీర్వచనం ఇచ్చి, తీర్థ ప్రసాదాలు అందిం చారు. ఆలయ అధికారులకు, పండితులకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# అన్న క్యాంటీన్లకు పసుపు రంగు వేయకుండా అడ్డుకోండి

## హైకోర్టులో పిల్ దాఖలు చేసిన నలమూరు చంద్ర శేఖర్‌రెడ్డి

**విజయవాడ సెప్టెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అన్న క్యాంటీన్‌లకు, ప్రభుత్వ భవనాలకు తెలుగుదేశం పార్టీ జెండా రంగు వేయకుండా నిలువరించాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఏపీ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు నలమూరు చంద్ర శేఖర్‌రెడ్డిఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. సీఎం చంద్రబాబు మంత్రి పొంగూరు నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి వ్యాజ్యంలో ప్రతివాదులుగా పేర్కొన్నారు. తెదేపా జనసేన భాజపా కూటమి అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటీన్లను పునః ప్రారంభిస్తోంది. తెదేపా జెండా రంగులైన పసు పు, ఎరుపును క్యాంటీన్లకు వేస్తున్నారు. గ్రామ వార్డు సచివాలయాలకూ ఆ రంగులు అద్దు తున్నారు. ఇది చట్ట నిబంధనలకు విరుద్దం. ఏడాదిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగను న్నాయి. నోటిఫికేషన్ విడుదలైతే ఆ రంగులను తొలగించాల్సి వస్తుంది. పలితంగా ప్రజాధనం దుబారా అవుతుంది. దీన్ని పరిగణనలోకి తీసు కొని జెండా రంగులు వేయకుండా నిలువరిం చండి అని చంద్రశేఖర్‌రెడ్డి పిల్‌లో కోరారు.

# నందిని 'నెయ్యి'ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్‌లాక్ రక్షణ

## టిటిడి కీలక నిర్ణయం

**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండలవేంకటేశ్వరస్వామి లడ్డూలకు వినియో గించే నెయ్యి కల్తీదుమారం దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన నేపధ్యంలో లడ్డూలకోసం కర్నాటక నుండి వచ్చే నందిని నెయ్యి ట్యాంకర్లకు సాంకేతిక రక్షణ కల్పించనున్నారు. తిరుమలకు పంపే నెయ్యి ట్యాంకర్ల భద్రతపై అటు కెఎంఎఫ్ ఇటు టిటిడి దృష్టి పెట్టింది. తిరుమలకు వచ్చే నెయ్యి ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ విధానం ఏర్పాటుచేసి, నెయ్యి కల్తీకి ఎలాంటి అవకాశం లేకుండా చూడ నున్నారు. ఎలక్ట్రిక్ లాకుల్ని కేవలం ఆలయ అధికారులు మాత్రమే తెరిచే వీలుకలుగుతుంది. తిరుమల లడ్డూల వివాదం నేపథ్యంలో నందిని నెయ్యి నాణ్యత,భద్రతప్రమణాలకు ప్రాధాన్యత నిచ్చింది. నెయ్యి కల్తీకి ఎలాంటి తావులేకుండా చూసేందుకు అటు కెఎంఎఫ్ ఇటు టిటిడి



చర్యలు చేపట్టింది. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్ ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదు ర్చుకున్న విషయం విదితమే.


**ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంథేరీ ఘట్కోపర్ లింక్ రోడ్, ఛాకలా, అంథేరీ (ఈస్ట్), ముంబై-400093
INDOSTAR

**స్వాధీనతా ప్రకటన [నిబంధన 8(1) మరియు (2)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు (యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను నెరవేర్చే నిమిత్తం ఇందులో పేర్కొన్న సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత(లు) నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని సదరు నోటీస్ స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా పిలుపుయిస్తూ డిమాండ్ నోటీస్ జారీ చేసారు.
రుణగ్రహీత(లు) ఇట్టి మొత్తాన తిరిగి చెల్లించుటలో విఫలమైనందున రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి, దిగువ సంతకందారు ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారి అయినందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ తెలిపిన స్థిరాస్తులను క్రింద పేర్కొనబడిన ప్రతీ ఆస్తి ఎదురుగా ఉన్న తేదీ స్వాధీనం చేసుకొన్నారని ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది.
చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క సబ్ సెక్షన్ (8) నియమాల ఏర్పాట్లు రుణగ్రహీత తీసుకురావడం ఏమనగా అందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగా గల సమయంలోగా తనఖా పెట్టబడిన అస్తులను తిరిగి పొందవచ్చును.
ప్రధానంగా రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు, జరుపరాదు మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు వడ్డీ మరియు ఆపై ఇతర ఛార్జీలు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత(లు) & ఆస్తి వివరాలు | మొత్తం మరియు డిమాండ్ నోటీస్ తేదీ | స్వాధీనతా తేదీ | స్వాధీనతా స్టేటస్ |
|---|---|---|---|---|
| LNKMMLAP-10210019213 | 1. ఉపేంద్ర గుంజా (రుణగ్రహీత) 2. ఉమా రాణీ గుంజా (సహ-రుణగ్రహీత) | రూ.5,94,805/- (రూపాయలు ఐదు లక్షల తొంభై నాలుగు వేల ఎనిమిది వందల ఐదు మాత్రమే) తేదీ: 15-మే-2024 | 18-09-2024 | సింబాలిక్‌గా స్వాధీనం |

కలిగి ఉన్న ఆస్తి : తెలంగాణ రాష్ట్రం 507003 ఖమ్మం జిల్లా, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, గ్రీన్ మార్కెట్ రోడ్ వద్ద ఉన్న సర్వే నం.132లో 41.32 చ.గజాల విస్తీర్ణం, ఇ.నం.3-8-260/5/A కలిగిన నివాస గృహం మొత్తం అదంతా.

ప్రదేశం : ఖమ్మం, తెలంగాణ
తేదీ : 23.09.2024
సం/ అధీకృత అధికారి
ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

అంధుని చేతికి ఆసరాగా ఊతకర్ర
ఎంత అవసరమో
ఆపదలో ఉన్న వారికి ధైర్యం
అంత అవసరం.

-బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ఒక దేశం ఒకే ఎన్నిక వరమా? శాపమా?

**విస్తృత సంప్రదింపులు, చర్చల ద్వారా ఏకకాల ఎన్నికలను సాధ్యం చేయడానికి, రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్య చట్టం1951, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల విధివిధానాల నియమాలను సవరించడం కోసం పార్లమెంటు ఉభయసభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ, కనీసం సగం రాష్ట్రాల ఆమోదం అవసరం. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలు, సవాళ్ల గురించి విస్తృత చర్చజరగాలి. మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం ఎలా అవసరం పడుతుందో ప్రజాస్వామ్యవ్యవస్థ పటిష్టంగా పరిపుష్టిగా ఆరోగ్యంగా ఉండాలంటే విభిన్న ఆలోచనలు ఉన్న బహుపక్షిక రాజకీయ పార్టీలు ఆవశ్యకం. తద్వారా ప్రశ్నించేతత్వం బలపడి ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. అందువల్ల 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' అమలు చేయాల్సిన అవసరం ఉందా లేదా అని నిర్ణయించుకునే అవకాశం దేశం మొత్తానికి ఇవ్వాలి.**

భాస్కర్ యలకంటి

'ఒక దేశం ఒకే ఎన్నిక' నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీ ఇచ్చిన నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించడంతో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలలో ఇప్పుడు రాజకీయ వేడి రాజుకుంటున్నది. ప్రజాస్వామ్యవాదులు చర్చకు ఉపక్రమించగా, మేధావులలో మేథోమథనం మొదలైంది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం శరవేగంగా జమిలి ఎన్నికల బిల్లుకు సిద్ధపడుతుండగా ప్రతిపక్షాలు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాస్తున్నాయని గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలు దేశానికి వరమా? శాపమా? ఎన్నికల చరిత్రను పరిశీలిస్తే ఏకకాల ఎన్నికల ఆలోచన భారతదేశానికి కొత్తేమీకాదు. స్వాతంత్ర్యానంతరం మొదటి ఇరవై సంవత్సరాల పాటు పార్లమెంటు, రాష్ట్రాల అసెంబ్లీలకు సాధారణ ఎన్నికలు కలిపి జరిగాయి. అయితే 1968-69లో కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, 1970లో పార్లమెంటు రద్దు కావడంతో 1971లో జరిగిన సాధారణ ఎన్నికలవల్ల ఈప్రక్రియకు విఘాతం కలిగింది. ప్రస్తుతం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు వేరువేరుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఐదేళ్ల పదవీకాలం పూర్తికావడం, లేదా శాసన వ్యవస్థలు ముందస్తుగా రద్దుకావడం అనేది అన్ని శాసన వ్యవస్థలకు ఏకరీతిగా లేకపోవడంవల్ల కాలానుగుణంగా వేటికవే వేర్వేరుగా ఎన్నికలు నిర్వహించబడుతున్నాయి. మొత్తంమీద దేశంలో సగటున యేడాదికి ఐదు నుంచి ఏడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. దీనివల్ల తలెత్తే సమస్యల కారణంగా రాష్ట్ర అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేలా వ్యవస్థను రూపొందించాలని ఎన్నికల సంఘం సూచించింది. 1999లో జస్టిస్ రెడ్డి నేతృత్వంలోని లాకమిషన్ కూడా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. 2015లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ 79వ నివేదిక సైతం ఏకకాలం ఎన్నికల నిర్వహణకు తన మద్దతును పునరుద్ఘాటించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనను 2016లో ప్రధాని మోడీ మళ్లీ తెరపైకి తెచ్చారు. అధికార ఎన్డీయే ప్రభుత్వం దాన్ని సమర్ధిస్తూ బలమైన వాదనను వినిపిస్తూ వస్తున్నది. 2017లో ఏకకాలం ఎన్నికలపై వర్కింగ్ పేపర్‌ను నీతి ఆయోగ్ తయారు చేసింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం కోసం కనీసం ఐదు రాజ్యాంగ మార్పులు అవసరమని పేర్కొంటూ లా కమిషన్ కూడా 30ఆగస్టు 2018న వర్కింగ్ పేపర్‌ను రూపొందించింది. దేశంలోని రాష్ట్రాలు అసెంబ్లీగల కేంద్రపాలిత ప్రాంతాలలో దాదాపు 4120 ఎమ్మెల్యేలున్నారు. విడివిడిగా ఎన్నికలు నిర్వహిస్తే ఒక్కోసారి దాదాపు వందలకోట్లు ఖర్చు అవుతోంది. ఏర్పాట్లు, జీతాలు, సెక్యూరిటీల కోసం గణనీయమైన మొత్తంలో డబ్బు ఖర్చు చేయబడుతుంది. ఈ గ్రాఫ్‌లోఎన్నికల ఖర్చులు కొన్నేళ్లుగా పెరుగుతున్నట్లు చూపుతోంది. 2014 నుండి 2022 వరకు జరిగిన 50 అసెంబ్లీ ఎన్నికలకు ఏడువేల కోట్లు ఖర్చయిందని కేంద్రం వెల్లడించింది. కాగా సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదిక ప్రకారం 2019 పార్లమెంట్ ఎన్నికల ఖర్చు రూ.60వేల కోట్లకు పెరిగిందని వెల్లడించింది. ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వాన్ని ఎన్నుకునే సమయంలో ఖర్చును పరిగణనలోకి తీసుకోరాదని, అధికఖర్చు వస్తుందని భావిస్తే ఐదు సంవత్సరాలకు బదులు, పది, ఇరవై సంవత్సరాలకొకసారి ఎన్నికలు నిర్వహించవచ్చు కదా అని ప్రజాస్వామికవాదులు వాదిస్తున్నారు. అంతేకాక జోర్డాన్ సౌదీ అరేబియా లాంటి దేశాల మాదిరిగా రాచరిక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే సరిపోతుంది కదా అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఇజ్రాయిల్, జపాన్ లాంటి దేశాలలో తరచూ ఎన్నికలు జరుగుతున్న విషయాన్ని గుర్తుచేస్తున్నారు. ఎన్నికల సమయంలో చాలా కాలం పాటు పోలింగ్, భద్రతా సిబ్బంది





నిమగ్నమవ్వడం వల్ల సమయం వృధా కావడమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల విధుల్లో తరచూ ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దానికితోడు నిరంతరం ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరుగుతూ ఉండడం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండడంవల్ల ప్రజాసంక్షేమం కోసం కొత్త ప్రాజెక్టులు ప్రారంభించబడకపోగా జరుగుతున్న అభివృద్ధి పనులు నత్తనడకన నడుస్తున్నాయని వాదిస్తున్నారు. ఏకకాల ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనా దక్షత పెరగడమే కాకుండా ద్వేషపూరిత ప్రసంగాలు, హింస, ఇతర శాంతిభద్రతల సమస్యలలో గణనీయమైన తగ్గింపు ఉంటుందని ప్రభుత్వవర్గాలు వాదిస్తున్నాయి. అంతేకాకుండా నల్లధనంతోనే ఎన్నికలు జరుగుతున్నాయన్నది బహిరంగ రహస్యం. దేశంలో ఎన్నికల సమయంలో భారీ నల్లధనం తెల్లధనంగా మారుతున్నదని ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే సమాంతర ఆర్థిక వ్యవస్థపై దాడి చేసినట్లవుతుందని ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న కొన్ని సంస్థలు చెబుతున్నాయి. అయితే రాజకీయ నాయకుల వద్ద ఉన్న నల్లధనం ప్రజలకు పంపిణీ చేయబడితే అది ప్రజల జీవన కొనుగోలు శక్తిని, జీవన శైలిని మారుస్తుందని సామ్యవాదులు అంటున్నారు. నిరంతరం ఎన్నికలు జరుగుతూఉంటే నిత్యవసర వస్తువుల ధరలు కూడా నియంత్రణలోనే ఉంటాయని ప్రత్యేకించి చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయని ప్రజాసంఘాలు స్వాగతిస్తున్నాయి. తరచూ ఎన్నికలు జరుగుతూ ఉన్నందున ఉచిత పథకాలకు రాజకీయ పార్టీలు పెద్దపీట వేస్తున్నాయి. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారుతున్నదని, కొన్నిసార్లు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతున్నదని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 83(2),172 వరుసగా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల పదవీకాలాన్ని ఐదేళ్లుగా నిర్దేశిస్తున్నాయి. గడువు ముగియక ముందే అధికార పార్టీ విశ్వాసం కోల్పోతే మళ్లీ ఎన్నికలు వస్తాయా లేదా రాష్ట్రపతి పాలనవిధిస్తారా? అనేది తేల్చాలి. ఒకే సమయంలో ఎన్నికలు నిర్వహిస్తే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, సిబ్బంది, ఇతర వనరుల లభ్యత, భద్రతాపరంగా సవాళ్లను సృష్టిస్తుంది. ఇంత పెద్ద కసరత్తును నిర్వహించడంలో ఎన్నికల కమిషన్‌కు ఇబ్బందులు ఎదురుకావచ్చు. ఆర్టికల్ 1 'యూనియన్ ఆఫ్ స్టేట్స్'గా పరిగణించబడుతునందున 'ఒకే' అనే ఊహ సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. జస్టిస్ బిఎస్ చౌహాన్ నేతృత్వంలోని లా కమిషన్ తన నివేదికలో రాజ్యాంగం ప్రస్తుత నిర్మాణం ప్రకారం ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్యచట్టం 1951, లోక్‌సభ, అసెంబ్లీల విధి విధానాలకు తగిన సవరణలు అవసరమని పేర్కొంది. దీని కోసం కనీసం యాభై శాతం రాష్ట్రాలనుండి ఆమోదం పొందాలని కమిషన్ సిఫార్సుచేసింది. ఇది అంతతేలికైనపనికాదు. ఓటర్లు తమ వాణిని పదేపదే వినిపించేందుకు అవకాశం కల్పిస్తున్నందున, తరుచుగా జరుగుతున్న ఎన్నికల విధానం ప్రజాస్వామ్యంలో ఒక ప్రయోజనకంగా పరిగణించబడుతుంది. జాతీయ, రాష్ట్ర ఎన్నికల అంతర్లీన అంశాలు విభిన్నంగా ఉన్నందున ఎక్కువ జవాబుదారీతనం నిర్ధారిస్తుంది. 2015లో ఐడిఎఫ్సి ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన ఒక అధ్యయనంలో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడంవల్ల గెలిచిన రాజకీయ పార్టీ లేదా కూటమి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలో విజయం సాధించే అవకాశం 77శాతం ఏర్పడుతుందని కనుగొంది. ఎన్నికల సంఘం, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పార్లమెంటరీ ఎన్నికల నిర్వహణకు ఒక్కో ఓటరుకు సంవత్సరానికి రూ.10 ఖర్చు అవుతుందని, అదే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహిస్తే ఒక్కో ఓటరుకు యేడాదికి రూ.5ఖర్చు అవుతుందని తేలింది. ఏకకాల ఎన్నికల అవశ్యకత, సాధ్యాసాధ్యాలపై అన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం ఉండాలి. విస్తృత సంప్రదింపులు, చర్చల ద్వారా ఏకకాల ఎన్నికలను సాధ్యం చేయడానికి, రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్య చట్టం1951, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల విధివిధానాల నియమాలను సవరించడం కోసం పార్లమెంటు ఉభయసభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ, కనీసం సగం రాష్ట్రాల ఆమోదం అవసరం. ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించడంవల్ల కలిగేప్రయోజనాలు, సవాళ్ల గురించి విస్తృత చర్చజరగాలి. మానవుడు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం ఎలా అవసరం పడుతుందో ప్రజాస్వామ్యవ్యవస్థ పటిష్టంగా పరిపుష్టిగాఆరోగ్యంగా ఉండాలంటే విభిన్నఆలోచనలు ఉన్న బహుపక్షిక రాజకీయ పార్టీలు ఆవశ్యకం. తద్వారా ప్రశ్నించేతత్వం బలపడి ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుంది. అందువల్ల 'ఒకే దేశంఒకే ఎన్నికలు' అమలుచేయాల్సిన అవసరంఉందాలేదా అని నిర్ణయించుకునే అవకాశం దేశం మొత్తానికి ఇవ్వాలి. •

## భారత్‌కు మోకాలొడ్డుతున్న చైనా!

ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం కోసం భారత్ దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలకు ప్రధానంగా చైనా మోకాలొడ్డుతున్న సంగతి తెలిసిందే. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగాఉన్న భారత్ శాశ్వత సభ్యత్వం కోసం కొన్ని దేశాలు సమర్థించినా చైనాకు మద్దతిచ్చే దేశాలు కూడా కొన్ని మౌనం వహిస్తున్నాయి. దీనితో అధ్యక్ష స్థానంలోని దేశం వీటోను ఉపయోగించి ఈ తీర్మానానికి మోకాలొడ్డు తోంది. కొన్ని అంశాలపరంగా భారత్‌కు రష్యాపరంగామద్దతు లభిస్తున్నా మరే ఇతర దేశం తిరస్కరణ వచ్చినా భారత్‌కు శాశ్వత సభ్యత్వంలభించే అవకాశం ఉండదు. అయితే భారత్‌మాత్రం తన వాదనలను కొనసాగిస్తూనేఉంది. తమకు సభ్యత్వం నిరాకరించడం కుట్రపూరితమేనని చెప్పక తప్పదు. శాశ్వత సభ్యదేశాలుగా ఉన్న చైనా, ఫ్రాన్స్, రష్యా సమాఖ్య, బ్రిటన్, అమెరికాల్లో ఎక్కువశాతంఫ్రాన్స్, బ్రిటన్, రష్యాలు సమర్థిస్తున్నా ఏ ఒక్కదేశం తిరస్కరించినా ఈ ప్రతిపాదనలు వెనక్కిపోతున్నాయి. కేవలం అశాశ్వత సభ్యులుగా ఉన్న 15దేశాల జాబితాలో మాత్రమే భారత్ కొనసాగుతోంది. ప్రతి రెండేళ్లకోసారి వీరిని ఎన్నుకోవడం జరుగుతుంది. అంతర్జాతీయ శాంతి, భద్రతలపై ఈ మండలి నిత్యం సమీక్షలు చేస్తుంది. భద్రతా మండలి తీసుకున్న నిర్ణయాలను ప్రపంచదేశాలు విధిగా అమలు చేసి తీరాలి. మరో 15 దేశాలు తాత్కాలిక సభ్యత్వంతో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకూ భద్రతా మండలిలో సుమారు 50 ప్రపంచదేశాలు సభ్యత్వం కూడా పొందలేకపోయాయి. అందుకే భారత్ భద్రతామండలిలో సంస్కరణలు అనివార్యమన్న బలమైన వాదనను వినిపించింది. కేవలం నాలుగైదు దేశాలకు మాత్రమే పరిమితం అయితే ఆదేశాల ఆధిపత్యం కింద చిన్నదేశాలు నలిగిపోవాలా? అందరికీ సమానప్రాతినిధ్యం కల్పించాలి. రొటేషన్ పద్ధతిలో భద్రతామండలిని పర్యవేక్షిస్తున్నా వీటో అధికారాలతో తీర్మానాలు అన్నీ వీగిపోతున్నాయి. ఇప్పటికే ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని, ఉగ్రవాదులకు ఆర్థికసాయం ఇస్తోందని, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిషేధిత జాబితాలో చేర్చాలన్న ప్రతిపాదనలకు చైనా మోకాలొడ్డుతూ వస్తూనేఉంది. భారత్‌కు సభ్యత్వం కల్పిస్తే పాకిస్థాన్‌కు కూడా హక్కులున్నాయంటూ వెనకేసుకుని వస్తోంది. ఐక్యరాజ్యసమితిలో వీటోఅధికారాలు పొందాలంటే భారత్‌కు ముందున్న సవాళ్లను అధిగమించాలి. చైనా మినహా ఇతర నాలుగుదేశాలు భారత్‌కు గతంనుంచీ మద్దతిస్తూనే ఉన్నాయి. ప్రాంతీయంగాను, అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ తమకు పోటీదారుగా తయారవుతోందని చైనాకు మింగుడు పడటంలేదు. భారత్ ప్రతిపాదనలను వీటో చేస్తూనే వచ్చింది. మరోపక్క జపాన్‌తో కూడా చైనాకు ఇమడలేని పరిస్థితి ఉంది. భారత్‌లాగే అమెరికాకు మిత్ర దేశంగా ఉంది. శాశ్వత సభ్యత్వానికి భారత్‌తో పాటే కృషిచేస్తోంది. ఇక పాశ్చాత్య దేశాలైతే అమెరికా ప్రాధాన్యతలకు భారత్ పూర్తిగా మొగ్గుచూపదని, సూత్రప్రాయంగా మాత్రమే వ్యవహరిస్తుందని అందువల్ల ఈసారి అమెరికా నుంచి కూడా తటస్థవైఖరి ఎదురుపడవచ్చని అంచనా. పైగా మండలిలోని ఐదుదేశాలు ఎక్కడా పూర్తిస్థాయిలో మద్దతిస్తున్నట్లు లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను భారత్ అటు సమర్థించనూలేదు, ఇటు వ్యతిరేకించనూ లేదు. తటస్థంగా ఉంటూ వచ్చింది. ఈ తీరు అమెరికాకు ఎంతమాత్రం నచ్చలేదు. అయితే సమితి సర్వ ప్రతినిధుల సభలో మాత్రం భారత్ నిరంతరం పాశ్చాత్య దేశాలతోపాటే నడిచింది. రష్యా దండయాత్రపై చేసిన తీర్మానానికి మాత్రం దూరంగా ఉంటూ వచ్చింది. దీనివల్ల భారత్ నమ్మదగిన మిత్రుడు కాదన్న వాదన కొన్నిదేశాల్లో వ్యక్తం అవుతోంది. రష్యాపై ఆంక్షలున్నప్పటికీ భారత్ తన తటస్థవైఖరిని కొనసాగిస్తూనే వస్తోంది. ఇది కూడా కొన్నిదేశాలకు మింగుడుపడటంలేదు. అయితే భారత్‌ను అమెరికా ఎప్పటికీ వదులుకోదు. వ్యూహాత్మక మిత్రునిగానే కొనసాగిస్తున్న అగ్రరాజ్యం భారత్ డిమాండ్ చేస్తున్నట్లు భద్రతా మండలిలో వీటో అధికారంతోకూడిన సభ్యత్వానికే మద్దతిస్తుంది. భారత్ పాకిస్థాన్ వైరం కీలకంగా తెరపైకి వస్తోంది. ఇప్పుడు కొత్తగా బంగ్లాదేశ్‌లో ఏర్పడిన ప్రభుత్వంవల్ల కూడా భారత్‌కు కొంత సమస్యలు రావచ్చు. అలాగే నేపాల్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్‌లలో కూడా భారత్ పట్ల కొంత వ్యతిరేక ప్రదర్శనలు జరిగిన దాఖలాలు లేకపోలేదు. భద్రతామండలితో పాటు ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలు రావాలని భారత్ లేవనెత్తిన ప్రతిపాదనకు ఇప్పుడిప్పుడే మెజార్టీ మద్దతు లభిస్తోంది. వీటికితోడు భారత్‌కు కొన్నిఅంశాల్లో వెనుకబాటుతనం ఉంది. మానవాభివృద్ధి సూచీలోను, ఆర్థిక అసమానతలపరంగానూ ప్రపంచస్థాయి మౌలిక వనరులను కలిగి ఉండటంలోను ఇప్పుడిప్పుడే కొంతమేర మెరుగుపడుతున్నదని అంతర్జాతీయ సంస్థలు రేటింగ్ ఇస్తున్నాయి. అయినా కూడా 2030నాటికి మూడో అతి పెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్నదేశంగా నిలుస్తుందని కూడా కితాబునిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఒక్క చైనాను చూసి మౌనం వహించడం కంటే మిగిలిన ఐదు దేశాలు మెజార్టీ ప్రాతిపదికన భారత్‌కు వీటోతో కూడిన శాశ్వత సభ్యత్వం కల్పించే అంశంపైనే సమితి సర్వప్రతినిధుల సభ చర్చించాలి. ఆ దిశగా భారత్ వేస్తున్న అడుగులకు ప్రపంచ దేశాల మద్దతు రాకపోవచ్చనడం కూడా ఎంతమాత్రం సరికాదు. కేవలం పాకిస్థాన్, శ్రీలంక, నేపాల్, భూటాన్ వంటి చిన్నదేశాల ప్రాపకం కోసం వెంపర్లాడుతున్న చైనా భారత్‌ను దూరం చేసుకోవడానికి మాత్రంముందుకురాదు. కానీ ప్రతిసారి వేస్తున్న మెలికలు మాత్రం భారత్‌పట్ల ఆదేశానికి ఉన్నకంటగింపు ధోరణిని వెల్లడి చేస్తున్నాయనే చెప్పాలి. ఈసారి అయినా భారత్ యత్నాలకు మిగిలిన దేశాలు సంపూర్ణ మద్దతు ఇస్తే వీటోతో కూడిన సభ్యత్వం భారత్‌కు పెద్ద సమస్య కానేకాదు.

బలహీనతకి పరిష్కారం దాని గురించి చింతించడం కాదు, బలం పెంచుకోవడం గురించి ఆలోచించడం.



జార్జి ఎలియట్

మనిషికి నిలబడడం తేలిక, పరిగెత్తడం కష్టం. కాని మనస్సుకి పరుగెత్తడం తేలిక, నిలబడటం కష్టం.



ప్లినీ

# ఆర్థికాభివృద్ధిలో భారత్ ముందంజ

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం ప్రస్తుతం ప్రపంచ ఆర్థికవృద్ధిలో ఒకప్రధాన శక్తిగా అవతరించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం వృద్ధిసాధించి, ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలిచింది. 2021-22లో 8.7 శాతం, 2022-23లో 7.2 శాతం వృద్ధి సాధించి, అభివృద్ధిని కొనసాగించింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా 2024-25కి 7.2 శాతం వృద్ధి అంచనా వేసింది. మోర్గాన్ స్టాన్లీ 6.8శాతం వృద్ధిని అంచనా వేసింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి, ఐక్యరాజ్యసమితి కూడా 6.8శాతం, 6.9శాతం వృద్ధిని అంచనా వేస్తున్నాయి. 2024లో భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా 3.57 ట్రిలియన్ డాలర్ల జిడిపితో ఉంది. ఈ మొత్తం 2024లో 3.94 ట్రిలియన్ డాలర్లు, 2025లో 4.34 ట్రిలియన్ డాలర్లు, 2027 నాటికి 45.29 ట్రిలియన్ , 2029 నాటికి 6.44 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. భారతదేశం వేగవంతమైన వృద్ధికి ఐటీ సేవలు, వ్యవసాయం, తయారీ రంగాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. భారీ దేశీయ మార్కెట్ యువకుల జనాభా, విస్తరిస్తున్న మధ్యతరగతి ఈ వృద్ధికి సహాయపడుతున్నాయి. భారత ఆర్థికవ్యవస్థ దేశీయ డిమాండ్, పెట్టుబడులు, వినియోగం, ప్రభుత్వ పెట్టుబడులతో వేగంగా ఎదుగుతోంది. 2023-24 మొదటి అర్ధభాగంలో పరిశ్రమలు, సేవల రంగాలు వృద్ధికి కీలకంగా మారాయి. ఐఎమ్ఎఫ్ అంచనాల ప్రకారం 2027నాటికి భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అంచనా. భారతదేశం ప్రపంచ ఆర్థిక వృద్ధిలో 200 బేసిస్ పాయింట్ల వరకు భాగస్వామ్యం పెరుగుతుంది. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, భారతదేశాన్ని రెండు ట్రిలియన్ డాలర్ల ఎగుమతి లక్ష్యంతో ప్రపంచ తయారీకేంద్రంగా తీర్చిదిద్దాలని ఆశిస్తున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' 'డిజిటల్ ఇండియా', 'స్టార్ట్ అప్ ఇండియా', 'స్మార్ట్ సిటీమిషన్' వంటి పథకాలు సుస్థిరఅభివృద్ధి, ఉద్యోగ సృష్టి, సంక్షేమాన్ని ప్రోత్సహిస్తూ దేశ ఆర్థిక రంగానికి కొత్త ఊపునిచ్చాయి. 2030 నాటికి భారతదేశం ఏడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని అంచనా. 2031 నాటికి ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా, 206 నాటికి అత్యంత పెద్ద ఆర్థికశక్తిగా మారే అవకాశం ఉన్నదని అంచనాలు ఉన్నాయి. స్థిరమైన ఆర్థిక పునరుద్ధరణతో, దేశంలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయం, ఆటోమొబైల్, సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక సేవలు, ఔషధ పరిశ్రమలలో భారత ఐటీ, సేవల, తయారీ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. 2023లో భారతదేశం గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో 40వ స్థానంలో ఉంది. 2015లో 81వ స్థానంలో ఉండేది. 2027నాటికి భారత్, జర్మనీ, జపాన్‌లను అధిగమించి మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా మారే అవకాశం ఉంది. భారతమాల సాగరమాల వంటి మౌలిక సదుపాయ ప్రాజెక్టులు, ఆధార్ వంటి డిజిటల్ కార్యక్రమాలు భారత ఆర్థిక వ్యవస్థను మార్చేస్తున్నాయి. యువత నిరుద్యోగాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడం, ఉద్యోగ నైపుణ్యాలను మెరుగుపరచడం నిరంతర ప్రగతికి అత్యంత కీలకం. భారత దేశం, ప్రధాన ఆర్థిక, రాజకీయ శక్తిగా ఎదుగుతూ డిజిటల్ అభివృద్ధి, వాతావరణ చర్యల ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతోంది. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి, సమర్థవంతమైన ప్రభుత్వ విధానాలు, ఆర్థిక అసమానతలను తగ్గించడం, యువతకు శిక్షణ అందించడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి ముఖ్యమైనవి. ఈ చర్యలు శాశ్వతమైన ప్రభావాన్ని చూపించాలి. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడం భారత దేశం ప్రధాన లక్ష్యం. •

# ప్రజావాక్కు



### ఊహాలోకంలో నాయకులు

**ఎపిలో** ఉన్న 175 శాసనసభ స్థానాలను తామే గెలుస్తామనివరుసగా రెండోసారి తానే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని వైయస్ జగన్, తమ పార్టీకి 100 సీట్లు గ్యారెంటీ అని తాను హ్యాట్రిక్ సిఎం అయి చరిత్ర సృష్టిస్తానని, తెలంగాణలో కెసిఆర్ చెప్పుకున్నారు. ఈ ఎన్నికల్లోనే కాదు వచ్చే ఎన్నికల్లోను ఆ తరువాత జరిగే ఎన్నికల్లోను తామే విజేతలమని తమకు తిరుగులేదని తమ విజయాలను ఎవరూ అడ్డుకోలేరని మూడు దశాబ్దాల పాటు తామే తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులమని ప్రగల్భాలు పలికారు. చివరికి ఏం జరిగింది. వారిలానే మరో పదేళ్ల పాటు తామే ప్రధానిగా ముఖ్యమంత్రిగా ఉంటామనుకుంటున్నారు. అలాంటి ఆలోచనలతో వారు ఊహాలోకాల్లో విహరిస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### కల్తీ నెయ్యితో లడ్డూలా?

**తిరుపతి** లడ్డు అంటే ఎంతో పవిత్రమైనదిగా హిందువులు భావిస్తారు. స్వామికి సైతం ఈ లడ్డూ అత్యంత ఇష్టమైన నైవేద్యం. మరి అంతటి గొప్ప పేరున్న లడ్డు కల్తీ చేయడం భావ్యమా? ఈ లడ్డుదేశంలోనే కాక విదేశాలలో ఉన్న స్వామి భక్తులు కూడా పవిత్రంగా భావిస్తారు. కోట్లాది భక్తుల మనోభావాలతోనే కాక ఆరోగ్యంతో కూడా చెలగాటం ఆడారు గత పాలకులు. ఇది క్షమించరానినేరం. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని నీరుగార్చే దారుణ ఘటన ఇది. దీనిపై వెంటనే విచారణ జరపాలి. దీని వెనుక ఎవరు ఉన్నా వారిని కఠినంగా శిక్షించాలి. టిటిడి బోర్డును తిరుమలను ప్రక్షాళనం చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### కోర్టు తీర్పు హర్షణీయం!

**విశాఖ** రుషికొండలో వైకాపానేత విజయసాయిరెడ్డి కుమార్తె అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని రాష్ట్ర హైకోర్టు తీర్పుఇవ్వడం సంతోషదాయకం. అలాగే కూల్చివేత ఖర్చులను కూడా ఆమె వద్ద నుంచి వసూలు చేయమని ఆదేశాలు ఇవ్వడం మంచి పరిణామం. అయితే అలా అక్రమంగా నిర్మాణాలు చేపట్టినప్పుడు అధికారులు నిద్రపోతున్నారా? బాధ్యులైన అధికారులపై కూడా రాష్ట్ర ప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. నిబంధనలకు వ్యతిరేకంగా కట్టిన అన్ని నిర్మాణాలను ప్రభుత్వం కూల్చివేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### గతం గతః

**శ్రీవారి** లడ్డుకల్తీ జరిగిందని హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని రాజకీయ పార్టీలు టీవీ ఛానెల్స్ గగ్గోలు పెడుతున్నాయి. శ్రీవారి మహిమలే నిజమైతే కచ్చితంగా కల్తీకి కారణమైన వారికి శిక్షలు పడితీరుతాయి. ఎవరు కల్తీ చేశారు? ప్రజల ఆరోగ్యంతోఎవరు ఆటలాడుకున్నారు?అనే విషయాలు కొంచెం లోతుగా ఆలోచించాల్సిందే. శ్రీవారి లడ్డు తయారు చేయడానికి ప్రత్యేకమైన ఆవులను పెంచుతారు. వాటి నెయ్యితోనే లడ్డూలు తయారు చేస్తారు. జరిగిపోయిన తప్పుపైచర్యలు ఎలా తీసుకోవాలి, ఎవరు తీసుకోవాలనే విషయాల కంటే ఇకపైన ఏమాత్రం కల్తీకాకుండా స్వచ్ఛమైన శ్రీవారి ప్రసాదం లభించేలా ప్రభుత్వం బాధ్యత వహించాలి.

- వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### నూనె ధరలతో కష్టజీవికి సంకటం

**దేశంలో** పామాయిల్ రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం దిగుమతి సుంకం 20శాతం పెంచింది. నూనె దిగుమతులు తగ్గుతాయని పసిగట్టిన డీలర్లు ఉన్న సరుకు బ్లాక్‌మార్కెట్‌కు చేరవేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక వ్యాపారులు నిల్వ సరుకు కూడా ధర పెంచి అమ్ముతున్నారు. దీంతో బహిరంగ మార్కెట్లో ఆయిల్ ధరలు ఒక్కసారిగా లీటర్‌కు రూ.20పెరిగాయి. ఇప్పటికే కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. తాజాగా వంటనూనెలు కొనకుండానే మండుతున్నాయి. నిత్యం పెరుగుతున్న ధరలతో కష్టజీవి ఐదువేళ్ళు నోట్లోకి వెళ్లడంసంకటంగా మారింది. ప్రభుత్వం కృత్రిమ కొరత అరికట్టాలి. రేషన్ దుకాణాల్లో రాయితీపై వంటనూనెలను సరఫరా చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### చర్యలు తీసుకోవాలి

**రైతులు,** కార్మికులు, తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల దళారుల కబంధహస్తాల నుండి కాపాడి, అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలనే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ నేడు రానురాను పతనావస్థకు చేరుకుంటుంది. కొన్ని మూత పడ్డాయి. మితిమీరిన రాజకీయ జోక్యంతో రైతులకు, కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరువుగా ఉన్న సహకార రంగంలో క్షీణ దశ ప్రారంభమైంది. పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థబలోపేతంకోసం అవసరమైన అన్నిచర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఖరీదైన కాలాన్ని కరగదీస్తున్న న్యాయం!

జోస్యుల వేణుగోపాల్

నేరం చేసినా, చేయకపోయినా కోర్టు మెట్లెక్కాల్సి వస్తే మాత్రం వాయిదాల పర్వంలో విలువైన కాలం కరిగిపోతోంది. హత్యలు, అత్యాచారాలు, అవినీతి కుంభకోణాలు లాంటి పెద్దకేసుల్లో నిందితులు ఎక్కువగా ఎఫ్.ఐ.ఆర్‌లో చేర్చబడి ఉండే వారందరితోపాటు సాక్ష్యులను కూడా విచారించాలి. కాబట్టి సమయం తీసుకోవడం సహజమే. చిన్న చిన్న దొంగతనాలు, పొలం తగాదాలు, ఫ్యామిలీ వివాదాలకు కూడా తీర్పువచ్చేసరికి యమధర్మరాజు తీర్పుతో చిత్రగుప్తుని చిట్టాలోకెక్కుతున్నారు చాలా మంది. జిల్లా కోర్టు నుండి హైకోర్టుకు, అక్కడ నుండి సుప్రీంకోర్టుకు వివాదాలను తీసుకెళ్లడమే కాలయాపనకు మార్గంగా కక్షిదారులు భావించే విధానానికి న్యాయవ్యవస్థలే ఫుల్‌స్టాప్‌పెట్టాలి. అసంబద్ధమైన కేసులనుగమనించి న్యాయస్థానాలు రిజక్ట్‌చేయాలి. ఇలాంటి వాటిల్లో రాజకీయపరమైన కేసులు ముఖ్యమైనవి. ఒకే సమస్యపై వివిధ కోర్టుల్లో విభిన్నమైన తీర్పులు రావడమనేది తలలుపండిన వాళ్లు కూడా తలపట్టుకుంటున్న విషయం. నేరతీవ్రతను బట్టి శిక్షల తీవ్రత వేగవంతం అమలు జరగాలని సమాజం కోరుకుంటుంది. ఎంతటివారైనా క్షణికావేశంలో చేసిన నేరాన్ని తల్చుకొని దుఃఖంతో పరితపించి పరిణితి చెందవచ్చన్న ఆలోచనలతో ఎవరికైనా సత్వరం బెయిల్ పొందేహక్కు కలిగిఉండాలనేది సుప్రీంకోర్టు సూచించిన మార్గదర్శకం కూడా. నేరం రుజువు కాకముందే కేవలం నిందితుడిగా సంవత్సరాల కాలం జైల్లో ఉంచడమనేది వ్యక్తిగత స్వేచ్ఛకు భంగకరమే అన్న అభిప్రాయాన్నిబలంగా నమ్మింది సుప్రీంకోర్టు. వ్యక్తిగత హక్కులను కాలరాయకూడదనేది కచ్చితమైన అభిప్రాయం. రాజకీయపరమైన కారణాలతో వ్యక్తిగత కక్షలతో పెట్టుకున్న కేసుల్లో చట్టవిరుద్ధంగా ఎక్కువ కాలం విచారణ సమయంలోనే జైళ్లలో నిర్బంధించే క్రమంలో రాష్ట్రాల, కేంద్రాల దర్యాప్తు సంస్థల పనితీరుపై అనుమానాలు తలెత్తిన సందర్భాలు కోకొల్లలు. సంవత్సరాలుగా బెయిల్‌పై ఉండి, స్టే తెచ్చుకుంటూ విచారణకు వెళ్లని కేసుల్లో కూడా ఇదే తరహా అపోహలున్నాయి. ఏదైనా నేరం మోపబడిన కేసులో అరెస్టు చేసేక్రమంలో అన్ని వ్యవస్థలు చాలా వేగవంతంగా పనిచేయడాన్ని, కొన్ని కేసుల్లో పట్టీపట్టని తీరును చూసి ఆ వ్యవస్థలు లేదా వ్యక్తులు ఏదో శక్తితో ప్రభావితమైనట్లు ప్రజలు భావిస్తున్నారు. ఆ తర్వాత కోర్టుల్లో నీరుగారిపోతున్న వాదనలు కొందరికి తీరని వేదనలు, అరణ్యరోదనలుగా మారుతున్నాయి. అత్యున్నత పదవుల్లో ఉన్నవారిపై జరిగిన హత్యాప్రయత్నాల కేసులపై కూడా



ఎన్నో సంవత్సరాలకు తరాలు మారిన తర్వాత తీర్పులు వస్తున్నాయి. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ లాంటి కేసులు ఎన్నో దశాబ్దాలు తీర్పుకోసం ఎదురుచూశాయి. కాల ప్రవాహంలో ప్రతిక్షణం విలువైనదే. వేలాది మంది నిందితులు ఏళ్లపాటు జైళ్లలో మగ్గి కుటుంబ సభ్యుల మధ్య గడపాల్సిన విలువైన జీవితాన్ని కోల్పోతున్నారు. హత్యలు, అత్యాచారాలు, మహిళల అక్రమరవాణా, కట్టలు తెంచుకున్న అవినీతి, లాంటి కేసుల్లో యావత్తు దేశమంతా సత్వర న్యాయాన్ని కోరుకుంటోంది. రాజ్యాంగ హననానికి సంబంధించిన అసంబద్ధమైన చట్టాలు చట్టసభల్లో ప్రవేశపెట్టినప్పుడు గాని చట్టపరమైన వాటిని కూడా వ్యతిరేకించే వర్గాల విషయంలోగాని కోర్టులు తప్పనిసరిగా జోక్యం చేసుకొని నిష్పక్షపాతమైన తీర్పు వెంటనే వచ్చేవిధంగా చూడాలి. రాష్ట్రాల పరిధుల్లోని హైకోర్టుల్లో 40 శాతం భర్తీకాకుండా ఉన్న పోస్టుల వల్ల పని ఒత్తిడితో ఆలస్యం జరుగుతోందనేది ఒక వాదన. కొన్ని రకాల కేసుల్లో న్యాయమూర్తుల వ్యక్తిగత అభిప్రాయాలు, వారి భావోద్వేగాలు తీర్పులపై ప్రభావాన్ని చూపిన సందర్భాలు ఉన్నాయనేది ఒకవాదన. నేర చరితగల వ్యక్తుల గురించి, దర్యాప్తు సంస్థ నిబద్ధత గురించి, చట్టసభల తీరు గురించి సమదృష్టి, సమగ్ర విశ్లేషణాత్మకశక్తి, సునిశిత పరిశీలన గల న్యాయమూర్తుల తీర్పులు సమాజానికి మంచి సందేశంతోపాటు నేరచరితుల జీవితాల్లో కలిగిన కళంకాన్ని పోగొట్టి సమగ్రమైన మార్పు తీసుకువస్తుంది. అవసరాన్ని బట్టి పుట్టేకేసులు, అనవసరంగా పెట్టే కేసుల వల్ల అనేక మంది జీవితాల్లో భవిష్యత్తు అంధకారమవుతోంది. కేసుల్లోంచి బయట పడితే కానీ భవిష్యత్తు నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నవారికి సత్వర న్యాయం ఊపిరిపోస్తుంది. అన్ని విభాగాల్లో ఉన్నట్లుగానే ఈ న్యాయవ్యవస్థపై కూడా ఒత్తిళ్లు అధికంగానే ఉంటాయి. రాష్ట్రాల పరిధిలో ఎక్కువగా బెంచ్‌లు ఏర్పాటు చేయడం, చిన్నచిన్న కేసులన్నీ స్టేషన్ బెయిల్‌లకే పరిమితం చేయడం, పరిపాలనా వ్యవస్థలు నేరసంస్కృతిపైన ఉక్కుపాదం మోపడం ద్వారా కేసుల సంఖ్య తగ్గి న్యాయస్థానాలపై ఒత్తిడి తగ్గుతుంది. మిగతా కేసులు త్వరితగతిన తీర్పులిచ్చే అవకాశం వస్తుంది. కోర్టు తీర్పులకు కూడా వక్రభాష్యాలు చెప్పిలెక్కచేయని పరిస్థితి నేడు కనబడుతోంది. నేరం రుజువు కాకముందే అరెస్టయి కొంతకాలం శిక్షను భవించి, పదిసంవత్సరాల తీర్పు తర్వాతనిర్దోషిగా బయటకు వచ్చినవారు ఈ లోపలకేసు గురించి అనుభవించే మానసిక చిత్రహింసతోపాటు వారు కోల్పోయిన వ్యక్తిగత విలువకు ఏ వ్యవస్థలు బాధ్యత వహించవు. వారి కాలాన్ని తిరిగి తెచ్చివ్వలేవు. కాబట్టి ప్రతి కేసు ఎన్ని కోర్టుల గడపలు తొక్కినా ఒక కాలపరిమితి నిర్ణయించుకుని సత్వర న్యాయం సమకూర్చే విధంగా న్యాయవ్యవస్థలు పనిచేసి ఈ వ్యవస్థలపట్ల ప్రజల విశ్వాసాన్ని పెంచి నేరంచేయనివారు కడిగినముత్యాల్లా వెంటనే బయటకు వచ్చే అవకాశం కల్పించాలి. •

# పాక్‌కు కంటగింపుగా కాశ్మీర్ ప్రజాస్వామ్యం



## పూంఛ్ సెక్టార్ ఎన్నికల ప్రచారంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**పూంఛ్,(జమ్ముకాశ్మీర్), సెప్టెంబరు 22:** జమ్ముకాశ్మీర్ లో అధికరణం రద్దు తర్వాతప్రజాస్వామ్యం వేళ్లూనుకుంటున్నదని, మొదటి విడత పోలింగ్‌శాతమే ఇందుకు నిదర్శనమని అన్నారు. అయితే పాకిస్థాన్‌కు మాత్రం ఎంతోబాధగా ఉందని, జమ్ముకాశ్మీర్‌లోప్రజాసామ్యం పటిష్టం కావడం పాకిస్తాన్‌కు మింగుడుపడటం లేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సీనియర్ బిజెపి నాయకుడు కేంద్ర మంత్రి అయిన రాజ్‌నాథ్ రెండో విడత ఎన్నికల ప్రచారానికిగాను జమ్ముకాశ్మీర్‌లో విస్తృతంగా ప్రచారంచేసారు. రాష్ట్రంలోని నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్, పిడిపిలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని 370వ అధికరణం పునరుద్ధరిస్తామని చెపుతూ ప్రజలను మభ్యపెడుతున్నాయని, ఇకపై ఏ శక్తి కూడా అధికరణాన్ని పునరుద్ధరించలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేసారు. పాకిస్థాన్‌కు అనుకూల వాదాన్ని ఈ పార్టీలు వీడాలని, ఆయన హితవు చెప్పారు. మొదటి విడతలోనే 61శాతానికిపైగా పోలింగ్‌జరిగిందని, 30 ఏళ్లలో ఎన్నడూ ఈ రికార్డు నమోదుకాలేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా 58శాతం నమోదయి రికార్డుబ్రేక్ చేసిందన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రజలు ప్రజాస్వామ్య పతాకాన్ని ఎగురవేస్తున్నారని అన్నారు. బిజెపి అభ్యర్థి చౌదరి అబ్దుల్‌ఘనికి మద్దతుగా రాజ్‌నాథ్ ప్రచారంచేసారు. పాకిస్థాన్ రక్షణ మంత్రి క్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలపై మాటాడుతూ నేషనల్‌కాన్ఫరెన్స్, కాంగ్రెస్ పార్టీలు పాక్ ధోరణితోనే ఉన్నాయని చేసిన వ్యాఖ్యలు గుర్తుచేసారు. జమ్ముకాశ్మీర్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యంచేసుకోడానికి వారికెవరు అధికారం ఇచ్చారని ఆయన మండిపడ్డారు. జమ్ముకాశ్మీర్‌లో ఉన్న ఈ మూడు పార్టీలు పాకిస్థాన్‌కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయా అని ప్రశ్నించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ప్రజలు అసహనంతో ఉన్నారని, అభద్రతాభావంతో ఉన్నారని, వారంతా కూడా భారత్‌లో చేరాలని బలంగా కోరుకుంటున్నారన్నారు. జమ్ము కాశ్మీర్ లోని మార్పులను వారుచూస్తున్నారని వారి అభివృద్ధికోసం భారత్‌లోనే చేరడం మంచిదని వారు బలంగా కోరుకుంటున్నారన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ పౌరులందరూ భారత పౌరులేనని భావిస్తామన్నారు. పాకిస్థాన్ సరైన బాట లో వెళితే భారత్ మంచి సంబంధాలే కొనసాగించేదని, వాజ్‌పేయి చెప్పిన మాటలు ఎన్నటికీ మరువలేమన్నారు. 370వ అధికరణంపై పిడిపి, ఎన్సీ, కాంగ్రెస్‌లు ఎంతో దుమారం తెస్తున్నా యని, పునరుద్ధరణ అనేది ముగిసిన శకం అని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో గడచిన 35 ఏళ్లుగా ఉగ్రవాదానికి బలైన వారిలో 80శాతం మంది ముస్లింలే ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఎన్సీ కాంగ్రెస్ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే మళ్లీ ఉగ్రవాదం పెరుగుతుందని, ప్రజల ప్రాణాలు పోగొట్టుకుంటారని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే రానున్న పదేళ్లలోనే జమ్ముకాశ్మీర్ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో మరింత శాంతి భద్రతలు నెలకొనాలంటే బిజెపినే గెలిపించాలని రక్షణ మంత్రి విజ్ఞప్తిచేసారు.

# 370 అధికరణం పునరుద్ధరణ ఎవరితరం కాదు..



## కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్‌షా

**శ్రీనగర్, సెప్టెంబరు 22:** జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే తొలివిడత పోలింగ్‌పూర్తికాగా రెండోవిడత ఎన్నికలకోసం నేతల ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్, నేషనల్‌కాన్ఫరెన్స్, పిడిపిసహా ఇతర అన్ని పార్టీలు విశ్వప్రయత్నాలుచేస్తున్నాయి. రాజౌరి జిల్లా నౌషేరాలో నిర్వహించిన ఎన్నికల బహిరంగసభలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన రాజ్యాంగ అధికరణం 370ని రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలకనిర్ణయం ప్రకటించిందని, కానీ అధికారం వచ్చాక ఆ ఆర్టికల్‌ను పునరుద్ధరిస్తామని ఫరూక్ అబ్దుల్లా చెఉతున్నారని, ఏశక్తి కూడా దాన్ని తిరిగి తీసుకురాలేదని ఇపుడు ఈ ప్రాంతంలో బంకర్ల అవసరం లేదని, ఎందుకంటే కాల్పులుజరిపే సాహసం ఎవ్వరూ చేయలేరని అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో కేవలం మన దేశ త్రివర్ణపతాకం మాత్రమే ఎగురు తుందని అమిత్‌షా అన్నారు. కొందరు పాకిస్థాన్‌తో చర్చలు జరపాలని బలంగా కోరుకుం టున్నారని కానీ ఉగ్రవాదం అంతమయ్యేవరకూ వారితో ఎలాంటిచర్చలు జరిపేదిలేదన్నారు. దేశంపై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను జైలు నుంచి విడుదలచేయాలని వారు కోరుకుం టున్నారని, కానీ మోడి సర్కార్ అలా ఎన్నిటికీ చేయదని, భారతప్రజలపై రాళ్లరువ్విన వారికి జైలునుంచి విముక్తి ఉండదని షా అన్నారు. జమ్ముకాశ్మీర్‌లో 370 అధికరణం రద్దుచేసిన తర్వాత మొదటి సారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మూడువిడతలుగాజరిగే రెండో విడత ఎన్నిక ఈనెల 25న జరుగుతుంది. ఏడు జిల్లాల పరిధిలో తొలిదశ కింద 24 నియోజకవర్గాలకు ఇటీవల జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

మొత్తం 61శాతం పోలింగ్ నమోద యింది. దీనిపై అమిత్‌షా హర్షం వ్యక్తంచేసారు. తర్వాతజరిగే రెండు విడతల్లో కూడా పోలింగ్ శాతం ఇదే తీరులో నమోదవుతుందని అన్నారు. కాగా అక్టోబరు 4న లెక్కింపు పూర్తయి విజేతల ఫలితాలు వెల్లడిస్తారు.

# త్వరలో మరిన్ని తీవ్ర పరిణామాలు

## హెజ్బుల్లాకు ఇజ్రాయెల్ పిఎం హెచ్చరిక



**జెరూసలేం, సెప్టెంబరు 22:** ఇటీవలి కాలంలో హెజ్‌బొల్లాను ఊహించని రీతిలో దెబ్బకొట్టామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఈ సందేశాన్ని హెజ్‌బొల్లా ఇప్పటికీ అర్థకం చేసుకోకపోతే.. త్వరలో అర్థం చేసుకుంటుందన్నారు. రానున్న రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఉత్తర ఇజ్రాయెల్‌లో దాడులు జరుపుతున్న హెజ్‌బొల్లాపై.. నెతన్యాహు సైన్యం కూడా దీటుగా ప్రతిస్పందిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో యుద్ధ విమానాలతో తీవ్ర దాడులు చేసింది. శనివారం ఒక్కరోజే 290 లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ పేర్కొంది. ఈ క్రమంలో ఏకంగా 16 మంది అగ్రశ్రేణి కమాండర్లను హెజ్‌బొల్లా కోల్పోయింది. ఇలా ఇజ్రాయెల్–లెబనాన్ మధ్య ఆదివారం కూడా భీకర దాడులు కొనసాగాయి. మొత్తంగా ఇజ్రాయెల్ దాడుల్లో 39 మంది చనిపోగా, 3 వేల మంది గాయాలపాలైనట్లు అంచనా.

### మీడియా సంస్థకు ఇజ్రాయెల్ సైనికుల హెచ్చరిక

**టెల్‌అవీవ్ :** గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వెస్ట్‌బ్యాంక్ రమల్లాలోని ఖతార్ బ్రాడ్‌కాస్టర్ అల్ జజీరా ఆఫీసులో ఇజ్రాయెల్ సైనికులు ఆదివారం సోదాలు చేశారు. ఒక్కసారిగా ముసుగులు ధరించిన ఇజ్రాయెల్ సైనికులు అల్ జజీరా భవనంలోకి ప్రవేశించారు. సిబ్బంది ఆఫీసులో ఉన్న కెమెరాలు తీసుకొని త్వరగా అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఛానెల్ ఆఫీసును మూసివేయాలని అల్ జజీరా నెట్‌వర్క్ వెస్ట్ బ్యాంక్ బ్యూరో చీఫ్ వాలిద్ అల్ ఒమారీను ఆదేశించారు. ఛానెల్ ప్రసారాలను 45 రోజుల్లో పూర్తిగా నిలిపివేయాలని సైనికులు చెప్పగా.. ఆయన లైవ్‌లోనే చదివినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇక జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ఆరోపిస్తూ అల్ జజీరా కార్యకలాపాలను ఇజ్రాయెల్‌లో ప్రసారాలు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. మే నెలలో అల్ జజీరా.. తన కార్యా లయంగా ఉపయోగించుకుంటున్న జెరూసలేం హోటల్‌పై ఇజ్రాయెల్ దాడి చేసిన తర్వాత ఆదివారం ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బలవంతంగా 45రోజుల్లో ప్రసారాలు పూర్తిగా నిలిపివేయాలని నిషేధం విధించడాన్ని అల్ జజీరా తీవ్రంగా ఖండించింది. ఇది మానవ హక్కులు, సమాచారన్ని పొందే ప్రాథమిక హక్కును ఉల్లంఘించే నేరపూరిత చర్య అని అభివర్ణించింది. గాజా స్ట్రిప్‌లో ఇజ్రా యెల్ మీడియాపై కొనసాగిస్తున్న అణచివేత అం తర్జాతీయ, మానవతా చట్టాలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది.

# క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో బైడెన్ తడబాటు



**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** అమెరికా వేదికగా క్వాడ్ శిఖరాగ్ర సదస్సు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ సదస్సులో భారత ప్రధాని నరేంద్రమోడీ పాల్గొన్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి తడబట్టారు. ఇండో–పసిఫిక్ భాగస్వామ్యానికి సంబంధించి నిర్వహించిన సమావేశంలో క్వాడ్ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడీని పరిచయం చేసే క్రమంలో బైడెన్ తడబడ్డారు. 'నేను మీ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు ఎవరిని పరిచయం చేస్తున్నాను?' అంటూ ఒక్క క్షణం ఆగిపోయారు. తదుపరి ఎవరు? అంటూ తన సిబ్బందిని అడిగారు. ఇక, అమెరికా అధ్యక్షుడు బెడెన్ ఇప్పటికే పలుమార్లు తడబడ్డారు. అధ్యక్ష అభ్యర్థిగా బరిలో నిలిచిన సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన సంవాదంలో బైడెన్ తడబడ్డారు. అనంతరం నాటో కూటమి దేశా వార్షిక సదస్సు సమయంలో మరోసారి తడబడ్డారు. నాటో కూటమి సభ్యదేశాల ప్రతినిధులకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని పరిచయం చేసే సమయంలో జెలెన్‌స్కీని ఆహ్వానిస్తూ.. 'అధ్యక్షుడు పుతిన్' అని సంబోధించారు. నాటో సదస్సు తర్వాత విలేకరులతో మాట్లాడుతూ 'ఉపాధ్యక్షుడు ట్రంప్' అని పేర్కొన్నారు. దీంతో ఆయన మానసిక స్థితి సరిగా లేదంటూ సోషల్ మీడియా వేదికగా పలువురు విమర్శలు గుప్పించారు. ఈ తడబాటు కారణంగా 81 యేళ్ల వయసులో బైడెన్ మానసిక సామర్థ్యం సన్నగిల్లుతోందని, అధ్యక్ష బరిలోంచి వైదొలగాలని సొంత పార్టీ నేతలే డిమాండ్లు చేశారు. దీంతో ఆయన అధ్యక్ష అభ్యర్థిగా వైదొలిగి ఉపాధ్యక్షురాలు కమలాహారిస్‌కు మద్దతు పలికారు.

# భూటాన్ పారో ఎయిర్‌పోర్టు అత్యంత ప్రమాదకరం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ప్రపంచంలోనే అత్యంతప్రమాదకరమైన ఎయిర్‌పోర్టుల్లో భూటాన్‌లోని పారో ఎయిర్‌పోర్టు చేరింది ఇక్కడ చుట్టూ 18వేల అడుగుల ఎత్తున హిమాలయ పర్వతాలుంటాయి. ఈ విమానాశ్రయంలో ల్యాండింగ్ పైలట్లకు పెనుసవాల్ వంటిది. ప్రపంచ వ్యాప్తంగా కేవలం 50 మంది ప ఐలట్లు మాత్రమే ఈ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ కావడానికి అర్హత పొందారు. రన్‌వేపొడవు కూడా కేవలం 7431 అడుగులు మాత్రమే. చిన్న విమానాలకు మాత్రమే ల్యాండింగ్ సాధ్యం. దీనికి రాడార్ గైడెన్స్ లేకుండా నడపడానికి తగిన శిక్షణ కూడా పొందిన పైలెట్లు అవసరం. ఒక చిన్న తప్పు కూడా విమానప్రమాదానికి కారణమవుతుంది. సాధారణగా పారో ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్‌కు అర్హత పొందిన పైలెట్లు కేటగిరి సికిందకు వస్తారు. వీరిని ఏవియేషన్ రంగంలో డేర్‌డెవిల్స్ అని పిలుస్తారు. భూటాన్‌లో 97శాతం పర్వతాలతోనే ఉంటుంది. పారో ఎయిర్‌పోర్టు సముద్రమట్టానికి 7382 అడుగుల ఎత్తున ఉంటుంది. వాతావరణ మార్పులు, గాలి సాంద్రతలో తేడాల కారణంగా మధ్యాహ్నం వేళ ఇక్కడ విమాన ప్రయాణాలను పైలెట్లు సాధ్యమైనంతవరకూ వాయిదా వేస్తారు. వర్షాకాలంలో గోల్ఫ్‌బాల్ సైజు వడగళ్లు ఇక్కడ పడుతుంటాయి. రాడార్ సిగ్నల్స్ సక్రమంగా పనిచేయక రాత్రివేళ విమానాలుఅనుమతించరు. దీన్ని మేం ఏరియా ట్రైనింగ్‌గా వ్యవహరిస్తామని స్థానిక డ్రూక్ ఎయిర్ పైలట్ చిమి దోర్జీ వెల్లడించారు.

## అలబామాలో కాల్పులు నలుగురు మృతి



**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** అమెరికాలో తుపాకీ సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతుననది. ప్రతి నిత్యం ఏదో ఒక ప్రాంతంలో కాల్పులు జరగడం అమాయక పౌరులు మృతిచెందడం గాయాల పాలు కావడమో సర్వసాధారణ అంశంగా మారింది.తాజాగా అమెరికాలో కాల్పులు చోటుచేసుకోగా నలుగురు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. అందిన వివరాల ప్రకారం అమెరికాలోని అలబామా రాష్ట్రంలో ఓబార్ వెలుపల కాల్పులు చోటుచేసుకున్నాయన్నారు.ఈ కాల్పుల్లో నలుగురు వ్యక్తులు మృతిచెందగా పలువురు తీవ్రంగా గాయపడినట్లు వెల్లడించారు. బాధితులను స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. శనివారం రాత్రి 11గంటల సమయంలో ఈకాల్పులు జరిగినట్లు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి ఇప్పటివరకూ ఎవరినీ అరెస్టుచేయలేదన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇరాన్ బొగ్గు గనిలో పేలుడు.. గాల్లో కలిసిన 30 మంది ప్రాణాలు



**టెహరాన్, సెప్టెంబరు 22:** ఇరాన్‌లోని బొగ్గు గనిలో శనివారం రాత్రి జరిగిన భారీ పేలుడులో కనీసం 30 మంది మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఇరాన్ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఎ వెల్లడించింది. తబాసలోని బొగ్గు గనిలోని మిథేన్ గ్యాస్‌లీక్ కారణంగా ఈ ప్రమా దం జరిగినట్లు చెబుతున్నారు. ఘటనాస్థలం టెహ్రాన్‌కు 540 మైళ్ల దూరంలో ఉంది. పేలుడు జరిగే సమయానికి గని సొరంగ మార్గంలో సుమారు 69 మంది కార్మికులు ఉన్నట్లు సమా చారం. వీరిలో 24 మంది శిథిలాల మధ్యలో చిక్కుకుపోగా మరో 28 మంది ప్రమాదం నుం చి సురక్షితంగా బయటపడ్డారు. వీరిలో కొందరికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఈ ఘటనపై స్పందించారు. బాధితులకు అవసరమైన సాయం తక్షణమే అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఇరాన్‌లో గనుల్లో భారీ ప్రమాదాలు చోటుచేసుకోవడం ఇదే తొలిసారి కాదు. 2013లో 11 మంది, 2009లో 20 మంది గనుల్లో ప్రాణాలు కోల్పోయారు. ఇక 2017లో జరిగిన పేలుడులో ఏకంగా 42 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రైల్వేట్రాక్‌పై సిలిండర్లు, కొత్త తరహా కుట్రల జోరు!



**కాన్పూర్, సెప్టెంబరు 22:** రైలుపట్టాలపై గ్యాస్ సిలిండర్‌ను అమర్చిన సంఘటన ఆదివారం యుపిలోని కాన్పూర్‌లో చోటుచేసుకుంది. ప్రేమ్‌పూర్ రైల్వేస్టేషన్‌సమీపంలో ఢిల్లీ హౌరా రైలుపై దీనిని గుర్తించారు. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, రైల్వేపోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. పట్టాలపై ప్రమాదాన్ని గుర్తించే సమయానికి లూప్‌లైన్‌లో కాన్పూర్‌నుంచి ప్రయాగ్‌రాజ్‌కు ఒక గూడ్స్‌రైలు వెళుతోంది. ఒక ఎక్స్‌ప్రెస్‌రైలుకు దారి ఇచ్చే క్రమంలో ఆపాల్సి వచ్చింది. అప్పుడు లోకోపైలట్ సిలిండర్‌ను గమనించి తక్షణమే అధికారులకు సమాచారం అందించడంతో పెనుప్రమాదం తప్పింది. మధ్యప్రదేశ్‌లోని బుర్హాన్‌పూర్‌లో రైలు పట్టాలపై పది డిటొనేటర్లను బుధవారం గుర్తించారు సగ్పట రైల్వే స్టేషన్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. జమ్ముకాశ్మీర్‌నుంచి కర్ణాటకకు ఈ మార్గంలో సైనికులను తరలిస్తున్న రైలు కింద ఇవి బయటపడ్డాయి. ఒకటిపేలడంతో పైలట్‌కు అనుమానం వచ్చి రైలును ఆపేసి అధికారులకు సమాచారం అందించారు. వారు పట్టాలపై పేలుడు పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. రైళ్లను పట్టాలు తప్పించి ప్రమాదాలకు గురిచేసే కుట్రపూరిత యత్నాలు ఇటీవలే పెరిగాయని కేంద్రం వెల్లడించింది. ఆగస్టునుంచి ఈ తరహాలో 18 ఘటనలు వెలుగులోకి వచ్చాయని రైల్వేశాఖకూడా వెల్లడించింది. కొందరు దుండగులు పట్టాలపై ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ఇను పన రాడ్లు, సిమెంట్ ఇటు కలను పెట్టి రైలుకు ప్రమాదం తలపెట్టే దుశ్చర్యలకు పాల్పడు తున్నారని తెలిపింది. గత ఏడాది జూన్‌నుంచి ఈ తరహాలో 24 ఘటనలు జరిగాయని భారతరైల్వే నివేదిక వెల్లడించింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్, తర్వాత పంజాబ్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణలో ఈకుట్రలు బయట పడ్డాయి. ట్రాక్‌పై ఉంచిన ఒక వస్తువు కారణంగా కాన్పూర్ షమీపంలో సబర్మతి ఎక్స్‌ప్రెస్ లో 20 బోగీలు పట్టాలు తప్పాయి. అయితే ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ఆదివారం మరోసారి కాన్పూర్ రాజస్థాన్‌లోని అజ్మీర్‌లోను ఈ ఘట నలు జరిగాయి. ప్రయాగ్‌రాజ్‌నుంచి భివానికి వెళుతున్న కాళింది ఎక్స్‌ప్రెస్ కాన్పూర్ సమీపంలో పట్టాలపై ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఢీకొట్టింది. నాడు ట్రాక్‌పై ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించిన లోకోపైలట్ వెంటనే అత్యవసరబ్రేకులు వేసాడు. అయినా కూడా రైలు సిలిండర్‌ను ఢీకొనడంతో పట్టాలకు కొంత దూరంలో ఎగిరిపడింది. అయితే రైలుకు ప్రమాదం జరగలేదు. లోకోపైలట్, రైల్వేగార్డు పోలీసులకు ఫిర్యాదులు చేసారు. పట్టాల సమీపంలో ధ్వంసమైన సిలిండర్‌తోపాటు ఒక పెట్రోలు బాటిల్, అగ్గిపెట్ట, నాలుగుగ్రాముల పేలుడుపదార్థాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అజ్మీర్ సమీపంలోని పట్టాలపై సిమెంట్ బ్లాక్స్‌ను అధికారులు గుర్తించడంతో ప్రమాదం తప్పింది. ఈ కుట్రలు ఎంతో కాలం సాగవని ఇటీవల కేంద్రమంత్రి అమిత్‌షా హెచ్చరించారు. ఇప్పటికే వీటిపై దర్యాప్తును తీవ్రం చేసామని పేర్కొన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్రాన్ని సంప్రదించకుండా నీటివిడుదల వల్లే వరదలు!

### ప్రధాని నరేంద్ర మోడీకి రాసిన రెండో లేఖలో పేర్కొన్న సిఎం మమత



**కోల్‌కత్తా, సెప్టెంబరు 22:** రాష్ట్రంలో సంభవించిన వరదలపై పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రధాని నరేంద్రమోడీకి రెండో లేఖ రాసారు. రాష్ట్రంలో 50 లక్షలమంది ప్రజలు వరదల బారినపడి తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే కేంద్రం నిధులు మంజూరుచేయాలని ఆమె ఈ లేఖలో కోరారు. తమ ప్రభుత్వ అనుమతిలేకుండా దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ రిజర్వాయర్లనుంచి నీటిని విడుదలచేయడంతో అనేక జిల్లాలు నీటమునిగాయని పేర్కొన్నారు. ప్రధానికి రాసిన తొలిలేఖపై కేంద్ర జలశక్తిమంత్రి సిఆర్‌పాటిల్ స్పందిస్తూ డివిసి రిజర్వాయర్ల నుంచి నీటి విడుదలపై ప్రతిదశలోను రాష్ట్ర అధికారులకు తగిన సమాచారంఇచ్చామని అన్నారు. దీనిపై బెనర్జీ స్పందిస్తూ డివిసి డ్యామ్‌లనుంచి నీటి విడుదల అనేది దామోదర్ వ్యాలీ రిజర్వాయర్ రెగ్యులేషన్‌కమిటీ అనుమతి సహకారంతో జరుగుతుంది. బెంగాల్‌ప్రభుత్వ ప్రతినిధులతోకూడా సంప్రదించాలి. అయితఏఊ అలా జరగలేదు. అన్ని కీలకనిర్ణయాలను కేంద్ర జలకమిషన్ ప్రతినిధులు, జలశక్తిమంత్రిత్వశాఖ కేంద్రం ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా తీసుకున్నారనిఆరోపించారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రప్రభుత్వానికి ఎలాంటి నోటీసులు లేకుండా నీటిని విడుదలచేసారని మమత తప్పుపట్టారు. రాష్ట్ర అభిప్రాయాలను కనీసం గౌరవించలేదన్నారు. ఇక రిజార్వ యర్ల నుంచి నీటిని తొమ్మిది గంటలపాటు ఏకధాటిగా విడుదలచేయడానికి ముందు స్వల్ప వ్యవధిలో సమాచారం ఇచ్చారన్నారు. ఆ కొద్దిసేపటిలో అత్యవసర సహాయక చర్యలు తీసుకోవడం సాధ్యం కావడంలేదన్నారు.


వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్‌డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ

# వైసిపి, టిడిపి రాజకీయ గొడవల్లో శ్రీవారిని అప్రతిష్ట పాలుచేయొద్దు

## సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తిరుపతి వెంకన్న అందరివాడు వైసిసి, టిడిపి రాజకీయ గొడవల్లో శ్రీవారి ఆలయాన్ని ప్రసాదాన్ని అప్రతిష్ట పాలు చేయకండని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి హితవు చెప్పారు. చంద్రబాబు విజనరీ ఉన్న నాయకుడు అలాంటి వ్యక్తి లడ్డూలో జంతు అవశేషాలు ఉన్నాయని కోట్లాది మంది భక్తులను ఆందోళనకు గురిచే ప్రకటనలు ఎందుకిచ్చారో అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ విదేశాల్లో ఉన్న భక్తులు ఇప్పుడు లడ్డు తినాలా వద్ద అనే అనిశ్చితిలో ఉన్నారు. తిరుమలలో స్వామి దర్శనం తర్వాత లడ్డు ప్రసాదం తింటేనే భక్తులకు తృప్తి ఉండేది ఇప్పుడు ఆ తృప్తిలేకుండా చేస్తున్నారు. 'కల్తీ జరిగిందని చంద్రబాబు నాయుడు అంటున్నారు. మాజీ సిఎం జగన్ విచారణ చేయాలని అంటడు మీ రాజకీయ కొట్లాటకు వేరే సబ్జక్ట్ పెట్టుకోవాలని, దేవుడి విషయం అందులోకి లాగవద్దు' అని ఆయన సూచించారు. తక్షణం విచారణ జరిపి కల్తీ జరిగిందా లేదా దోషులు ఎవరు అనేది తేల్చాలని రాజకీయాలు దీనిపై మానుకోవాలని ఆయన సూచించారు.

# మేడిగడ్డ వద్ద లక్షా ఆరువేల క్యూసెక్కుల నీటిప్రవాహం

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** మేడిగడ్డ వద్ద గోదావరి నదిలో లక్షా ఆరువేల ఆరువందల నలుబై క్యూసెక్కుల నీరు ఆదివారం ప్రహిస్తున్నది. బ్యారేజి రివర్‌బెడ్ నుంచి సముద్ర మట్టానికి 90.20మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవహిస్తున్నది. బ్యారేజికి చెందిన 85 గేట్లు ఎన్‌డిఎస్‌ఎ సిఫార్సు మేరకు ఎత్తి వుంచారు. గోదావరికి ఎగువన ఉన్న ఎస్సారెస్పీలోకి 7970 క్యూసెక్కుల వరద వస్తుంది. ఎస్సారెస్పీలో 1091ఎఫ్‌టి ఎత్తులో 80.501 టిఎంసిల నీరు ఉంది. కాకతీయ ప్రధాన కాలువ ద్వారా 6800 క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు. మహారాష్ట్ర ధర్మాబాద్ తాలుకాలో గోదావరి నదిపై కట్టిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు 2013న వచ్చిన సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ప్రతియేడు జూలై 1 నుంచి తెరిచి ఉంచుతారు. మళ్లీ అక్టోబర్ 28న గేట్లు దించుతారు.

# నేటి నుంచి బిసి గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లకు దరఖాస్తులు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో బీఎస్సీ(హానర్స్) మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నిర్వహించిన అగ్రిసెట్ అర్హత సాధించిన వారు నేటి(సెప్టెంబర్ 23) నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వ అగ్రిసెట్-2024 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్‌లైన్‌లో బీసీ గురుకుల అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అగ్రిసెట్-2024లో సాధించిన ర్యాంక్, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థినులను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకోవడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న రత్నాకర్‌రావు, సదానందం తదితరులు

# రామగుండం థర్మల్‌ప్లాంట్ నిర్మాణంలో సింగరేణి భాగస్వామ్యం ఒప్పకోం

## తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** రామగుండంలో నిర్మించనున్న థర్మల్ పవర్‌ప్లాంట్‌లో సింగరేణి భాగస్వామ్యం ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ తీర్మానించింది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని జెన్కో ఆడిటోరియంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్‌రావు, సెక్రటరీ జనరల్ సదానందంల ఆధ్వర్యంలో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు రత్నాకర్‌రావు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం ఇంజినీర్లం దరూ కృషి చేయాలన్నారు. టిజి జెన్కో ద్వారానే రామగుండం థర్మల్ ప్లాంట్ నిర్మించాలన్నారు. ట్రాన్స్‌కో -సింగరేణి జాయింట్ వెంచర్‌గా ప్లాంట్ నిర్మించాలని తీసుకున్న నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతి రేకిస్తున్నామని తెలిపారు. అలాగే పాల్కంచ పాత ప్లాంట్, కెటిపిఎస్ స్టేజ్ త్రీ లను టిజి జెన్కో ద్వారానే నిర్మించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ జనరల్ అంజయ్య, ఛీఫ్ అడ్వైజర్ ఎం.శివకుమార్, టిజిఎస్‌పిడిసిఎల్ సెక్రటరీ జెల్ జనప్రియా, ఎన్‌పిడిసిఎల్ సెక్రటరీ సామ్యనాయక్, టిజి జెన్‌కో సెక్రటరీ ఎన్.సురేష్‌కుమార్, ట్రాన్స్‌కో కె.వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా సెలక్షన్లు జరుపుతున్న హెచ్‌సిఎ

## క్రికెట్‌లో ప్రతి జిల్లాకు ప్రాతినిధ్యం ఉండాలి

## డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ అల్లిపురం వెంటేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త:** హెచ్‌సిఏ ఇష్టానుసారంగా సెలక్షన్స్ జరుపుతుందని తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర జట్టుకు ప్రతిజిల్లానుంచి క్రికెటర్లకు ప్రాతినిధ్యం ఉండాలని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టిడిసిఏ) అధ్యక్షులు, శాట్స్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈమేరకుఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో 'తెలంగాణ క్రికెట్ దశ-దిశ' రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డితోపాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రతిభావంతులైన క్రికెటర్లకు అవకాశాలు లభించటం లేదన్నారు. జిల్లాల్లో క్రికెట్ అభివృద్ధికి టిడిసిఏ ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ క్రికెట్ సంఘం అవినీతిలో మునిగిందని గ్రామీణ క్రికెట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈవిషయంపై బిసిసిఐకి సైతం లేఖరాసేందుకు వెనకాడబోమని తెలిపారు. తెలంగాణ జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి మరిన్ని సంఘూఇలు ముందుకు రావాలని శివసేనారెడ్డి అన్నారు.

అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అందరి మద్దతుతో టిడిసిఏకు బిసిసిఐ గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ క్రికెటర్లు సహా పెటాటిస్ అధ్యక్షులు రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ దామగుండం అడవుల్లో 1,93,562 చెట్లను మాత్రమే తొలగిస్తున్నాం

## 12 లక్షల చెట్లు నిజం కాదు..

## అటవీ సంరక్షణ అధికారి ఆర్ఎం డోబ్రియాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** వికారాబాద్‌లోని దామగుండం అడవుల్లో తూర్పు నౌకాదళ రాడార్ స్టేషన్‌ను నెలకొల్పేందుకు 12లక్షల చెట్లను తొలగించనున్నారని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. రాడార్ ఏర్పాటు కోసం 12లక్షల చెట్లను తొలగిస్తున్నారని వస్తున్న వార్తలను నిరాధారమైనవి, అసంబద్ధమైనవి అన్నారు రాడార్ ప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన మొత్తం అటవీ భూముల్లో 48శాతం విస్తీర్ణం మాత్రమే రాడార్ స్టేషన్ నిర్మానానికి ఉపయోగపడుతుంది. మిగిలిన 52శాతం విస్తీర్ణంలోని అటవీ సంపదకు ఎలాంటి హాని జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 48శాతం అటవీ భూమిలోనూ కేవలం రాడార్‌స్టేషన్ నిర్మాణానికి అవసరమైన చెట్లను మాత్రమే తొలగించడం జరుగుతుందన్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు అండ్ క్లైమేట్ ఛేంజ్‌కు అనుబంధంగా పనిచేసే ఫారెస్ట్ అడ్వైయిజరీ అథారిటీ 1,93,562 చెట్లను మాత్రమే రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాడార్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించిన తరువాత తొలగించాలనుకున్న చెట్ల సంఖ్యను ఇంకా తగ్గించే దిశగా అటవీశాఖ ప్రణాళికలు రచిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో కోల్పోనున్న 1,93,562 చెట్లకు బదులుగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా అడవుల్లోని 2348 హెక్టార్లలలో విస్తరించి ఉన్న 17,55,070 చెట్లను పునరుద్దరించనుందని తెలిపారు.

ఫారెస్టు కన్జర్వేషన్ చట్ట ప్రకారం రాడార్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత గ్రామాలతో పాటు, గ్రామ సభల ముందు పెట్టి ఈ ప్రాజెక్టుకు అనుకూలంగా తీర్మానాలు, షెడ్యూల్ తెగలు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు ఎలాంటి ఇబ్బందులు కలుగటం లేదని జిల్లా కలెక్టర్ నుంచి ఆమోదం పొందిన తరువాత పనులు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ కోసం భారత ప్రభుత్వం 2010 నుంచే చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగానే మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు అండ్ క్లైమేట్ చేంజ్ భూసేకరణ చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాటి నుంచి కొనసాగిన రాష్ట్ర ప్రభుత్వానికి పరస్పర సంప్రదింపులు జరిపి రాడార్ స్టేషన్ పనులను ముందుకు తీసుకెళ్లిందన్నారు. అందుకే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకుపోతున్నందనే విషయం అవాస్తవం అన్నారు. 500 సంవత్సరాలుగా కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానాన్ని ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా తరలిస్తున్నారనే వాదనను డోబ్రియాల్ ఖండించారు. ఈ ప్రాంతంలో 32 ఎకరాలు 10 గుంటల్లో విస్తరించిన ఈ దేవాలయంతో పాట, దేవాలయానికి అనుబంధంగా ఉన్న కొలను అలాగే కొనసాగుతాయని, దేవాలయాన్ని సందర్శించే భక్తులకు నేవి నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండదని స్పష్టం చేవారు.

ఈ ప్రాజెక్టు జాతీయ ప్రాధాన్యతను కలిగి ఉండడంతో పాటు స్థానిక ప్రజలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందన్నారు. తమిళనాడులోని తిరునల్వేని తరువాత రాడార్ స్టేషన్ కలిగి ఉన్న ప్రాంతంగా, జాతీయ భద్రతను కల్పిస్తున్న కేంద్రంగా తెలంగాణ ఈ ప్రాజెక్టుతో ప్రత్యేకత చేకూర్చుతుందని తెలిపారు.

# రాజీవ్‌గాంధీ సంస్కరణలతోనే దేశాభివృద్ధి

## రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి విశ్వనాథన్

**హైదరాబాద్ (ఉప్పల్), సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** స్వర్గీయ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలే దేశవ్యాప్తంగా నేడు అమలు అవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ క్రికెట్ స్టేడియంలో మాజీ ఎంపి.వి.హన్మంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహ పరిశీలన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ విశ్వనాథన్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ హయాంలోనే ఐటి రంగం అభివృద్ది చెందిందని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించారని, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేశారని పేర్కొన్నారు. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంకగాంధీ చేతుల మీదుగా అవిష్కరిస్తామని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. మాజీ ఎంపి వి.హన్మంతరావు మాట్లాడుతూ ఉప్పల్ క్రికెట్ స్టేడియం గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మించారని, అప్పటి ప్రభుత్వం తగు చేయూత అందించిందన్నారు. రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని వచ్చే నెల 12వ తేదిన అవిష్కరించనున్నట్లు తెలిపారు. భారీ ఎత్తున విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారుడు జితేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, శివసేనారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు కంది ఆగిరెడ్డి, ఎం.డి.తౌఫిక్, సుర్వి మురళీగౌడ్, సి.రఘుపతిరెడ్డి, తెల్కల మోహన్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి, ఖాజా, మౌలానా, ప్రకాష్‌రెడ్డి, వెంకటేష్, ఉపేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నేతలు కంది శ్రవణ్‌రెడ్డి, మంద మురళీరెడ్డి, గణేష్‌నాయక్, అకారపు అరుణ్, లుకాస్, సందీప్, ఆకిటి ఆగంరెడ్డి, మంచాల రఘు, లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు ఎం.డి.రఫీక్, విజయ్‌కుమార్, బాకారం లక్ష్మణ, తెల్కల మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాజేష, జనగామ రామకృష్ణ, అనిల్‌కుమార్, తోకట రాజు తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల్ స్టేడియంలో రాజీవ్‌గాంధీ విగ్రహం పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ విశ్వనాథన్, వి.హన్మంతరావు తదితరులు

# ట్రిపుల్ ఆర్ భూసేకరణను ముందు నిర్ణయించిన ప్రకారమే చేపట్టాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి సిపిఎం ప్రతినిధి బృందం విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** ట్రిపుల్ ఆర్ భూసేకరణను ముందుగా నిర్ణయించిన అలైన్‌మెంట్ ప్రకారమే చేపట్టాలని సీపీఐఎం ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సీపీఎం బృందం రాష్ట్రంలోని పలు సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సీఎంని కలిసిన వారిలో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి ఉన్నారు. భూసేకరణ, సిరిసిల్ల పవర్‌లూమ్‌కు విద్యుత్ ఛార్జీలు, జర్నలిస్టుల ఇంటి స్థలాలు వంటి పలు సమస్యలపై చర్చించారు. భూసేకరణలో మొదటి అలైన్‌మెంట్‌ను మార్చడం వల్ల మధ్యతరగతి ఉద్యోగులు, రైతులు, పేదలు నష్టపోతున్నారని, దాని ప్రకారమే ప్రభుత్వం ముందుకు పోవాలని సీపీఎం ప్రతినిధి బృందం సీఎని కోరింది. దీనిపై సీఎం స్పందించి ఇప్పటికే త్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పుపై నిర్ణయం జరిగిపోయిందని.. వెనక్కి వెళ్లడం కష్టమనీ, బాధితులకి నష్టపరిహారం పెంచే ప్రయత్నం చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్టు సీపీఎం నాయకులు తెలిపారు. సిరిసిల్లలో పవర్‌లూమ్‌ల కరెంటు ఛార్జీలను ప్రభుత్వం రూ. 2నుంచి రూ. 8.30లకు పెంచడంతో 30వేల మంది పవర్‌లూమ్ కార్మికులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. పదేండ్ల నుంచి బకాయిలు కట్టాలం టున్నారని.. దాని మూలంగా పవర్‌లూమ్‌లు మూతపడ్డాయని అన్నారు. ఫలితంగా కార్మికులకు పనిలేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసిన సీపీఎం నాయకులు పవర్‌లూమ్‌లకి కరెంటు రాయితీని కల్పించాలని కోరారు.

రాష్ట్రంలోని కొంత మంది జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని .. అయితే కొందరు సీనియర్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు రావడం లేదన్నారు. ప్రభుత్వం ఒక సొసైటీకి భూమి ఇచ్చిందని.. ఆ సొసైటీలోలేని సీనియర్ జర్నలిస్టులు నష్టపోతు న్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టులం దరికీ ఇండ్ల స్థలాలు పొందేవిధంగా సీనియర్ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయిం చాలని కోరారు. ఈ సమస్యను పరిశీలించాలంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సీఎం కోరారని సీపీఎం నాయకులు చెప్పారు.

# మక్తలో రెండు కోట్ల నగదుసహా 35 తులాల బంగారు ఆభరణాలు చోరీ

## పోలీసుల అదుపులో కారు డ్రైవర్‌తోపాటు మరికొందరు అనుమానితులు?

## కేసు దర్యాప్తు చేస్తున్న పోచారం ఐటి కారిడార్ పోలీసులు

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్త గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున భారీచోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంట్లోకి ప్రవేశించి రెండుకోట్ల రూపాయల నగదుతోపాటు 35 తులాల బంగారు ఆభరణాలు చోరీకి పాల్పడ్డారు. మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి తెలిపిన వివరాల ప్రకారం.. మక్త గ్రామానికి చెందిన బైనగారి నాగభూషణం భార్య పద్మతో కలిసి ఉంటున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు, కూతురు విదేశాల్లో ఉంటున్నారు. శంకర్‌పల్లిలోని భూమిని బాధితుడు నాగభూషణం ఇటీవల అమ్మకానికి పెట్టాడు. ఈ నెల 18న కొనుగోలుదారుడు అడ్వాన్స్‌గా రెండు కోట్ల రూపాయలు ఇవ్వగా ఆ నగదును ఇంట్లో భద్రపరిచినట్లు తెలిపాడు. ఆదివారం తెల్లవారు జామున నాలుగున్నరకు ఇంటితలుపు బయటి నుండి గడియపెట్టి నారపల్లిలోని తన ఫాం హౌజ్‌కు వెళ్లాడు. ఈ సమయంలో నాగభూషణం భార్య పద్మ ఇంట్లోనే నిద్రలో ఉన్నారు. అదే సమయంలో దొంగ లు ఇంట్లోకి ప్రవేశించి డ్రెస్సింగ్ రూంలో దాచి ఉంచిన నగదు రెండు కోట్లతోపాటు మరో బ్యాగులో ఉన్న 35 తులాల బంగారు ఆభరణాలను ఎత్తు కెళ్లారు. కాగా నిద్ర నుండి మెలకువవచ్చి లేచిన బాధితుడి భార్య పద్మకు ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో అనుమానంతో డ్రెస్సింగ్ రూంలోకి వెళ్లి చూడగా నగదు భద్రపరిచిన బ్యాగుతో పాటు బంగారు ఆభరణాల బ్యాగు కనిపించలేదు. భర్తకు సమాచారం ఇవ్వగా వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనస్థలికి చేరుకున్న పోచారం ఐటీ కారిడార్ సీఐ రాజువర్మ చోరీ వివరాలు సేకరించి పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారాన్ని చేరవేసినట్లు తెలిపారు. సంఘటన స్థలికి ఏసీపీ చక్రపాణితో పాటు క్లూస్ టీంను రప్పించి నిందితుల వేలిముద్రలు సేకరించినట్లు తెలిపారు. నిందితుల కొరకు నాలుగు బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బాధితుడి కారు డ్రైవర్ రవితోపాటు మరి కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసు కుని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీ కారిడార్ సీఐ రాజు వర్మ తెలిపారు.


మక్తలో చోరీ జరిగిన ఇంటిని సందర్శించిన మల్కాజ్‌గిరి ఎసిపి చక్రపాణి తదితరులు

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించాలి

## సెప్టెంబర్ 17ను విలీనదినోత్సవంగా నిర్వహించాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిపిఐ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదివారం లేఖ రాశారు. తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక స్థాపకులు, సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడం, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయానికి తెలంగాణ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పేరుపెట్టడం, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్లూమ్ విశ్వవిద్యాలయానికి పెట్టడం అభినందనీయమని సీఎంకి రాసిన లేఖలో పేర్కొన్నారు. చేనేత కార్మికుల హక్కులకై పోరాడిన యోధుడు, తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమ కార్యకలాపాల నిర్వహణకు జలదృశ్యంలోని తన నివాసాన్నే మొదటగా ఇచ్చినటువంటి తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ స్వాతంత్ర్య సమర యోధుల స్క్రీనింగ్ కమిటీకి అధ్యక్షులుగా కూడా పనిచేశారని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. ఇప్పటికే ముగ్ధూం మొహిద్దీన్ విగ్రహం ట్యాంక్‌బండ్‌పై ఉన్నందున.. ఆ విగ్రహం పక్కనే బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి, విగ్రహాలను పెట్టాలని సీఎంకి రాసిన లేఖలో కూనంనేని కోరారు. వారితోపాటు బొమ్మగాని ధర్మభిక్షం, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, బీంరెడ్డి నర్సింహ్మారెడ్డి, నలమల్ల గిరిప్రసాద్‌లను వారివారి ప్రాంతాల్లోనైనా తగు గుర్తింపు ఉండేవిధంగా ఆయా జిల్లాల్లోని కూడళ్లల్లో వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. సెప్టెంబర్ 17ను ప్రజా పరిపాలన దినోత్సవంగా కాకుండా విలీన దినోత్సవంగా జరపాలని లేఖలో కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్పురించే విధంగా విలీనం పేరుతో ఉత్సవాలు జరిపితే మరింత సబబుగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

# ప్రజలను దోచారు.. బంధువులకు పెట్టారు ఇదీ బిఆర్ఎస్ చరిత్ర

## టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** ప్రజలను దోచారు బంధువులకు దోచి పెట్టారు ఇది బిఆర్ఎస్ చరిత్ర అని టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ అన్నారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రజాభిమానం చూరగొంటుంటే ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కేసిఆర్ మునిసిపల్ మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన పనులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే విచారణ జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ది కోసం రేవంత్‌రెడ్డిపై 8,800 కోట్ల రూపాయల అవినీతి అంటూ కెటిఆర్ చౌకబారు ప్రకటనలు చేయడం మానుకోవాలని హితవు చెప్పారు. రేవంత్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక కెటిఆర్ విమర్శలు చేస్తున్నారన్నారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బిఆర్ఎస్‌లో చేరినందుకు ఆయన అల్లుడు సృజన్‌రెడ్డికి పాలమూరు రంగారెడ్డ కాంట్రాక్టు ఇచ్చారని ఆరోపించారు.


# దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేయాలి : ఎంపి ఆర్.కృష్ణయ్య

## తెలంగాణ చివరి ఒసి సిఎం ఎ.రేవంత్‌రెడ్డి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

## చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లకై పోరాడుదాం : విహెచ్

## బిసిలకు రాజ్యాధికారం అందనిద్రాక్ష : మాజీ స్పీకర్ మధుసూదనాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** కులగణన కేవలం బిసిలకు మాత్రమే కాదని, దేశ వ్యాప్తంగా సమగ్ర కులగణన చేయాలని రాజ్యసభ సభ్యుడు బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అప్పుడే ఎవరెవరు ఎంతశాతమున్నారో, చట్టబద్ధంగా వారి వాటా, ముఖ్యంగా 10శాతం కాకుండా ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కోటా నిర్ణయం చేయొచ్చని అన్నారు. అలాగే కులగణన చేపట్టిన తర్వాత కూడా జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్ల అమలు వచ్చే ప్రమాదాల నుండి ఎలా బయటపడాలో ఇప్పటినుండే సర్వసన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. లకిడీకాపూల్‌లోని ప్రముఖ హోటల్‌లో ఎర్రసత్యం, లాల్ కృష్ణ నిర్వహణలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో 30బిసి, 80కుల, 16 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్, సిపిఎం, బీఎస్పీ, టిడిపి తదితర పార్టీల నాయకులు పాల్గొని దేశవ్యాప్తంగా కులగణన పూర్తయ్యేవరకు పార్టీలకు అతీతంగా పోరాటం సాగించాలన్నారు. అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న వారంతా ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వేర్వేరుగా తీర్మానాలు ప్రవేశపెట్టి అందరి ఆమోదంతో సమర్పిస్తున్నట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చివరి ఒసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అని, 2028లో బిసినే ముఖ్యమంత్రి అన్నారు. ఇకముందు బిసి, ఎస్సీ, ఎస్టీలదే రాజ్యాధికా రమని జోస్యం చెప్పారు. వి.హనుమంతరావు ప్రసంగిస్తూ ప్రస్తుతం బిసిల ప్రధాన లక్ష్యం కులగణన చేపట్టాలని, తదను గుణంగా రిజర్వేషన్ల పెంచాలని సమైక్యంగా పోరాడాలని సూచించారు. కొత్త పార్టీ పెట్టడం ఎన్నో కష్ట సాధ్యమైనదని మన ఓట్లు మనకే పడేటట్లు కృషిచేస్తూ కలసికట్టుగా ముందుకెళ దామన్నారు. సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ బిసిల్లో చైతన్యం, ఐకమత్యం నేటికీ కొరవడిందని, దానికి నిదర్శనం ఆర్.కృష్ణయ్య ఎన్నికల్లో పోటీచేస్తే గెలిపించు కోలేకపోవడమేనని స్పష్టం చేశారు. సమావేశానికి హాజరైన గుజ్జకృష్ణ, ఎర్రసత్యం, లాల్‌కృష్ణ, గుజ్జసత్యం, వేముల వెంకటేష్, శ్రీనివాస్, జనార్దన్, జయంత్, రాములు, ఇందిరాశోభన్, జగన్ మోహన్ తదితర బిసి నాయకులు తమ ఐకమ త్యాన్ని చాటుతూ అభివాదం చేసి ఆర్.కృష్ణయ్య బిసిల కోసం ప్రత్యేకంగా పార్టీని తప్పకపెట్టాలని విజ్ఞప్తి చేశారు.


సమావేశంలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, మల్లన్న, గుజ్జ కృష్ణ, ఎర్రసత్యం, లాల్‌కృష్ణ, గుజ్జ సత్యం, వి.వెంకటేష్, శ్రీనివాస్, జనార్దన్, జయంత్, రాములు, ఇందిరాశోభన్ తదితరులు

# రూ. 10 వేల కోట్ల సమీకరణ

## ఆదాయ, వ్యయానికి నెలకు రూ.2 వేల కోట్ల గ్యాప్

## ఆర్థిక అవసరాలతో రుణాలపై సర్కార్ ఫోకస్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్ర అవసరాల దృష్ట్యా నిధుల సేకరణపై తెలంగాణ సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇందుకు అందుబాటులో ఉన్న మార్గాలన్నింటిపైన దృష్టి సారించింది. మూలధన వ్యయంతో పాటు, ఇతర పథకాల అమలు కోసం అవసరమైన అప్పులను రుణ మార్కెట్ నుండి దాదాపు 10 వేల కోట్ల రూపాయల మేర సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో కనీసం 5 వేల కోట్ల రూపాయలు అయినా ముందుగా వచ్చే అవసరాల కోసం సేకరించాలనే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ ద్వారా రుణం తీసుకుంటోంది. రుణాల నిమిత్తం భూములను తనఖా పెట్టే ఆలోచన చేసింది. ఈ నిధుల సేకరణ ప్రక్రియ బాధ్యతలను రుణాలు ఇప్పించడంలో ఆరితేరిన మర్చంట్ బ్యాంకర్లకు సర్కార్ బాధ్యతలను అప్పగించింది. ఇవి కనీసం 5 వేల కోట్ల రూపాయల మేర నిధులు విధిగా సేకరించాల్సి ఉంటుంది. కాగా ఇప్పటికే ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ కావడంతో ప్రతీ నెలా దాదాపు రూ.2 వేల కోట్ల మేర వ్యత్యాసం ఉంటోంది. ప్రభుత్వానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది. నెల ఆదాయం రూ. సుమారు రూ.15 వేల కోట్లు అనుకుంటే అందులో ఆసరాకు దాదాపు రూ.1,000 కోట్లు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు రూ.4 వేల కోట్లు విధిగా చెల్లించాల్సి ఉంటుంది. అలాగే అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీలు కట్టాక తప్పడం లేదు. ప్రతీ నెలా అసలు కింద సుమారు రూ.213 కోట్లు, వడ్డీ కింద దాదాపు రూ.1,750 కోట్లను చెల్లిస్తోంది. ఈ విధంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కన్నా ఖర్చులు అధికం కావడంతో నిధుల సేకరణ బాధ్యతలను మర్చంట్ బ్యాంక్‌కు అప్పగించింది.

# హైదరాబాద్‌లో ఎన్ఐఎ సోదాలు

## ఐసిస్ ఉగ్రవాది రిజ్వాన్‌అబ్దుల్ బసచేసిన ఇంట్లో తనిఖీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) హైదరాబాద్‌లో ఆదివారం నాడు సోదాలు చేబట్టింది. గత ఆగస్టు నెలలో ఢిల్లీలోని గ ంగా బక్ష్ ప్రాంతంలో ఐసిస్ మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది రిజ్వాన్ అబ్దుల్‌ను ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. ఈ ఉగ్రవాది పూణే మ్యాడుల్‌లో భాగంగా కొంతకాలం పూణేతో పాటు హైదరాబాద్‌లో నివాసం వుండడం విదితమే. భారత్‌లోని మరికొందరు ఐసిస్ ఉగ్రవాదులతో కలిసి భారత్‌లో పేలుళ్లకు కుట్రలు పన్నిన ట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. అరెస్టు సమయంలో ఇతని వద్ద తుపాకులతో పాటు తూటాలు. సెల్ ఫోన్లు, ఉగ్రవాద సాహిత్యం జప్తు చేశారు. రిజ్వాన్‌పై ఢిల్లీలో కే సు నమోదయ్యింది. రిజ్వాన్ అరెస్టయ్యాక అతను పూణేతో పాటు హైదరాబాద్‌లో కొంతకాలం వున్నట్లు తేలింది. దీంతో అప్పట్లోనే ఎన్ఐఎ అధికారులు హైదరాబాద్ లో సోదాలు చేయగా తాజాగా ఆదివారం నాడు మరోమారు తనిఖీలు చేబట్టారు. సైదాబాద్‌లోని శంఖేశ్వర్ గ్రీన్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో రిజ్వాన్ కొంత కాలం వున్నట్లు తేలడంతో అక్కడ ఎన్ఐఎ అధికారులు రిజ్వాన్‌ను వెంట తీసుకువచ్చి మరీ సోదాలు చేబట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా ఎలాంటి ఉద్రిక్తలు లేకుండా వుండేందుకు స్థానిక పోలీసులు ఎన్ఐఎ అధికారులకు సహకరించారు.

# రాష్ట్రంలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అగ్రి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు తెలంగాణ సర్కార్ చర్యలు చేపట్టింది. ఇందుకు గాను కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాల నిమిత్తం రాష్ట్ర వాటాగా వచ్చే నిధుల ను పూర్తి స్థాయిలో వినియోగించుకోనుంది. అదే విధంగా గత ప్రభుత్వం పూర్తిగా వినియోగించుకోని కేంద్ర పథకాలను ఇప్పుడు సంపూర్ణ స్థాయిలో అమలు చేయాలని నిర్ణయించింది. ప్రధానంగా కేంద్రం సౌజన్యంతో ఉద్యాన శాఖలో అమలువుతున్న పథకాలైన ఆర్‌కేవీవై, ఆయిల్ పామ్ ఏరియా ఎక్స్‌పెన్షన్ ప్రోగ్రామ్, నేషనల్ బాంబూ మిషన్, సబ్ మిషన్ ఆన్ ఆగ్రో ఫారెస్టీ లంటి పథకాలను ఇక నుండి పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి ప్రణాళికను సిద్ధం చేసే పనిలో అధికారులు ఉన్నారు. అలాగే నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ ద్వారా అమలవుతున్న హైటెక్ కమర్షియల్ హార్టికల్చర్ కోసం ఉత్పత్తి క్లస్టర్లు, హబ్‌లు, పంట కోత అనంతరం కోల్డ్ చైన్ మౌలిక సదుపాయల అభివృద్ధి, కొత్త సాంకేతికలను ప్రోత్స హించడం వంటి పనులు చేపట్టనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# అమృత్ టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తా

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి మాజీ మంత్రి కెటిఆర్ సవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** అమృత్ టెండర్లలో తప్పు జరగలేదని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సవాల్ విసిరారు. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి సవాల్‌ను స్వీకరిస్తానని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ సిట్టింగ్ జడ్జి గనుక తప్పులు ఏం జరగలేదని అంటే,తాను రాజకీయ సన్యాసం చేస్తాననానరు. హైకోర్టు సీజే దగ్గరికి రావడానికి మంత్రికి ఇబ్బంది ఉంటే డేట్,టైం ఫిక్స్ చేయండీ ఇద్దరం కలిసి కేంద్రంలో ఉండే సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ దగ్గరికి పోదామన్నారు. ఇప్పటికైనా టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# మాలలను పరిగణనలోకి తీసుకోని రాజకీయ పార్టీలు

## ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** మాలలను దేశంలోని రాజకీయ పార్టీలు లైట్‌గా తీసుకొంటున్నాయని కాంగ్రెస్ సీనియర్ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆవేదన చెందారు. ఆదివారం హైదరాబాద్ అబిడ్స్‌లో మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎస్సీలలో మాలలు 30 లక్షలు మాత్రమే ఉంటారని చేస్తున్న ప్రచారం తప్పని ఆయన అన్నారు. ఎస్సీ జనాభాలో మాదిగ ఉపకులాలు 80శాతం ఉంటారని మాదిగ పోరాట సమితి రాంగ్ ఇన్ఫర్మేషన్ పబ్లిక్‌లోకి తీసుకెళ్తుతుందని ఆయన తెలిపారు.

వర్గీకరణ విషయంలో పార్టీలో ఒత్తిడి ఉన్నా బయటకు వచ్చి గొంతు విప్పుతున్నామని, వర్గీకరణకు వ్యతిరేకంగా బయటికి రాకుంటే ఇబ్బంది అవుతుందని, ఉద్యమిస్తే కానీ మనం సక్సెస్ కాలేమని ఆయన ఉద్బోధించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని కులగణన చేయాలని కోరామని తెలిపారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా ఎవరో పోరాటం చేస్తారని మీరు ఇంట్లో కూర్చోవద్దని ఉద్యోగులు మిగితా ప్రజారాశులను ప్రోత్స హించి ఉద్యమాలకు సమాయత్తంచేయాలని ఆయన కోరారు ముఖ్యమంత్రిని సబ్‌కమిటీ వేయద్దని కోరామని కానీ పార్టీహైకమాండ్ ఢిల్లీ నుంచి ఆదేశించిందని సబ్‌కమిటీ వేశామని ఆయన తెలిపారు. ఏదైనా ఉంటే ఢిల్లీలో మాట్లాడుమని ముఖ్యమంత్రి చెప్పారని, అందుకనే నేను ఢిల్లీకి వెళ్లి పెద్దలతో ఈ విషయం గురించి మాట్లాడుతానని పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని నిజాలు వెలుగులోకి..

## బిజెపి ఎంపి ఈటల, ఆయన గన్‌మన్లు, ఇతర సిబ్బంది ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులకు ఆధారాలు?

## కాంగ్రెస్ నేతల 190 మంది ఫోన్లు కూడా ట్యాపింగ్

## ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను భారత్‌కు రప్పిస్తే మరిన్ని గోల్‌మాల్ వ్యవహారాలు రట్టయ్యే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని నిజాలు వెలుగు చూసినట్లు తెలిసింది. ఈ కేసులో నాటి పి సిసి అధ్యక్షుడు, ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రతిపక్ష నేతల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు తేలగా తాజాగా ఇందులో బిజెపి ప్రస్తుత ఎంపి ఈటెల రాజేందర్‌తో పాటు ఆయన గన్‌మెన్లు ఇతర సిబ్బంది ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసినట్లు నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. దీనిపై పశ్చిమ మండల పోలీసులకు కీలక ఆధారా లు లభించినట్లు తెలిసింది. కాగా ఈ కేసులో ఎ1గా వున్న ఎస్ఐబి మాజీ అధిపతి ప్రభాకర్ రావు. మీడియా అధినేత శ్రవణ్ రావులను అమెరికా నుంచి భారత్‌కు రప్పిస్తే మరిన్ని గోల్‌మాల్ వ్యవహారాలు రట్టయ్యే అవకాశం వుంది.

రాష్ట్ర పోలీసు శాఖలో దుమారం రేపి, రాజకీయంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరు నెలలు దాటిన తరువాత సరికొత్త విషయాలు వెలుగుచూడ సాగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు ఈ ఏడాది మార్చి నెల మొదటి వారంలో వెలుగు చూడడం తెలిసిందే. అంతకు రెండు నెలల ముందు అంటే జనవరి నెలలోనే ప్రభా కర్ రావు వైద్యం పేరిట అమెరికాకు వెళ్లిపోవడం విదితమే. ప్రభాకర్ రావు అమెరికాకు వెళ్లిపోయిన రెండు నెలల తరువాత అదికూడా యాధృచ్చికంగా ఫోన్ ట్యాపింగ్ ఉదంతం వెలుగు చూసింది. అప్పట్లో ఇక్కడ డిఎస్‌పిగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు ఇక్కడి కంప్యూటర్లను, హార్డ్ డిస్క్‌లను, ఇతర వస్తువులను ధ్వంసం చేయడం, కొన్నింటిని కాల్చి వేయడం చేయడంతో ఈ వ్యవహారం బయటకు వచ్చింది. ప్రణీత్‌రావు మరోచోటికి బదిలీ అయిన తరువాత వేరే అధికారి ఎస్ఐబికి వచ్చాక ఇక్కడ జరిగిన విధ్వంసంపై ఆరా తీయగా ఫోన్ ట్యాపింగ్ విషయం రట్టయ్యింది. అనంతరం దీనిపై ఎస్ఐబి అదనను ఎస్పీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పో లీసులు ఫోన్ ట్యాపింగ్‌పై కేసు నమోదు చేసి మొదట ప్రణీత్ రావును, ఆ తరువాత అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్నలు అనం తరం టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను అరెస్టు చేశారు. వీరిని కస్టడీలోకి తీసుకుని విచారించిన తరువాతే ఈ గోల్‌మాల్ వ్యవహారం మొత్తం నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు జరిగిందనేది రూఢీ అయ్యింది. ఇదే సమయంలో అప్పట్లో మీడియా అధిపతిగా ఒక ఛానల్‌కు బాస్‌గా వున్న శ్రవణ్ రావు పాత్ర కూడా వెల్లడయ్యింది. దీంతో వీరిద్దరిని నిందితులుగా చేర్చడంతో పాటు వారిని విచారించేందుకు యత్నించగా అప్పటికే వారు అమెరికాకు ఉడాయించినట్లు తేలడంతో మొదట లుకవుట్ నోటీసు జారీ చేశారు. దీనివల్ల ఎలాంటి ఉపయోగం లేక పోవడంతో నాంపల్లి కోర్టు నుంచి అరెస్టు వారంట్ పొంది, సిఐడి చేత ఇంటర్‌పోల్‌కు లేఖ రాయించి రెడ్ కార్ నర్ నోటీసు జారీకి అధికారిక ప్రక్రియ పూర్తయ్యింది. రెడ్ కార్నర్ నోటీసు జారీపై సిబిఐ నుంచి ఇంటర్ పోల్‌కు వారం రోజుల క్రితమే లేఖ వెళ్లగా దీనిపై ఇంటర్ పో ల్ నుంచి సిబిఐకి ఎలాంటి సమాచారం అందిందనే విషయం వెలుగు చూడలేదు. మరోవైపు జూన్ నెల మొదటి వారంలో భారత్‌కు వస్తానని ఒకసారి, చివరి వారంలో వస్తానని మరోసారి ప్రభాకర్ రావు పోలీసు శాఖకు సమాచారం అందించినా ఇవేవి నిజం కాలేదు. ప్రభాకర్ రావుతో పాటు శ్రవణ్ రావు సైతం భారత్‌కు వచ్చి విచార ణాధికారుల ఎదుట లొంగిపోనున్నారని వార్తలు వచ్చినా ఇది కూడా జరగలేదు. ఇదే సమయంలో అమెరికాలో వుండేందుకు ప్రభాకర్ రావుకు వున్న వీసా ముగియడం తో దానిని ఆయన కెనడా నుంచి పొడిగించుకున్నట్లు వార్తలు వచ్చాయి. దీనిని పోలీసులు ధృవీకరించడం లేదు. రెడ్ కార్నర్ నోటీసు విషయంలో ఇంటర్ పోల్ వేగం గా స్పందించిన పక్షంలో ప్రభాకర్ రావు, శ్రవణ రావులను అమెరికాకు వెళ్లి అరెస్టు చేసేందుకు పోలీసులు రెడీగా వున్నారు. ఈలోగా వారిద్దరు భారత్‌లోని ఏదైనా న గరంలో దిగితే వెంటనే అరెస్టు చేసేందుకు విమానాశ్రయ అధికారులు కూడా సిద్ధంగా వున్నారు. ఓవైపు అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి తాజాగా మరిన్ని విషయాలు వెలుగు చూసినట్లు తెలిసింది. ఇందులో ముఖ్యమైనది బిజెపి ఎంపి ఈటెల రాజేందర్, ఆయన గన్‌మెన్లు, పిఆర్‌ఓ, ఇతర సిబ్బంది ఫోన్లను నాటి ఎస్ఐబి డిఎస్‌పి ప్రణీత్ రావు ట్యాపింగ్ చేసినట్లు వెలుగు చూసిందని స మాచారం. అప్పటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు వీరి ఫోన్లను ప్రణీత్ రావు తన సిబ్బందితో కలిసి ట్యాపింగ్ చేసినట్లు తేలిందని సమాచారం. దీంతో పాటు అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వున్న 190 మంది ఫోన్లను ఎన్నికలకు 15 రోజుల ముందుగా ట్యాపింగ్ చేసినట్లు తేలిందని తెలిసింది. ఎన్నికల సమయంలో నాలు గు నెలల వ్యవధిలో 4500 మంది ఫోన్లను అప్పట్లో ఎస్ఐబి అధికారులు ట్యాపింగ్ చేసినట్లు నిర్ధారణ అయ్యిందని సమాచారం. కాగా ట్యాపింగ్ చేసిన ఫోన్లలోని స మాచారం 340 జిబి వరకు వుండవచ్చని, వీటిని ప్రణీత్‌రావు బృందం ధ్వంసం చేసినట్లు తాజాగా తేలింది. ధ్వంసం అయిన సమాచారాన్ని తిరిగి వుండేలా చూసేం దుకు ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాలని పోలీసులు నిర్ణయించారు.

# 'గిన్నెస్'లోకి చిరంజీవి

## అవార్డును ప్రదానం చేసిన బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్

## డాన్స్‌పై ఉన్న అమితాసక్తే గిన్నెస్ రికార్డు తీసుకొచ్చింది: చిరంజీవి

## అభినందించిన 2 రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** 156 చిత్రాలు.. 537 పాటలు... 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులకు విశేషంగా అలరించిన ప్రముఖ నటుడు చిరంజీవి గిన్నెస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు.ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు,బాలీవుడ్ నటుడు అమీర్‌ఖాన్ అవార్డును ఆదివారం సాయంత్రం ఓ ఫంక్షన్‌లో ఆయనకు ప్రధానం చేశారు. తన డాన్స్ ప్రస్థానాన్ని చిరంజీవి గుర్తు చేసుకున్నారు. ఒక్క ఫోన్ కాల్ చేసి ఆహ్వానించగానే మిత్రుడు అమిర్ ఖాన్ ఈ ఫంక్షన్‌కు వచ్చారు. గిన్నిస్ బుక్ రికార్డు నేను ఊహించనది, దానికి కారకులైన నా దర్శక,నిర్మాతలు,అభిమానులకు ధన్యవాదాలు. డ్యాన్స్‌పై ఉన్న ఆసక్తే నాకు ఈ అవార్డు అందించిందనిపిస్తోంది. అప్పట్లో నాకు నటనపై కంటే డ్యాన్స్‌పైనే ఇష్టం ఎక్కువ ఉండేది. రేడియోలో పాటలు వింటూ డ్యాన్స్ చేస్తూ అందరినీ అలరించేవాడిని, ఎన్‌సిసిలో చేరాక,భోజనం పూర్తయ్యాక ప్లేటును కొడుతూ స్టెప్పులేసేవాడిని అని తెలిపారు. తొలి సినిమా రోజుల్లో... సావిత్రి, నరసింహరాజు, రోజారమణి లాంటి వారు నన్ను ప్రోత్స హించేవారు. ఓసారి డ్యాన్స్ చేస్తుండగా కాలు జారి కిందపడిపోయాను. వా రంతా అయ్యో అంటుంటే నేను సమయస్ఫూర్తితో దాన్ని నాగిని డ్యాన్స్‌గా మార్చేశా.. ఎప్పుడూ రాని ప్రశంసలు దక్కాయి' అని పేర్కొన్నారు. అది చూసిన ఓ కో డైరెక్టర్, దర్శకుడు క్రాంతి కుమార్‌కు 'ప్రాణం ఖరీదు' సినిమా సమయంలో నా డ్యాన్స్ గురించి చెప్పారు. దీంతో ఆ చిత్రంలో నాకోసం ప్రత్యేకంగా డ్యూయెట్ క్రియేట్ చే శారు. పునాది రాళ్ల లోనూ డ్యాన్స్ విషయం లో నేను సెంట్రాఫ్ అట్రాక్షన్, ఆ స్కిల్ నాకు ఎంతగానో ఉపయో గపడింది. నా డాన్స్ కోసం ప్రేక్షకులు థియేటర్లకు వస్తున్నారంటూ అప్పటి దర్శక,నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్ లింగమూర్తి నన్ను రికమెండ్ చేసేవారు. నన్ను ఎంపిక చేసుకన్న దర్శక నిర్మాతలు,సంగీత దర్శకులు,కొరియోగ్రాఫర్లు నా సాంగ్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునేవారు అని తెలిపారు.పాటల సంఖ్య విషయంలో నిర్మాత అశ్వనీదత్‌తో నాకెప్పుడూ గొడవే... ఆరు పాటాలుండాల్సి ందే అనే వారు. అల్లు అరవింద్ కూడా అంతే... పాటలను బలవంతంగా పెట్టేవారు. కానీ, అవే నా విజయం లో కీలక పాత్ర పోషించాయి. బాల్యంలోని అలవాటు... ఈ అవార్డు తీసుకొచ్చినందుకు సంతోషంగా ఉంది అని అన్నారు.

అమీర్‌ఖాన్ మాట్లాడుతూ చిరంజీవికి నేను పెద్ద అభిమానిని, ఆయన నా సోదరుడిలాంటివారు. ఈ వేడుకకు రావాలని నన్ను పిలిచినప్పుడు... విజ్ఞప్తి చేయడమెందుకు ఆర్డర్ వేయండీ అని అన్నాను. ఈ ఈవెంట్‌లో నేను భాగమవడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి పాటను ఆస్వాదించి.డ్యాన్స్ చేస్తుంటారాయన. ప్రాణం పెట్టేస్తారు. అని కొనియాడారు. కార్యక్రమంలో చిరం జీవితో సినిమాలు రూపొందించిన దర్శకులు రాఘవేంద్రరావు, బి.గోపాల్, కోదండ రామిరెడ్డి, గుణశేఖర్, బాబీ, నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, సురేష్‌బాబు, జెమిని కిరణ్, మైత్రి రవిశంకర్, తమ్మారెడ్డి భరద్వాజ, కెఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు**

అవార్డు అందుకున్న ప్రముఖ సినీనటుడు కొణిదెల చిరంజీవికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. చిరంజీవికి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కడం తెలుగు వారు గర్వించదగ్గ విషయమని కొనియాడారు.

**తెలుగువారికి గర్వకారణం : చంద్రబాబు**

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న చిరంజీవికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమకు చిరంజీవి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ పురస్కారం ఆయనకు దక్కడం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు.

# పిల్లాడి ప్రాణంతో రిస్క్ అవసరమా?

## ఫేమస్ కోసం ఇలాంటి వెర్రిచేష్టలు చేయకండి : ఆర్‌టిసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** సోషల్ మీడియాలో పాపులర్ కావడం కోసం పిచ్చిపిచ్చి చేష్టలు చేస్తున్న ఓ మహిళపై ఆర్‌టిసి ఎండి స్పందించారు. వెర్రి చేష్టలు చేయవద్దని సూచించారు. ఓ మహిళ బావి గోడపై కూర్చుని చిన్న పిల్లాడితో ప్రమాదకరమైన విడియోను చిత్రీకరించింది. బావిగోడ అంచున కూర్చున ఓ మహిళ సుమారు రెండు మూడు సంవత్సరాలు కలిగిన పిల్లావాడిని బావిలోపలి వైపుకు ఉంచి బాలుడు చేతితో పట్టుకుని ఉంది. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలుడు బావిలో పడి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందని, ఎక్కడ తాను పడిపోతానో అంటూ భయపడుతూ గట్టిగా ఆ మహిళ కాలును పట్టుకుని కూర్చోవడంపై సోషల్ మీడియా అందరూ మండిపడుతున్నారు. ఈ వీడియోను ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తన ట్విట్ ఖాతాలో షేర్ చేశారు. ఇదెక్కడి పిచ్చి, సోషల్ మీడియాలో పాపులారిటీ కోసం ఇలా పిల్లాడి ప్రాణాలతో రిస్కులో పెట్టడం ఎంత వరకు సమజసం అంటూ ప్రశ్నించారు. ఏ మాత్రం తేడా వచ్చిన చిన్నారి ప్రాణాలకు ప్రమాదమనే సోయి లేదు, సోషల్ మీడియాకు బానిసలు కాకండి, ఫేమస్ కోసం ఇలాంటి వెర్రి చేష్టలు చేయవద్దని సూచించారు.

# జెన్కోలో 62 మందికి పదోన్నతులు

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కోలో పనిచేస్తున్న అకౌంట్స్ అధికారులకు పదోన్నతులు కల్పించింది. సంస్థలోని 62 మంది అధికారులకు ఈ పదోన్నతులు లభించాయి. కోర్టు కేసుల కారణంలో గత కొన్నేళ్లుగా జెన్కోలో పదోన్నతులు లేకుండా పోయాయి. ఎట్టకేలకు ప్రభుత్వం ఆయా సమస్యలను పరిష్కడంతో పదోన్నతులకు మార్గం సుగమమైంది.

# వర్షాలతో నేల రాలిన మొక్కజొన్న

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త :** తెలంగాణలో కురిసిన భారీ వర్షాలు రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. ఆదివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షాలకు చేతికొచ్చిన మొక్కజొన్న నేల కూలడంతో రైతులు లబోదిబో మంటున్నారు. పలుచోట్ల ఎండబెట్టిన కంకులు, ఆరబోసిన గింజలు తడిసిపోయాయి. ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి వ్యయ, ప్రయాసలకు ఒనర్చి మొక్కజొనన పంటను సాగు చేసిన రైతులకు ఈ వర్షాలు కన్నీళ్లను మిగిల్చాయి. వర్షాలు పడక ముందే పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు ఈ వర్షాలతో చేలన్నీ నేల రాలడంతో జీర్ణించుకోలేకపోతున్నారు. రాష్ట్రంలోని నిర్మల్ తదితర జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఈ ఖరీఫ్ సీజనులో రైతులు పండించిన మొక్కజొన్న పంట వర్షార్పణం అయింది. అంతకు ముందు ఆరంభ సమయంలో కత్తెర పురుగు తెగులు సోకడంతో కలత చెందిన రైతులు ఇప్పుడు, భారీ వర్షంతో పంటలను కాపాడుకోలే నష్టాలపాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మాంగళ్య షాపింగ్‌మాల్ 20వ స్టోర్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన సినీనటి కీర్తిసురేష్. చిత్రంలో మాల్ డైరెక్టర్లు పిఎస్ మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్

# ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లో మాంగళ్య షాపింగ్‌మాల్ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలోని ఆర్‌టిసి క్రాస్ రోడ్డులో మాంగళ్య షాపింగ్ మాల్‌లో 20వ స్టోర్‌ను సినినటీ కీర్తిసురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కీర్తిసురేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో అధునాతన కలెక్షన్‌లతో అతిపెద్ద షాపింగ్‌మాల్ అవతరించిందని, తాను ఈ స్టోర్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. పట్టు ఫ్యాన్సీ, కంచి ధర్మవరం, ఉప్పాడ పట్టు చీరలతో పాటు అధునాత కలెక్షన్స్‌తో కిడ్స్, ఎత్నిక్ వేర్, మెన్స్ అండ్ ఉమెన్స్ వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక వస్త్ర ప్రపంచం మాంగళ్య షాపింగ్ మాల్ అని పేర్కొన్నారు. షాపింగ్ మాల్ డైరక్టర్లు పిఎస్ మూర్తి, కాసం నమశ్శివాయ, కాసం మల్లిఖార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరి అరుణ్‌కుమార్‌లు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో గత 12 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటి వరకు 20 స్టోర్‌లను ప్రారంభించామన్నారు. మరో వారంలో హైదరాబాద్ నగరంలో నార్సింగ్, మణికొండలలో ప్రారంభించబోతున్నామన్నారు. త్వరలో కర్ణాటకలో కూడా మా స్టోర్‌ను విస్తరిస్తున్నట్లు తెలిపారు. మావస్త్రాలను ఎల్లప్పుడు ఆదరిస్తున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతులన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను అందించడానికి ప్రధాన కారణం మా సొంత మగ్గాలపై తయారు చేయడంతో పాటు వినియోగదారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తొడపనూరి అరుణ్‌కుమార్, కార్తీక్, విశాల్, వరణ్, ఫణి, సాయి పాల్గొన్నారు. అందాల తార సినీనటి కీర్తి సురేష్‌ను చూడటానికి ఉదయం నుంచి అభిమానులు, పరిసర ప్రాంత యువతీ, యుకులు బారులు తీరారు. కేరింతలతో షాపింగ్ మాల్ ప్రాంతం పండగ వాతావరణం కనిపించింది. ముందుగా కీర్తి సురేష్ అభిమానులను చూసి సందడి చేసింది.

# సిఎల్పీ భేటీకి హాజరైన అరికెపూడి గాంధీ, దానం, ప్రకాశ్‌గౌడ్, కడియం

## మర్యాదపూర్వకంగా సిఎంను కలవడానికి గాంధీ వచ్చారు: మంత్రి శ్రీధర్‌బాబు

## సిఎల్పీ సమావేశానికి సిఎం వస్తే కలవకూడదు కదా: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 22:** ఆదివారం సాయంత్రం ఓ ప్రైవేట్ హోటల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సిఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ(పిఏసీ చైర్మన్),దానం నాగేందర్,ప్రకాశ్‌గౌడ్,కడియం శ్రీహరి తదితరులు హాజరయ్యారు. వీరు సిఎల్పీ సమావేశానికి హాజరు కావడంపై రాజకీయ దుమారం రేగింది. సిఎల్పీ సమావేశానికి అరికెపూడి గాంధీ హాజరయ్యారు. ఇకనైనా ఫిరాయింపులపై బుకాయింపులు చాలిస్తారా? శాసనసభ వ్యవహారాల మంత్రి గారూ అంటూ శ్రీధర్‌బాబును ఉద్దేశించి హరీశ్‌రావు మొదట ట్వీట్ చేశారు. దానిపై సిఎల్పీ సమావేశం తర్వాత అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నేతలకు లేదని విమర్శించారు. అరికెపూడి గాంధీ నియోజకవర్గంలో సిఎం సమావేశం జరిగింది, మర్యాదపూర్వకంగా సిఎంను కలవడానికి గాంధీ వచ్చారు.సిద్దిపేటలో సిఎం సమావేశం జరిగితే హరీశ్‌రావు కలవలేదా? సిఎల్పీ సమావేశంలో అరికెపూడి గాంధీ ఉండటం మీరు చూశారా? అని మంత్రి శ్రీధర్‌బాబు మీడియాను ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిఎల్పీ సమావేశం తర్వాత మంత్రి శ్రీధర్‌బాబు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. కాంగ్రెస్ కండువా కప్పి దేవుడి కండువా అని బుకాయించారు. కడియం శ్రీహరి,అరెకపూడి గాంధీ సిఎల్పీ సమావేశానికి హాజరయ్యారు. సిఎల్పీ భేటీకి హాజరైతే మర్యాదపూర్వక కలయిక అంటున్నారు.


సిఎల్పీ భేటికి హాజరైతే అది మర్యాద కాదు, అమర్యాద అవుతుంది. మంత్రి శ్రీధర్‌బాబు చిన్న లాజిక్ మిస్ అయ్యారు. నియోజకవర్గంలో సిఎం కార్యక్రమం ఉంటే కలవచ్చు, కానీ,సిఎల్పీ సమావేశానికి వస్తే కలవకూడదు కదా, ఒక పార్టీ ఎమ్మెల్యే మరో పార్టీ ఎల్పీ భేటీకి ఎలా హాజరవుతారు? శ్రీధర్‌బాబు వైఖరి పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగినట్టుంది' అని హరీశ్‌రావు విమర్శించారు.

# సింగరేణి కార్మికులకు ఇచ్చింది బోనస్ కాదు.. అంతా బోగస్

## కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది

## సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులతో మాజీమంత్రి కెటిఆర్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు**




**22:** సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది దసరా బోనస్ కాదని, బోగస్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. కెసిఆర్ హయాంలో సింగరేణి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. కాంగ్రెస్ హయాంలో లాభాల్లో వాటా 20 శాతానికి మించలేదని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంత ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కార్మికుల కష్టాన్ని కాంగ్రెస్ దోచుకుంటుందని, పండుగ వేళ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పొట్ట కొడుతుందని ఆరోపించారు. ఒక్కో కార్మికుడికి రూ.1.80 లక్షల నష్టం కలిగే పరిస్థితి ఏర్పడిందని, నికర లాభం రూ.4,701 కోట్లలో కార్మికులకు 33శాతం వాటా ప్రకారం రూ.1551 కోట్లు కావాలని, ఈ మేరకు ప్రతి కార్మికుడికి రూ.3.70లక్షల లాభం రావాలని పేర్కొన్నారు. కానీ కేవలం రూ.796 కోట్లను మాత్రమే కార్మికులకు పంచుతున్నారని, రూ .1.90లక్షలు మాత్రమే బోనస్‌గా ప్రకటించడాన్ని ఎలా చూడాలి? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది దసరా బోనస్ కాదు... బోగస్, దీనిపై సిఎం నేరుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇస్తే మొత్తంగా లాభాలలో వాటా ఇవ్వాలని, లేకపోతే మేము ఇచ్చేది కేవలం 16.9శాతం మాత్రమే అని ఒప్పుకోవాలని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు.

కానీ 33శాతం అంటూ సింగరేణి కార్మికుల లాభాల వాటా పైన అసత్యాలు చెప్పవద్దని వ్యాఖ్యానించారు. సింగరేణి బెల్ట్ మొత్తం కాంగ్రెస్‌ను గెలిపించింది.వాళ్లకు మీరిచ్చే బహుమతి ఇదా? అని ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న బిజెపి సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తోందని, కాంగ్రెస్ దానికి సహకరిస్తోందని ఆరోపించారు.

సింగరేణి కార్మికులకు బిఆర్ఎస్ అండగా ఉంటుందని కెటిఆర్ భరోసా ఇచ్చారు. సింగరేణి ప్రైవేటీకరణ ప్రక్రియను అడ్డుకునేందుకు అందరూ ముందుకు రావాలని కోరారు. తాము అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే సింగరేణిలో రూ.1,060 కోట్ల లాభాలు తీసుకొచ్చామని చెప్పారు. 2014-15లో 102 కోట్లకు పైగా కార్మికులకు ఇచ్చాం, 2018-19లో రికార్డు స్థాయిలో లాభాలు వచ్చాయని, ఆ ఏడాది ఒక్కో కార్మికుడికి రూ.లక్ష ఇచ్చామని తెలిపారు తాము అధికారంలోకి వచ్చే నాటికి 2014లో రూ.17వేలు లాభాల వాటా ఉంటే, పదేళ్లలో లాభాలు పెంచి 2023లో తాము దిగిపోయేనాటికి రూ.1.70 లక్షలు వరకు ప్రతి కార్మికుడికి అందజేశామన్నారు.

# వెంకీ, అనిల్ సెట్స్‌లో బాలకృష్ణ సందడి



**విక్టరీ వెంకటేష్,** బ్లాక్‌బస్టర్ మెషిన్ అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌ల సెన్సేషనల్ కాంబినేషన్‌లో క్రేజీ ఎంటర్‌టైనర్ వెంకీ అనిల్03 పొల్లాచ్చిలో లెన్తీ, క్రూసియల్ షెడ్యూల్‌ను పూర్తయిన తర్వాత ప్రస్తుతం హైదబాద్‌లోని ఆర్ఎఫ్‌సిలో న్యూ షూటింగ్ షెడ్యూల్‌తో జరుగుతోంది. వెంకటేష్‌తో పాటు ప్రముఖులు నటీనటులు షూటింగ్‌లో పాల్గొంటున్నారు.

తాజాగా ఈ సెట్స్‌లోకి ప్రత్యేక అతిథి వచ్చారు. ఆర్ఎఫ్‌సిలో లేటెస్ట్ షెడ్యూల్‌లో నటసింహం నందమూరి బాలకృష్ణ, వెంకీ అనిల్ 3 సెట్స్‌లో సందడి చేశారు. ఈ ఆన్ లొకేషన్ స్టిల్స్‌లో బాలకృష్ణ, వెంకటేష్, అనిల్ రావిపూడిమధ్య సోదరభావం చూడటం డిలైట్‌ఫుల్‌గావుంది. బాలయ్యరాకతో టీం చాలా థ్రిల్ అయ్యింది. బాలకృష్ణ, వెంకటేష్ మంచి స్నేహితులు, అనిల్ రావిపూడి ఎన్‌బికె ఆల్ -టైమ్ హిట్ భగవంత్ కేసరిని రూపొందించారు. ఈ మూవీ సైమాలో ఉత్తమ చిత్రం అవార్డును గెలుచుకుంది. ఈ చిత్రంలో వెంకటేష్ భార్యగా ఐశ్వర్య రాజేష్ నటిస్తుండగా, మీనాక్షి చౌదరిఎక్స్ లవర్‌గా కనిపించనుంది. ఈ ట్రైయాం గిల్ క్రైమ్ డ్రామాని దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు. టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమా కోసం పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, సమీర్‌రెడ్డి సినిమాటోగ్రాఫర్. ఎస్‌ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ తమ్మిరాజు ఎడిటర్. ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ కో -రైటర్స్. వి. వెంకట్ యాక్షన్ డైరెక్టర్. వెంకీ అనిల్ 03ని 2025 సంక్రాంతి సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

నటీనటులు : వెంకటేష్, మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేష్, విటిగణేష్, మురళీధర్, పమ్మిసాయి, సాయిశ్రీనివాస్, ఆనంద్‌రాజ్, చైతన్య జొన్నల గడ్డ, మహేష్ బాలరాజు, ప్రదీప్ కాబ్రా, చిట్టి.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శ కత్వం : అనిల్ రావిపూడి, సమర్పణ : దిల్‌రాజు, బ్యానర్ : శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత : శిరీష్, సంగీతం : భీమ్స్ సిసిరో లియో డీవోపీ : సమీర్‌రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్ : ఎఎస్‌ప్రకాష్, ఎడిటర్ : తమ్మిరాజు, కో-రైటర్స్ : ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్ : వి. వెంకట్.

# రామ్‌గోపాల్ వర్మ 'శారీ' చిత్రం నుండి లిరికల్ సాంగ్ విడుదల



**విలక్షణ దర్శకుడు** రామ్ గోపాల్‌వర్మ డెన్ నుండి 'శారీ' అనే చిత్రం రాబోతోంది. పాన్ ఇండియా మూవీ తెలుగు, హిందీ, తమిళ, మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేయనున్నారు. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో 'శారీ' ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్ బ్యానర్ ప్రముఖ వ్యాపరవేత్త రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మించారు. సత్యయాదు, ఆరాధ్యదేవి హీరో హీరోయిన్లుగా పలు నిజ జీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' మూవీ రూపొందుతోంది.

రామ్‌గోపాల్ వర్మ ఎప్పటికప్పుడు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ జనాన్ని రంజింప చేస్తూ ఉంటారు. ఇక విషయానికొస్తే.. ఆర్జీవీ డెన్ నుంచి ఆర్వీ ప్రొడక్షన్ బ్యానర్‌లో రాబోతున్న 'శారీ' సినిమాతో రామ్ గోపాల్ వర్మ ఈసారి ఎఐలేటెస్ట్ టెక్నాలజీని మ్యూజిక్ డిపార్ట్మెంట్‌లో ప్రయోగించారు. అదెలా అంటే సంగీత ప్రపంచంలోనూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (కృత్తిమ మేధ) సప్త స్వరాలతో విన్యాసాలు చేస్తూ మ్యూజిక్ డైరెక్టర్స్ కాదు, పాటల రచయితలకు సింగర్స్‌కు సమానంగా సవాల్ చేస్తుంది. రామ్‌గోపాల్ వర్మ తాజా చిత్రం 'శారీ'తో భారతీయ చలనచిత్ర చరిత్రలో ఫస్ట్‌టైమ ఏఐతో రూపొందించే సంగీతంతో మ్యూజిక్ డిపార్ట్మెంట్స్‌కి కంటిమీద కునుకు లేకుండా చేయనున్నారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ప్రక్రియలతో శారీ చిత్రంలో 'ఐ వాంట్ లవ్' అనే గీతాన్ని వీడియో సాంగ్ విడుదల చేసిన సినిమా చరిత్రలో మరో అధ్యాయాన్ని రాసారు.

ఈ చిత్రంలో మొత్తం ఏఐ సంగీతంతో సాగుతున్నాం. 'శారీ'నే వందేళ్ల భారతీయ చలన చిత్ర చరిత్రలో ఏఐ మ్యూజిక్‌తో వస్తున్న పూర్తిస్థాయి, మొదటి చలన చిత్రమని గర్వంగా చెప్పొచ్చు. ఇకపై మనుషులు సర్వరపరిచే సంగీతాన్ని త్వరలోనే ఏఐ సర్వనాశనం చేయబోతుంది. ఇక భవిష్యత్‌లో మ్యూజిక్‌కి సంబంధించిన టెక్నీషన్స్ అంటూ మ్యూజిక్ డైరెక్టర్స్, పాటలు రాసేవాళ్ళు, పాటలు పాడేవాళ్లు అందరు చరిత్రలో మిగిలిపోతారు. రూపాయి ఖర్చు లేకుండా ఏఐ యాప్స్ ద్వారా సంగీతాన్ని సమకూర్చడంతో పాటు రూపొందించడం, వాటిని కావల్సిన తీరులో మలచుకోవడం ద్వారా మనకు ఇష్టమైన ట్యూన్‌లో, ఇష్టమైన వాయిస్‌లో క్షణాల్లో కావాల్సిన విధంగా పాటల్ని ఏఐ ఇస్తుంది. అంతే కాదు, ఈ యాప్ ద్వారా సంగీతంలో మనదైన ప్రత్యేక గుర్తింపునిస్తుంది అన్నారు.



రాశీ సింగ్

# 'రాబిన్‌హుడ్' ఆస్ట్రేలియా షెడ్యూల్ ప్రారంభం



**హీరో నితిన్** అప్ కమింగ్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్' షూటింగ్ షెడ్యూల్ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రారంభమైంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. లీడ్ పెయిర్‌తో డ్యూయెట్ సాంగ్ షూట్‌ని టీమ్ ప్రారంభించింది.

కృష్ణకాంత్ లిరిక్స్‌తో జివి ప్రకాష్ ఆకట్టుకునే పాటను కంపోజ్ చేశారు. నితిన్, శ్రీలీల డాజ్లింగ్ కెమిస్ట్రీ హైలెట్‌గా వుండబోతోంది. మెల్‌బోర్న్‌లో అద్భుతమైన ప్రదేశాలలో షూట్ చేస్తున్న ఈ పాటకు శేఖర్‌మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. సాంగ్‌తో పాటు బ్రహ్మాజీ, వెన్నెలకిషోర్‌తో సహా ప్రధాన నటీనటులతో కూడిన ముఖ్యమైన టాకీ పార్ట్‌ని చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో నట కిరిటీ రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. అత్యున్నత స్థాయి నిర్మాణ, సాంకేతిక విలువలతో నిర్మాతలు నవీన్‌యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ సాయిశ్రీరామ్, ఎడిటింగ్ కోటి, ఆర్ట్‌డైరెక్టర్ రామ్‌కుమార్. రాబిన్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది. నటీనటులు : నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెలకిషోర్, బ్రహ్మాజీ తదితరులు.

సాంకేతిక సిబ్బంది : రచన, దర్శకత్వం : వెంకీ కుడుముల, బ్యానర్ : మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు : నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సిఇఓ : చెర్రీ, సంగీతం : జివి ప్రకాష్‌కుమార్, ఎడిటర్ : కోటి, ఆర్ట్ డైరెక్టర్ : రామ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : హరి తుమ్మల, ఫైట్స్ : రామ్-లక్ష్మణ్, రవివర్మ, విక్రమ్‌మోర్, పీఆర్వో : వంశీ-శేఖర్, మార్కెటింగ్ : ఫస్ట్ షో.

# 'సలార్-2' నుంచి క్రేజీ అప్‌డేట్



**పాన్ ఇండియా స్టార్** ప్రభాస్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సలార్' బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో సలార్-2 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఐతే, తాజాగా ఈ సినిమాకి సంబంధించిన మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ భారీ సెట్ వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సీక్వెన్స్‌లో ప్రభాస్ మిగిలిన ప్రధాన పాత్రలపై భారీ యాక్షన్ సీన్స్‌ను షూట్ చేస్తారట. ఈ సీన్స్‌లోని యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్‌గా ఉంటాయట. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో ప్రభాస్ గెటప్ అండ్ సెటప్ చాలా థ్రిల్లింగ్‌గా ఉంటుందని తెలుస్తోంది.

అన్నట్టు ఈ సీక్వెల్‌లో నటిస్తున్న శృతిహాసన్, జగపతిబాబు, బాబీ సింహా, పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రియారెడ్డి కూడా ఈ యాక్షన్ ఎపిసోడ్స్‌తో తిరిగి సెట్స్‌పైకి రానున్నారు. కాగా, ఈ పార్ట్ 2 సినిమాకు 'శౌర్వంగ పర్వం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కాగా ఆ మధ్య 'సలార్2' సినిమా నిర్మాత విజయ కిరగం దూర్ కూడా మాట్లాడుతూ, ఈ సినిమా పార్ట్-2 ని త్వరగా పూర్తి చేసి, 2025లో రిలీజ్ చేస్తామన్నారు. కానీ పార్ట్ -2 సినిమా గేమ్ ఆఫ్‌థ్రోన్స్‌లా ఉండనుందని ఆయన తెలిపారు. మొత్తానికి సలార్-2తో ప్రభాస్ ఇంకెన్ని రికార్డు క్రియేట్ చేస్తాడో చూడాలి.

# మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక



**పుష్పలో** శ్రీవల్లిని, గీతగోవిందంలో గీతను అంత తేలిగ్గా మర్చిపోగలరా? అలాగే ఇప్పుడు మిలన్ ఫ్యాషన్ వీక్ 2024లో రష్మిక మందన లుక్స్‌ను మరిచ్చిపోవడం కూడా కుదరదు. ఇదుగో అందుకు ఎగ్జాంపుల్ ఈ కొత్త ట్రెండీ లుక్. కావాలంటే మీరే చూడండి. రష్మికను ఇలా కొత్తగా ట్రెండీగా చూడడం ఇదే మొదటిసారి కాకపోవచ్చు. కానీ ఈ సారి తనలో రెబలిజం హద్దు మీరింది. పాశ్చాత్యధోరణి పరాకాష్టలో కనిపిస్తోంది. అయితే దీనికి కారణం లేకపోలేదు. అది డిజైన్ చేసింది పాశ్చాత్య డిజైనర్ కాబట్టి.. అందుకు సంబంధించి మూలాలు ఈ డిజైనర్ డ్రెస్‌లో ఉన్నాయి. రష్మిక మందన్న మిలన్‌లో ప్రజలకు మత్తెక్కిస్తోంది. అక్కడ ఫ్యాషన్ ఈవెంట్లలో ఈ భామ చాలా సరదాగా గడుపుతోంది. శనివారం మిలన్ ఫ్యాషన్ వీక్ ఆఫ్టర్ పార్టీకి రష్మిక హాజరయ్యారు. ఈ సందర్భంగా రష్మిక ధరించిన స్పెషల్ డ్రెస్ ఈవెంట్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంతకీ దీనిని డిజైన్ చేసింది ఎవరు? అంటే రష్మికతో పాటు ఫోటోల్లో కనిపించిన ఇటాలియన్ ఫ్యాషన్ డిజైనర్ డోనాటెల్లా వెర్సాస్. వెర్సాస్ ప్రస్తుత చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ అయిన డోనాటెల్లా. రష్మిక సహా ప్రపంచం నలుమూలల నుంచి ప్రముఖులు ఈ ఆఫ్టర్ పార్టీలో ఎల్గొనగా.. స్పాట్‌లో రష్మిక అద్భుతమైన ఐవరీ బ్లేజర్ డ్రెస్, గ్లామ్ మేకప్‌లో కనిపించింది డోనాటెల్లా తన ప్రక్కనే ఉండి నవ్వుతూ ఫోజులిచ్చింది.

# 'వేట్టైయాన్ - ది హంటర్'

## సినిమా పెద్ద హిట్ అవుతుంది : రజనీకాంత్

**సూపర్ స్టార్** రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వెట్టైయాన్ - ది హంటర్' దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. కె.ఇ జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కర్ ఈ సినిమాను నిర్మించారు. శుక్రవారం ఈ సినిమా ఆడియో వేడుక చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో..



సూపర్ స్టార్ రజనీకాంత్ మాట్లాడుతూ, 'వెట్టైయాన్ - ది హంటర్' సినిమా లైకా ప్రొడక్షన్స్ సంస్థకి, మంజు వారియర్, రానా దగ్గుబాటి సహా ఇతర నటీనటులకు, సినిమాకు వర్క్ చేసిన టెక్నీషియన్స్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అందరికీ ధన్యవాదాలు. సాధారణంగా సినిమా హిట్ తర్వాత ఫ్లాప్ ఇస్తే హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లో ఓ టెన్షన్ ఉంటుంది. నెక్స్ట్ ఎలాగైనా హిట్ మూవీ ఇవ్వాలని అనుకుంటారు. హిట్ తర్వాత హిట్‌మూవీ ఇవ్వాలనే టెన్షన్ అందరికీ ఉంటుంది. సాధారణంగా హిట్ కావాలంటే ఓ మ్యాజిక్ జరగాలి. అలా కుదరాలి. జైలర్ మూవీ తర్వాత నేను కథలు విని, కొన్నాళ్లకు కథలు పెద్దగా వినడం మానేశాను ఆ సమయంలో సౌందర్య, డైరెక్టర్ జ్ఞానవేల్‌ను కలిసింది. అప్పటికే నేను జైభీమ్ సినిమా చూసి ఉన్నాను. సాధారణంగా నేను మంచి సినిమా చూసినప్పుడు ఆ డైరక్టర్‌కి ఫోన్ చేసి మాట్లాడటం అలవాటు. కానీ ఎందుకో మాట్లాడలేదు. ఆ సమయంలో సౌందర్య నా దగ్గరకు వచ్చి జ్ఞానవేల్ దగ్గర మంచి లైన్ ఉందని, వినమని నాతో చెప్పింది. జ్ఞానవేల్‌తో ఫోన్లో మాట్లాడి కలిశాను. మీరు సందేశాత్మక సినిమాలు తీస్తుంటారు. కానీ నాతో కమర్షియల్ సినిమా తీయాలి. మీ స్టైల్ వేరు, నా స్టైల్ వేరు అని చెప్పాను. తర్వాత తను చెప్పిన కథన విన్న నాకు నచ్చింది. దాన్ని డెవలప్ చేయమని చెప్పాను. జ్ఞానవేల్ చాలా మంచి వ్యక్తి ఈ సినిమా హిట్ కావాలని కోరుకుంటానని అన్నారు.

అమితా బచ్చన్ మాట్లాడుతూ, రజనీకాంత్ చాలా సంవత్సరాలుగా మంచి పరిచయం ఉంది. రజనీకాంత్ పాత్ర గురించి, నా పాత్ర గురించి తెలిసిన తర్వాత నేను జ్ఞానవేల్ నేరేషన్ నచ్చి సినిమా చేయడానికి ఒప్పుకున్నాను. రజనీకాంత్‌తో యాక్ట్ చేయడం గొప్పగా, గర్వంగా భావిస్తున్నాను. తను మంచి గిఫ్ట్, హ్యూమన్‌బీయింగ్. సింపిల్‌గా కనిపిస్తారు. అక్టోబర్ 10న వెట్టైయాన్ రిలీజ్ అవుతుంది. సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

డైరెక్టర్ కె.ఇ. జ్ఞానవేల్ మాట్లాడుతూ, జై భీమ్ మూవీ హిట్ తర్వాత నాకు ఇలాంటి గొప్ప అవకాశం వస్తుందనుకోలేదు. జై భీమ్ హిట్ తర్వాత మంచి సినిమాలు అప్రిషియేట్ చేసే రజనీకాంత్ నుంచి నాకు ఫోన్ వస్తుందనుకున్నాను. కానీ వారం దాటినా రాలేదు. రెండో వారంలో సౌందర్య రజనీ కాంత్ నాకు ఫోన్ చేసిన అభినందించారు. అదే సమయంలో నాన్నగారికి మీ దగ్గర నుంచి మంచి లైన్ ఉంటే చెప్పమని అన్నారు. నేను నమ్మలేదు. నాదగ్గర రెండు లైన్స్ ఉన్నాయి. అందులో ఒకటి ఇన్‌టెన్స్ ఉన్న లైన్, మరొకటి కామెడీ టచ్‌తో సాగే కాన్సెప్ట్. ముందుగా సౌందర్యకి ఇన్‌టెన్స్ ఉన్న లైన్‌తో ఉన్న వెట్టైయాన్ వినిపించాను. ఆమెకు ఈ లైన్ నచ్చింది. తర్వాత రజనీకాంత్‌తో మాట్లాడాను. ఆయన సన్నివేశాలు రాసే సమయంలో ఆయన మాత్రమే చేయగలడు అనే మాస్ సన్నివేశాలు కుదిరాయి. కథ రాసుకునే సమయంలోన అమితాబ్, ఫహాద్‌ఫాజిల్. రానా ఇలా ఊహించుకుని రాసుకున్నాను. సుభాస్కరన్‌గారు కథవినగానే నీకెలా కావాలో సినిమాను అలా చేయండి అన్నారు. ఆయన చెప్పినట్లుగానే తమిళ్ కుమరన్‌గారు నాకు సపోర్ట్‌ను అందించారు. అభిమానులు సినిమాను ఊహించుకున్నదానికంటే ఎక్కువగానే వేట్టైయాన్ సినిమా ఉంటుందన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ మాట్లాడుతూ,. వెట్టైయాన్ సినిమా చేసిన రజనీగారికి, లైకాప్రొడక్షన్‌కి ముందుగా ధన్యవాదాలు. జ్ఞానవేల్‌తో సినిమా అనగా నాకు సెట్ అవుతాడా అని ఆలోచించాను. కానీ తనను కలిసిన తర్వాత నాకు కొత్తగా అనిపించింది. నేను రజనీకాంత్ ఫాన్‌ని. ప్రతీసారి ఆయనతో వర్క్ చేసేటప్పుడు గూజ్‌బమ్స్ వస్తాయి. నాకు సపోర్ట్ చేసిన టీమ్‌కు, మేకర్స్‌కు ధన్యవాదాలని అన్నారు. మంజు వారియర్ మాట్లాడుతూ, తమిళంలో నేను అసురన్, తునివు అనే సినిమాలు మాత్రమే చేశాను. ఇప్పుడు వెట్టెయాన్ నా మూడో సినిమా. ఆఫ్‌స్క్రీన్ ఆయనెంతో ఇన్స్పిరేషన్. సపోర్ట్ చేసిన ఎంటర్ టీమ్‌కు థాంక్స్ అన్నారు. లైకా ప్రొడక్షన్ హెడ్ మాట్లాడుతూ. లైకా ప్రొడక్షన్ జర్నీ 10 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సుభాస్కరన్‌కి అభినందనలు అని అన్నారు.

# 'శ్వాగ్' నుంచి సాంగ్ రిలీజ్



**కింగ్** ఆఫ్ కంటెంట్ శ్రీ విష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలే రియస్ ఎంటర్ టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీవిష్ణును డిఫరెంట్ క్యారెక్టర్స్‌లో ప్రజెంట్ చేసిన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వివేక్‌సాగర్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ సింగరో సింగ, సెకండ్ సింగిల్ - గువ్వగూటి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ శ్వాగ్ థర్డ్ సింగిల్ 'ఇంగ్లాండు రాణి'ని రిలీజ్ చేశారు. వివేక్‌సాగర్ క్యాచిగా స్కోర్ చేసిన సాంగ్‌లో అనుభూతిగా రీతు వర్మ క్యారెక్టర్‌ని చాలా ఇంట్రస్టింగా ప్రజెంట్ చేశారు. స్వరూప గోలి లిరిక్స్ ఆకట్టుకున్నాయి. కైలాష్ ఖేర్ తన ఎనర్జిటిక్ వోకల్స్‌తో కట్టిపడేశారు. ఈ సాంగ్ ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రంలో మీరా జాస్మిన్, సునీల్, దక్షనాగార్కర్, శరణ్య ప్రదీప్ ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. వేదరామన్ శంకరన్ సినిమాటోగ్రాఫర్ కాగా, జిఎం శేఖర్ ఆర్ట్‌డైరెక్టర్ నందుమాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు. శ్వాగ్ అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. నటీనటులు : శ్రీ విష్ణు, రీతూవర్మ, మీరా జాస్మిన్, దక్షనాగర్కర్, శరణ్యప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోపరాజు రమణ.

సాంకేతిక సిబ్బంది : నిర్మాత : టి.జి. విశ్వప్రసాద్, రచన, అండ్ దర్శకత్వం : హసిత్ గోలి, సహ నిర్మాత : వివేక్ కూచిబొట్ల, క్రియేటివ్ ప్రొడ్యూసర్ : కృతిప్రసాద్, సినిమాటోగ్రాఫర్ : వేదరామన్ శంకరన్, సంగీతం : వివేక్‌సాగర్, కొరియోగ్రఫీ : శిరీష్‌కుమార్, స్టంట్స్ : నందుమాస్టర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : అనురాగవీర, లిరిక్స్ : భువనచంద్ర, రామజోగయ్య శాస్త్రి, జొన్న విత్తుల, నిఖిలేష్ సుంకోజీ, స్వరూప్ గోలి, కో -డైరెక్టర్ : వెంకీసురేందర్ (సూర్య), విఎఫ్ఎక్స్ : డిఐ దక్కన్ డ్రీమ్స్.

# అక్కడ నేటికీ స్వయంవరం



**మ్యాట్రిమోనీల్లో వధూవరులను వెతుక్కునే ఈ కాలంలోనూ అలనాటి స్వయంవర సంప్రదాయం గుజరాత్‌లో నేటికీ వాడుకలో ఉంది.** దీని కోసం ఏటా ఒకసారి అందంగా అలంకరించుకున్న అమ్మాయిలంతా ఓ మైదానానికి చేరుకుంటారు. అప్పటికే ఆకర్షణీయంగా తయారుచేసిన గొడుగులతో యువకులంతా వారికోసం ఎదురుచూస్తుంటారు. ఆట, పాటలతో తమ నైపుణ్యాలను ప్రదర్శించి యువతులను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. వీరిలో తమకు నచ్చిన వ్యక్తులను యువతులు ఎంచుకొని భాగస్వామిని చేసుకుంటారు.

చేప ప్రతిబింబాన్ని నీటిలో చూస్తూ బాణాన్ని ఎక్కు పెట్టి స్వయంవరంలో అర్జునుడు ద్రౌపదిని దక్కించుకున్నాడని పురాణాలు చెబుతాయి. మహాభారత ఘట్టంలోని ఈ సంప్రదాయాన్ని సురేంద్రనగర్ జిల్లాలోని తార్నేతర్ గ్రామంలో ఉన్న ప్రసిద్ధ త్రినేత్రేశ్వర్ మహాదేవ్ ఆలయ మైదానంలో ఏటా నిర్వహిస్తారు. దీంతోపాటు ద్రౌపది పుట్టిల్లుగా భావించే ఈ గ్రామంలో దాదాపు రెండున్నర శతాబ్దాల క్రితం నుంచి ఈ 'స్వయంవరం' ప్రారంభమైంది. 'తార్నేతర్ మేళా'గా పిలిచే ఈ వేడుక ఏటా భాద్రపదమాసంలో మూడు రోజులపాటు జరుగుతుంది. ఈ స్వయంవరంలో పాల్గొనాలనుకునే యువతులంతా అద్దాలు అద్దిన రంగురంగుల దారాలతో ఎంబ్రాయిడరీతో నిండిన ఎరుపువర్ణం గాగ్రా లేదా స్కర్టు ధరించి వస్తారు. అలాగే భాగస్వామి కోసం వచ్చే యువకులు రంగురంగుల ధోతీ, దానిపై ఎంబ్రాయిడరీ చేసిన కోటు, తలపై టోపీ, పూసలతో ఆకర్షణీయంగా అలంకరించిన గొడుగులతో హాజరవుతారు.



అంతేకాదు, నృత్యం, గానం, క్రీడలు వంటివాటితో తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తారు. వీటన్నింటినీ పరిశీలించి మరీ తాము మెచ్చిన వ్యక్తిని వరుడిగా అమ్మాయిలు ఎంచుకోవడం విశేషమే కదూ. ఈ రోజు నుంచి 9వ తేదీ వరకూ జరగనున్న ఈ జాతరను చూడటానికి ప్రత్యేకంగా దేశవిదేశాల నుంచి పర్యటకులు తరలి రావడం విశేషం.

# నెమళ్ల ఫొటోతో అంతర్జాతీయ అవార్డు

**నచ్చిన ప్రదేశాల్ని కెమెరాలో బంధించడం మనలో చాలామందికి అలవాటు! అయితే కొంతమంది దీన్నో అభిరుచిలా ఎంచుకుంటారు. తొమ్మిదేళ్ల శ్రేయోవి మెహ్‌తా ఇదేకోవకు చెందుతుంది. వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీని తన హాబీగా ఎంచుకున్న ఆమె. వన్యప్రాణులు ఎక్కడ కనపించినా తనకెమెరాతో క్లిక్‌మనిపిస్తుంటుంది. అలా ఆమె తీసిన ఓ అందమైన ఫొటో ఆమెకు తాజాగా 'వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు తెచ్చిపెట్టింది. ఇటీవలే నిర్వహించిన 'వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ కంటెస్ట్'లో రన్నరప్‌గా నిలిచి ఈ అవార్డు సొంతం చేసుకున్న శ్రేయావి.. ఈ ఘనత** సాధించిన అతి పిన్న భారతీయురాలిగా చరిత్రకెక్కింది.

హరియాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన తిమ్మిదేళ్ల శ్రేయోవి.. అక్కడి శివ్‌నాడార్ స్కూల్లో ఐదో తరగతి చదువుతోంది. ఆమెకు ఫొటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. మూగజీవాలు, వన్యప్రాణులన్నా మక్కువ చూపుతుంది. తన తల్లిదండ్రుల స్ఫూర్తి, ప్రోత్సాహంతో రెండేళ్ల వయసులోనే వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీపై మక్కువ పెంచుకుందామె. ఆమె తండ్రి శివాంగ్ మెహ్‌తా-ప్రముఖ ఫొటోగ్రఫీ ఆర్టిస్ట్. తల్లి కహానీ మెహ్‌తా- నేచర్ వాండెరర్స్ అనే వైల్డ్‌లైఫ్ డిస్టినేషన్ మేనేజ్‌మెంట్ సంస్థ సహవ్యవస్థాపకురాలు.

**నెమళ్ల అందాన్ని క్లిక్‌మనిపించి!** ఇలా చిన్న వయసు నుంచే ఫొటోగ్రఫీని తన అభిరుచిగా మార్చుకున్న శ్రేయోవి. ఇందులో క్రమంగా తన నైపుణ్యాల్ని మెరుగుపరచుకుంది. తరచూ తన తల్లిదండ్రులతో కలిసి జూపార్కులు, వన్యప్రాణి సంరోణ కేంద్రాల్ని సందర్శిస్తుంది. అక్కడి వన్య ప్రాణుల్ని, ప్రకృతి అందాల్ని కెమెరాలో బంధిస్తుంటుంది. ఇక ఈ ఫొటోల్ని ఇన్‌స్టాలోనూ పోస్ట్ చేస్తుంటుందీ యంగ్ ఫొటోగ్రాఫర్. అలా మొన్నామధ్య తన తల్లిదండ్రులతో కలిసి రాజస్థాన్ భరత్‌పూర్‌లో పార్కును సందర్శించడానికి వెళ్లింది శ్రేయోవి. ఓ రోజు ఉదయం పూట పార్కులో జాగింగ్ చేస్తున్న ఆమెకు రెండు ఆడనెమళ్లు కనిపించాయి. తెలతెలవారుతున్న ఆ సమయంలో గుబురుగా ఉన్న చెట్ల మధ్యన ఒకదానికొకటి వ్యతిరేక దిశలో నిల్చున్న ఈ నెమళ్ల ద్వయాన్ని చూడగానే ఆమెకు ముచ్చటేసింది. వెంటనే ఈ సీన్‌ని తన కెమెరాలో బంధించిదామె. ఈ అందమైన ఫొటోను ఇన్ ది స్పాట్‌లైట్ పేరుతో ఈ ఏడాది నిర్వహించిన వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ కంటెస్ట్‌కి పంపించింది శ్రేయోవి. 117 దేశాల నుంచి సుమారు 60 వేల మంది ఈ పోటీలో పాల్గొనగా.. '10 ఇయర్స్ అండ్ అండర్' కేటగిరీలో వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ది ఇయర్-2024 రన్నరప్‌గా అవార్డు గెలుచుకుందామె. లండన్‌లోని న్యాచురల్ హిస్టరీ మ్యూజియం ఏటా నిర్వహించే ఈ పోటీని వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీలో ఆస్కార్‌గా పరిగణిస్తారు. ఇందులో రన్నరప్‌గా నిలిచిన శ్రేయోవి.. ఈ ఘనత సాధించిన అతి పిన్న భారతీయురాలిగా కీర్తి గడించింది. అక్టోబరు 8న న్యాచురల్ హిస్టరీ మ్యూజియంలో ఏర్పాటుచేసే అవార్డుల ప్రదానోత్సవంలో భాగంగా ఈ అవార్డుతో పాటు మెడల్ వచ్చింది.



**'పులి'కీ ఆ గుర్తింపు తెస్తా!....** అయితే వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందంటోంది శ్రేయోవి. తన ఫొటోగ్రఫీ మెలకువలతో మన జాతీయ పక్షికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడం గర్వంగా ఫీలవుతున్నా నంటోం దామె. నేను ఈ అవార్డుకు ఎంపికయ్యానన్న విషయం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. నా ఫొటోగ్రఫీ మెలకువలతో అంతర్జాతీయ వేదికపై మన జాతీయ పక్షికి గుర్తింపు తీసుకురావడం సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ స్ఫూర్తిని ఇలాగే కొనసాగిస్తూ.. త్వరలోనే మన జాతీయ జంతువు 'పులి'కీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొస్తా. మా అమ్మానాన్నలకు ముందుగా థ్యాంక్స్ చెప్పాలి. ఎందుకంటే వాళ్ల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపిస్తోంది. తల్లిదండ్రులందరూ ఇలా తమ కూతుళ్లను ప్రోత్సహిస్తే వాళ్లు తమ కలల్ని నెరవేర్చుకోగలుగుతారు. అదే వాళ్లు తమ పిల్లలకిచ్చే అత్యుత్తమమైన బహుమతి. నా ఫొటోగ్రఫీ జర్నీ ఇప్పుడే మొదలైంది. ఇంకా ఇందులో నేను నేర్చుకోవాల్సింది. సాధించాల్సింది ఎంతో ఉంది. అంటోన్న శ్రేయోవి చదువులోనూ టాపరే!



## మసాలాదినుసుల్లో 70 శాతం మన దగ్గరే..

మనదేశాన్ని సుగంధద్రవ్యాలకు రాజధాని అంటారు. లవంగాలు, జాపత్రి, యాలకులు, జాజికాయ, షాజీరా.. ఇలా ఎన్నిటికో మనదేశం ప్రసిద్ధం. ప్రపంచ వ్యాప్తంగా ఖర్చయ్యే మసాలాదినుసుల్లో 70 శాతం మన దగ్గరే ఉత్పత్తి అవుతున్నాయి. ముఖ్యంగా మసాలా దినుసులకు రారాజైన మిరియాలు మన దేశంలో కర్నాటక, కేరళ తదితర ప్రాంతాల్లో విస్తారంగా పండుతున్నాయి.



## వారు ఇంట్లో ఒంటరిగా ఉంటున్నారా?

**కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులిద్దరూ పిల్లలను వదిలి బయటకు వెళ్లాల్సి వస్తుంటుంది. ఇలాంటప్పుడు పిల్లలు కొన్ని సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈక్రమంలో ముందుగానే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.**

అందులో పోస్ట్ చేయద్దు.. కొంతమంది తాము చేసే ప్రతి పనిని ఇతరులకు తెలియజేయాలనే ఆత్రుతతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటారు. ఒక్కోసారి ఇవే ప్రమాదకరంగా మారుతుంటాయి. ఇదే విషయాన్ని మీ పిల్లలకు తెలియజేయండి. మీరు మీ పిల్లలను ఇంట్లో వదిలి వెళ్లినప్పుడు వారు ఒంటరిగా ఉన్నారని తెలియజేసే విధంగా ఎలాంటి పోస్టులు పెట్టద్దని చెప్పండి. ఇలాంటిపోస్టులు పెట్టడం వల్ల కలిగే ప్రమాదాన్ని ఉదాహరణ రూపంలో వివరించండి.

వారొస్తే డోర్ తీయద్దు.. సాధారణంగా పిల్లలను అపరిచితులకు దూరంగా ఉంచుతుంటాం. అలాగే వారు ఏది ఇచ్చినా తీసుకోవద్దని చెబుతుంటాం. ఇదే పద్ధతిని మీరు ఇంట్లో లేని సమయంలోనూ పాటించమని చెప్పాలి. అలాంటి వారెవరైనా వస్తే డోర్ తీయద్దని చెప్పాలి. దీనికోసం మీ ఇంటి చుట్టూ సెక్యూరిటీ కెమెరాలను పెట్టండి. ఇలా చేయడం వల్ల ఎవరు డోర్ బెల్ కొట్టారో ఆరు సులభంగా తెలుసుకోవచ్చు. అలాగే మీరు ఎక్కడున్నా సరే మధ్యమధ్యలో ఈ కెమెరాల మధ్య వాళ్లు ఎలా ఉన్నారో చెక్ చేయడం మర్చిపోవద్దు.

అత్యవసర నంబర్లు చెప్పండి... అత్యవసర పరిస్థితుల్లో ఎవరికి ఫోన్ చేయాలో ముందుగానే చెప్పండి. వాటిని ఎమర్జెన్సీ నంబర్లుగా వారి ఫోన్లో సేవ్ చేయండి. మీ సన్నిహితులు, ఇంటి పక్కన ఉన్నవారి నంబర్లను కూడా వారికి చెప్పండి. ఎమర్జెన్సీ లైట్లకు ఎప్పుడూ ఛార్జింగ్ ఉండేలా చూసు కోవాలి. దానిని ఎలా ఉపయోగించాలో పిల్లలకు చెప్పండి. ఎప్పుడైనా కరెంట్ లేనప్పుడు ఇది బాగా ఉపయోగపడుతుంది.



కొంచెం పెద్దవారైతే ఇంటర్నెట్‌ని ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అలాంటి వారికి ఇంటర్నెట్ వాడకానికి సంబంధించిన జాగ్రత్తలను వివరించండి. ఫోన్‌లో లొకేషన్‌ని ఆఫ్ చేయడం, సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలను పంచుకోకుండా ఉండడం. వంటివి ఇందులో భాగమే. పిల్లలు ఆడుకుంటూ దెబ్బలు తగిలించుకోవడం సహజంగా జరుగు తుంటుంది. ఒకవేళ ఈరు లేనప్పుడు ఇలా జరిగితే వారే సొంతంగా ఫస్ట్ ఎయిడ్ చేసుకునే శిక్షణ ఇవ్వండి. ఇది చాలా సందర్భాల్లో ఉపయోగపడుతుంది. ఇంట్లో ఉండే ముందులను

## లాలి పాడితేనే..

పిల్లలు గలగలా మాట్లాడేస్తుంటే వచ్చే ఆనందమే వేరు కదూ! మరి పిల్లల్లో భాషా నైపుణ్యాలు మెరుగుపడాలంటే ఏం చేయాలో తెలుసా! సాధారణంగా పసివాళ్లకు మాటలు నేర్పించే క్రమంలో అమ్మ, నాన్న , తాత.. అంటూ పదాలు చెబుతుంటాం కానీ నిజానికి ఏడు నెలలు వచ్చే వరకూ పసి పిల్లలు ఆ పదాలను అర్థం చేసుకోలేరట. పదకొండు నెలల వరకూ అస్పష్టంగానే అర్థమవుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. అందుకే మొదటి నెలల్లోనే పాటలు, పద్యాల రూపంలో మనం వాళ్లకు చెప్తే. త్వరగా గ్రహిస్తారట. మరి ఇంకేం మీ పిల్లలకూ లాలి పాటలు పాడేయండి. భాషను త్వరగా నేర్చుకుని గలగలా మాట్లాడేస్తారు.

# జంతువుల, పక్షుల నీళ్ల డబ్బాలు







చాలా మందికి మొక్కల పెంపకమంటే ఓ పనికాదు, విశ్రాంతి. అందుకే ఉదయం, సాయంత్రం సరదాగా తోటలో సమయం గడుపుతుంటారు. పచ్చని మొక్కల మధ్య, చల్లని గాలి హాయిగా అనిపిస్తుంది. మరి అలాంటప్పుడు తోటపనికి ఉపయోగించే వస్తువులు కూడా అందంగా, ఆకర్షణీయంగా ఉంటే.. ఇంకా బావుంటుంది. కదా ! ఆ ఆలోచనలోంచి వచ్చినవే ఈ వాటరింగ్ క్యాన్‌లు. రకరరకాల పక్షులు, జంతువుల రూపాల్లో మార్కెట్లోకి వచ్చేశాయి. ఏనుగు, చేప బాతు.. లాంటి ఆకృతుల్లో చూడ్డానికి ముద్దుగానూ, అందంగానూ ఉంటూ గార్డెన్‌కు కొత్త అందాన్నిస్తాయివి. ఇలాంటి క్యాన్‌లతోనట మొక్కలకు నీళ్లు పోయాలంటే పిల్లలూ ఆసక్తి చూపిస్తారు. వీటిల్లో నీటిని నింపడమూ, వాడడమూ తేలికే. గార్డెనింగ్, హోమ్ ప్లాంటింగ్‌కు ఇవి బాగుంటాయి. మెటల్, ప్లాస్టిక్ రకాల్లో దొరికే ఈ క్యాన్లు ఎక్కువకాలం మన్నుతాయి కూడా. వీటిని గార్డెనింగ్ ఇష్టపడే మీ స్నేహితులకూ, బంధువులకూ బహుమతిగా ఇవ్వొచ్చు. నచ్చాయా మరి!







## యముడి తీర్మానం

ఆధ్యాత్మికం


**ఒక రాజ్యంలో మహారాజు** బీదసాదలకు నిత్యం అన్నదానం చేయించేవాడు. ఓ రోజు భోజన వితరణ చేయిస్తుండగా, ఓ గద్ద పామును నోట కరచుకొని పోతోంది. పాము గద్ద పట్టు నుంచి తప్పించు కోవటానికి విశ్వప్రయత్నం చేస్తోంది. ఆ ప్రయాసలో దాని కోరల నుంచి జారిన విషం భోజన పదార్థాల్లో పడింది. అదెవరూ గమనించలేదు. కొంతసేపటికి ఆ ఆహారం తిన్న పేదలు చనిపోగా రాజు దిగ్భ్రాంతి చెందాడు. ఈ పాపానికి కారణం ఎవరన్నది యమలోకంలోచర్చనీయాంశ మైంది. గద్ద ఆహార సేకరణలో పామును పట్టుకుంది,. సర్పం ప్రాణభయంతో విషం చిమ్మింది. ఈ పొరపాటు రాజుకు తెలియదు. ఆ పాపం ఎవరి ఖాతాలో వేయాలని చిత్రగుప్తుడు అడిగితే- ముందు భూలోకానికి పదమన్నాడు. దారిలో కొందరిని కదిలించాడు. మహారాజు అన్నదానం పేరుతో విషం పెట్టి చంపుతున్నాడు అని కొందరు, జనాభాను తగ్గించేందుకు విష ప్రయోగం చేయిస్తున్నాడు అని మరికొందరు మాట్లాడుకుంటున్నారు. నిజం తెలుసుకోకుండా తమ కాలాన్ని వృథా చేసుకుంటూ గాలి వార్తలు, వదంతులను వ్యాపింప చేస్తున్న వీళ్లందరి ఖాతాలో వేయిండి.ఆ పాపమంతా అంటూ చిత్రగుప్తుడికి ఆజ్ఞ జారీ చేశాడు యమధర్మరాజు. ప్రచారంలో ఉన్న ఈ కథలో వాస్తవం ఎంతో కానీ.. అసత్యాలను ప్రచారం చేయడం మాత్రం మహా పాపమని అర్థం చేసుకోవాలి.



## ఇంట్లోనే సహజ నిగారింపు

**ఆన్‌లైన్‌లో ఎక్కువగా వెదికిన వాటిల్లో అందానికి ఇంటి చికిత్సలూ ఒకటి. ఎన్ని రకాల క్రీములున్నా.. సహజమైనవి చేసే మేలే ఎక్కువ మరి. మీరూ ఆ ప్రయోజనం పొందాలి అనుకుంటున్నారా? అయితే వీటిని ప్రయత్నించేయండి.**

**బేకింగ్ సోడా-యాపిల్ సిడార్ వెనిగర్..** చర్మంపై పేరుకుపోయిన మృతకణాలను తొలగించడంలో వంట సోడా బాగా పని చేసుత ంది. చెంచా వంటసోడాలో రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగర్ చేర్చి, పేస్టులా చేసుకోవాలి. ముకాన్ని కడిగి, తడి లేకుండా తుడిచాక ఈ మిశ్రమాన్ని పట్టించాలి. పది నిమిషాల తర్వాత గాఢత తక్కువ ఉండే ఫేస్‌వాష్‌తో కడిగేస్తే సరి. మెరిసే చర్మం మీ సొంతం.



**నిమ్మ..** చర్మాన్ని మెరిపించడంలో నిమ్మదీ ప్రత్యేక పాత్రే. దీనిలోని విటమిన్ సి సహజ పని చేస్తుంది. ఒక నిమ్మచెక్కను సన్నటి చక్కెరలో ముంచి ముఖంపై మృదువుగా మర్దనా చేస్తే చాలు. అయిదు నిమిషాలయ్యాక గోరువెచ్చని నీటితో శుభ్రం చేస్తే సరి. చర్మరంధ్రాలను లోతుగా శుభ్రం చేసి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అలర్జీలు, యాక్నే రాకుండానూ చూస్తుంది.

**అరటి-తేనె..** బాగా పండిన అరటి పండులో చిన్న ముక్క తీసుకొని గుజ్జులా చేయాలి. దానికి చెంచా తేనె, నాలుగైదు చుక్కలు నిమ్మరసం కలిపి, మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దీన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి, పావుగంటసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి. అరటిలో పుష్కలంగా ఉండే ఎ,బి,ఇ విటమిన్లు చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు. నల్లమచ్చలనీ తగ్గస్తాయి. తేనెలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని తేమగా ఉంచు తాయి.

**నారింజ తొక్కలతో..** చెంచా నారింజ తొక్కల పొడికి, చెంచా తేనె, చిటికెడు పసుపు కలిపి మెత్తని చూర్ణంలా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని శుభ్రమైన ముఖానికి పట్టించి ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసి, మాయిశ్చరైజర్‌ను రాస్తే సరి. దీనిలో ఉండే సి విటమిన్ ముఖంపై ముడతలు, గీతలను తగ్గించడంలో సాయపడుతుంది.

## కళ్లు మూస్తే మర్చిపోం..

మనలో చాలామంది ఏదో ధ్యాసలో పడి కొన్ని విషయాలను మర్చిపోతుంటాం. తిరిగి ఎంత ప్రయత్నించినా గుర్తు రాదు. అయితే 15 నిమిసాలు కళ్లు మూసుకోండి. అదే గుర్తొస్తుంది. ఎల అంటారా.. లీగల్ అండన క్రిమినాలజీ సైకాలజీ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం కొన్ని నేరాలు జరిగినప్పుడు దానికి సంబంధించిన ప్రత్యేక్ష సాక్షులు ఏదైనా విషయం మర్చిపోతే దానిని గుర్తు చేసుకోవ డానికి ఒక సారి కళ్లు మూసుకుంటారట. అప్పుడు మరింత సమాచారాన్ని గుర్తు తెచ్చుకుంటారని పరిశోధనల్లో తేలింది. కాబట్టి, ఇకపై ఏదైనామర్చిపోయినప్పుడు ప్రశాంతంగా కళ్లు మూసుకొని ఆలోచించండిచాలు. ఠక్కున గుర్తొచ్చేస్తాయి.





# బంగ్లాదేశ్‌పై భారత్ విక్టరీ

## తొలి టెస్ట్‌లో 280 పరుగులతో ఘన విజయం

## 27 నుండి కాన్పూర్‌లో రెండో టెస్ట్ మ్యాచ్

**ఢిల్లీ:** సొంత గడ్డ మీద తొలి టెస్టులో బంగ్లాదేశ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. చెన్నైలోని చెపాక్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 280 పరుగుల తేడాతో టీమిండియా చేతిలో బంగ్లాదేశ్ చిత్తుచిత్తుగా ఓటమిని చవిచూసింది. ఆదివారం 515 పరుగుల భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లా జట్టు 234 పరుగలకు ఆలౌట్ అయి వెనుదిరిగింది. దీంతో భారత్ 280 పరుగుల ఆధిక్యంతో విజయం కైవసం చేసుకుంది. ఇక బంగ్లాదేశ్ కెప్టెన్ షాంట్ 82 పరుగలతో హాఫ్ సెంచరీ సాధించగా, టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ 6 వికెట్లు పడగొట్టాడు రవీంద్ర జడేజా 3 వికెట్లు, బుమ్రా 1 వికెట్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలి ఇన్నింగ్స్‌ను ఆరంభించిన టీమిండియా ఆలౌ రౌండర్లు అశ్విన్, జడేజా చెలరేగి ఆడటం వల్ల 376 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత భారత్ పేసర్ల ధాటికి బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగలకే కుప్పకూలింది. తర్వాత శుభమన్ గిల్, రిషబ్ పంత్‌లు సెంచరీలతో కదం తొక్కడడంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌ను 4 వికెట్లు నష్టానికి 287 పరుగుల స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. రెండు టెస్టుల సిరీస్‌లో రోహిత్ సేన 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆరంభంలో కొంచెం వెనకంజ వేసినట్లు కనిపించిన టీమిండియా అద్భుతంగా పుంజుకుని కేవలం మూడున్నర రోజుల్లోనే టెస్టు మ్యాచ్‌ను ముగించింది. 515 పరుగులు భారీ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాదేశ్ భారత్ స్పిన్నర్ల ధాటికి 234 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 158 పరగులతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన బంగ్లాదేవ్ మరో 76 పరుగులు జోడించి మిగిలిన 6 వికెట్లను కోల్పోయింది. నాలుగో రోజు ఆట ఆరంభంలో బంగ్లాదేవ్ పతనాన్ని షకీబ్ అల్ హసన్‌తో కలిసి కెప్టెన్ షాంటో కాసేపు అడ్డుకోగలిగాడు. వీరిద్దరూ 5 వికెట్‌కు 48 పరుగులు జోడించారు. అశ్విన్ రాకతో బంగ్లాదేశ్ పని అయిపోయింది. సెంచరీతో బంగ్లాను దెబ్బ తీసిన అశ్విన్ బంతితోనూ చుక్కలు చూపించాడు. ఇక బాంగ్లాదేశ్ బ్యాటర్లలో కెప్టెన్ షాంటో 82 పరుగులతో ఒంటరి పోరాటం చేశాడు. జాకీర్ హసన్ 33 పరుగులు, షాద్మన్ 35 పరుగులు, షకీబ్ అల్ హసన్ 25 పరుగులు చేశారు. అటు బ్యాట్‌తోను, మరోపక్క బంతితోనూ అదరగొట్టిన అశ్విన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. కాగా రెండో టెస్టు ఈ నెల 27వ తేదీ నుండి కాన్పూర్ వేదికగా జరగనుంది.

## సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ కీలక విజయం

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్‌లీగ్ (ఐఎస్‌ఎల్)-2024 టోర్నీలో జెంషెడ్‌పూర్ ఎఫ్‌సీ కీలక విజయాన్ని నమోదు చేసింది. జెంషెడ్‌పూర్‌లో జరిగిఇన మ్యాచ్‌లో జెంషెడ్‌పూర్ ఎఫ్‌సీ జట్టు 3-2గోల్స్ తేడాతో ముంబై సిటీ ఎఫ్‌సీని ఓడించింది. జెంషెడ్‌పూర్ తరపున 36వ నిముషంలో జె ముర్రే, 44వ, 50వ నిముసాల్లో జేవీ హెర్నాండెజ్ గోల్స్‌నమోదుచేశారు.ముంబై ఆటగాళ్లలో ఎస్ కరేలిస్ 18వ నిముషంలో, వాన్‌నీఫ్ 77వ నిముషంలో గోల్స్‌సాధించారు. ఇకకోల్‌కతాలో మొహమ్మదాస్ స్పోర్టింగ్ క్లబ్, ఎఫ్‌సీ గోవా మధ్య జరిగిన మరో మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. మొహమ్మదాస్ తరపున 66వ నిముషంలో పెనాల్టీ ద్వారా ఎ గోమెజ్ గోల్ కొట్టగా, గోవా ఆటగాళ్లలో ఎ సాధికు 90+4తో ఏకైక గోల్ సాధించాడు.

## హాంగ్జా, చెంగూ టెన్నిస్ టోర్నీల్లో సెమీ ఫైనల్స్‌కు భారత్

**ఢిల్లీ:** టెన్నిస్ టోర్నీల్లో భారత్ దూసుకెళుతోంది. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటీపీ) టోర్నీ హాంగ్జా ఓపెన్ టెన్నిస్ డబుల్స్‌లో సెమీస్‌లోకి అడుగు పెట్టింది. హోరాహోరీగా సాగిన క్వార్టర్ ఫైనల్లో నెడుంజెళియన్-ప్రశాంత్ 6-7 (4/7), 7-6 (8/6), 10-8తో రెండో సీడ్ బ్రిటన్‌కు చెందిన జులియన్ కాశ్-లాయిడ్ గ్లాస్‌పూల్ జోడీపై చెమటోడ్చి గెలిచారు. మ్యాచ్ ప్రారంభం నుండి పోటాపోటీగా జరిగిన ఈ పోరులో టై బ్రేక్‌కు దారి తీసిన తొలి సెట్‌ను భారత్ ద్వయం కోల్పోయింది. తర్వాత రెండో సెట్‌లో తమ కన్నా మెరుగైన ర్యాంకు జంటతో ధీటుగా పోరాటం చేసింది. వరుసగా ఈ సెట్ కూడా టై బ్రేక్ వరకూ వెళ్లినా భారత్ జోడీ ఈ సెట్‌లో ఎలాంటి పొరపాట్లకు తావ్వికుండా గెలిచి పోటీలో నిలిచింది. నిర్ణయక మూడో సెట్‌లోనూ ఇరు జోడీలు ఏ మాత్రం తగ్గ లేదు. నువ్వానేనా అన్నట్లు ప్రతీ పాయింట్ కోసం శ్రమించాయి. చివరకు భారత్ ద్వయం 10-8తో గెలిచి ఊపిరి పీల్చుకుంది. రెండు గంటల పాటు ఈ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. సెమీస్‌లో మూడో సీడ్ ఉరుగ్వేకు చెందిన ఎరియెల్ బెహర్-అమెరికాకు చెందిన రాబర్ట్ గెలోవే జంటతో భారత్ ద్వయం తలపడనుంది. కాగా ఎటీపీ టోర్నీ చెంగ్డూ ఓపెన్‌లో మరో భారత్ డబుల్స్‌నఆటగాడు యూకీ బాంబ్రీ సెమీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. యూకీ బాంబ్రీ-ఫ్రాన్స్ ప్లేయర్ అల్బానో ఒలివెట్టి జోడీ చక్కని పోరాట పటిమతో తమకన్నా మెరుగైనా ర్యాంకింగ్ ప్లేయర్లను ఖంగుతినిపించింది.

పురుషుల డబుల్స్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్లో యూకీ బాంబ్రీ-ఒలివెట్టి జంట 5-7, 6-3, 12-10తో ఈక్వెడార్‌కు చెందిన గాంజాలో ఎస్కోబార్-డీగో హిదాల్గో జోడీపై చెమటోడ్చి గెలిచింది. ఆరంభ సెట్‌లో వెనకబడిన భారత్-ఫ్రాన్స్ ద్వయం రెండో సెట్‌లో అసాధారణ ఆటతీరుతో ఈక్వెడార్ జంటకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా సెట్‌ను కైవసం చేసుకుంది. కీలకమైన ఆఖరి సెట్ ఊహించని విధంగా సాగింది. ఇరు జోడీలు ధీటుగా ఆడటంతో ప్రతీ పాయింట్ కోసం పెద్ద పోరాటం తప్ప లేదు. చివరకు 12-10తో యూకీ బాంబ్రి జోడీ సెట్‌తో పాటు, మ్యాచ్ గెలిచింది. ఇక సెమీ ఫైనల్లో భారత్-ఫ్రాన్స్ జోడీ రెండో సీడ్ క్రోయేషయాకు చెందిన ఇవాండ్ డొడిగ్-బ్రెజిల్‌కు చెందిన రాఫెల్ మాటోస్ జంటను ఎదుర్కొంటుంది.

# ప్రత్యర్థులకు సెంచరీల టెర్రర్

## దడ పుట్టిస్తున్న టీమిండియా

## 74 పాయింట్లతో భారత్ మొదటి స్థానం!



**ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్‌కు ఎంతో దూరంలో లేదు. తాజాగా టీమిండియా ఫైనల్స్‌కు చేరుకునేందుకు సొంత గడ్డపై బాంగ్లాదేశ్‌తో పోరాడుతోంది. ఇందులో టిమిండియా బ్యాటర్లు సెంచరీలతో ప్రత్యర్థులకు దడ పుట్టిస్తోంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి సంబంధించిన పాయింట్ల పట్టికలో టీమిండియా 74 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. భారత్ ఇప్పటి వరకూ 9 మ్యాచ్‌లు ఆడగా, అందులో 6 గెలిచి, 2 ఓడిపోగా, 1 మ్యాచ్ డ్రా చేసుకుంది. టీమిండియా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2025ఫైనల్‌ను ఆడాలనుకుంటే, అది నిరంతరం బాగా రాణించాల్సి ఉంటుంది. ఈక్రమంలో బ్యాట్స్‌మెన్స్ నుండి సెంచరీ ఇన్నింగ్స్‌లు కూడా ఆశిస్తున్నారు. ఇప్పటి వరకూ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లోఓ అత్యధిక సెంచరీలు చేసిన ఐదుగురు టీమిండియా బ్యాటర్ల గురించి తెలుసుకుంటే రోహిత్ శర్మ ముందున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున త్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ నిలిచాడు. 2019 నుండి ఇప్పటి వరకూ 33 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ 56 ఇన్నింగ్స్‌ల్లో 9 సెంచరీలు సాధించాడు. అతను 48.35 సగటుతో 2563 పరుగులు చేశాడు. ఇక బంగ్లాదేశ్‌పై సెంచరీ చేసిన తర్వాత, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, మయాంక్ అగర్వాల్ కంటే శుభ్‌మన్ గిల్ ముందున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో 5 సెంచరీలు సాధించి రెండో స్థానానికి చేరుకున్నాడు. 2020 నుండి గిల్ 26 మ్యాచ్‌లలో 48 ఇన్నింగ్స్‌లలో 37.46 సగటుతో 1611 పరుగులు చేశాడు. ఈ ఏడాది ఐదు సెంచరీల్లో మూడు సెంచరీలను శుభ్‌మన్ సాధించాడు. అలాగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరపున అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో మయాంక్ అగర్వాల్ మూడో స్థానంలో ఉన్నాడు. మయాంక్ 2019 నుండి 2022 వరకూ భారత్ తరపున 4 సెంచరీలు చేశాడు. ఈ కాలంలో అతను 19 మ్యాచ్‌లు ఆడాడు. అతను వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రికార్డుల్లో 39.18 సగటుతో 1293 పరుగులు చేశాడు. అయితే పేలవమైన ఫామ్ కారణంగా టీమిండియాలో స్థానం కోల్పోయాడు. కాగా బంగ్లాదేశ్‌పై సెంచరీ చేయడంలో రిషబ్ పంత్ ఈ జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. 2019 నుండి ఇప్పటి వరకూ 25 టెస్టులు ఆడిన రిషబ్ 43 ఇన్నింగ్స్‌ల్లో 1723 పరుగులు చేశాడు. అతని పేరిట 4 సెంచరీలు నమోదయ్యాయి. చాలా కాలం తర్వాత పంత్ టీమిండియా తరపున టెస్టుల్లోకి వచ్చాడు. కాగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించాడు. కోహ్లీ 37 మ్యాచ్‌లు ఆడిన 62 ఇన్నింగ్స్‌ల్లో 4 సెంచరీలతో సహా 2258 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని వ్యక్తిగత స్కోరు 254 పరుగులుగా నిలిచింది. టీమిండియా తరపున వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో అత్యధిక సెంచరీలు సాధించిన వ్యక్తుల జాబితాలో కోహ్లీ ఐదో స్థానంలో ఉన్నాడు.



# ఫిడె చెస్ ఒలింపియాడ్‌లో భారత్‌కు స్వర్ణం

## దేశానికి తొలిసారి స్వర్ణం అందించిన గుకేశ్ టీం

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్-2024లో భారతన స్వర్ణ చరిత్ర లిఁచింది. ఒలింపిక్స్ తరహాలో జరిగే ఫిడె చెస్ ఒలింపియాడ్‌లో దేశానికి తొలిసారి స్వర్ణం అందించారు. హంగేరీలోని బుడా పెడాపెస్ట్‌లో ఆదివారం జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్ ఓపెన్ విభాగంలో భారత్ బృందం పసిడి కాంతులు విరజిమ్మింది. నల్ల పావులతో ఆడిన గ్రాండ్ మాస్టర్ డి గుకేశ్ రష్యా ఆటగాడు వ్లాదిమిర్ ఫెడోసీవ్‌పై అద్భుత విజయంతో దేశానికి బంగారు పతకం సాధించి పెట్టాడు. ఈ టోర్నీలో గుకేశ్‌తో పాటు, ఎ అర్జున్, ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతీ, పి హరికృష్ణ, శ్రీనాధ్ నారాయణన్ (కెప్టెన్)లతో కూడిన బృందం అద్భుతంగా రాణించింది. రెండేండ్లకు ఒకసారి జరిగే ఈ టోర్నీలో 2022లో కాంస్యంతో సరిపెట్టుకున్న భారత్‌కు ఈ సారి స్వర్ణం దక్కడం గమనార్హం. 2014లోనూ ఇండియా కంచు పతకాన్ని సాధించింది.2014లోనూ ఇండియా కంచు పతకాన్ని దక్కించుకుంది. కాగా భారత్ గ్రాండ్ మాస్టర్లు ఏళ్ల తరబడి పోటీ పడుతున్నా అందని ద్రాక్షగానే ఉన్న బంగారు పతకం ఎట్టకేలకు దక్కే అవకాశం వచ్చింది.ఈ చెస్ ఒలింపియాడ్‌లో ఆరంభం నుండి అద్భుత ప్రదర్శన కనపరుస్తున్న భారత్ పురుషుల జట్టు 10 రౌండ్ల తర్వాత అజేయంగా అగ్రస్థానంలో నిలిచింది. గ్రాండ్ మాస్టర్ అర్జున్ కీలకమైన ఆఖరి పోరులో విజయం సాధించాడు. దీంతో అర్జున్, దొమ్మరాజు గుకేశ్, ప్రజ్ఞానంద, విదిత్ గుజరాతి, హారికృష్ణలతో కూడిన భారత్ బృందం మరో రౌండ్ మిగిలి ఉండగానే పసిడి దిశగా మరో అడుగు ముందుకు వేసింది. ఇప్పటి వరకూ ఆడిన 10 రండ్లలో 9 రౌండ్లలో విజేతగా భారత్ నిలిచింది. ఒక్క 9వ రౌండ్‌లో మాత్రం ఉజ్బెకిస్థాన్ భారత్ టీమ్‌ను డ్రాలతో నిలువరించింది. దీంతో ఈ మ్యాచ్ 2-2తో టై గా ముగిసింది. తాజాగా జరిగిన 10వ రౌండ్‌లో భారత్ ఆటగాళ్లు 2.5-1.5తో అమెరికాను ఓడించారు. గుకేశ్ ఫాబియానో కరువానాపై గెలిచి మంచి ఆరంభం ఇచ్చాడు. కానీ తర్వాత మ్యాచ్‌లో ప్రజ్ఞానంద, వెస్లి సో చేతిలో ఓడిపోవడంతో స్కోరు సమమైంది. ఈ దశలో విదిత్ గుజరాతి లెవాన్ అరోనియన్‌తో గేమ్ డ్రా చేసుకోవడంతో మరోసారి 1.5-1.5 వద్ద మళ్లీ స్కోరు టై అయింది. కీలకమైన నాలుగో మ్యాచ్‌లో బరిలోకి దిగిన అరుజన్, లినియార్ పెరెజ్‌పై గెలుపొందడంతో భారత్ ఈ టోర్నీలో 9వ విజయాన్ని సాధించింది. ఇక 10 రౌండ్ల తరార్వత 19 పాయింట్లతో భారత్ అగ్రస్థానంలో నిలవగా చైనా ప్రస్తుతం 17 పాయింట్లతో ఉంది. చివరి రౌండ్‌లో భారత్ గెలవడంతో స్వర్ణ పతకం లభించింది.

# ఈ వారం మార్కెట్ మంత్రాంగం


**ముంబై, సెప్టెంబర్ 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం ఎలా ఉంటాయనే అనుమానాలు దేశీయ ఇన్వెస్టర్లలో కొనసాగుతోంది. వాస్తవానికి దేశీయంగా ఎలాంటి పెద్ద పరిణామాలు లేక పోయినా, ఈ వారం స్టాక్ మార్కెట్ల దిశను గ్లోబల్ ట్రెండ్, విదేశీ ఇన్వెస్టర్ల కార్యకలాపాలు నిర్ణయిస్తాయి. నెలవారీ డెరివేటివ్స్ కాంట్రాక్టుల సెటిల్‌మెంట్ కారణంగా ఈ వారం మార్కెట్లో కొంత ఒడుదుడుకులు కనిపించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గతవారం యుఎస్ సెంట్రల్ బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ కీలక వడ్డీ



రేట్లను 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన భారతీయ స్టాక్ మార్కెట్లు గత వారం రికార్డుస్థాయిలో పెరిగాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త రికార్డు స్థాయిలకు చేరుకోవడంతో పాటు ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.6 లక్షల కోట్లు పెరిగింది. చారిత్రాత్మకంగా అమెరికాలో వడ్డీరేట్ల తగ్గింపు వర్ధమాన మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపిందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ లిమిటెడ్ రీసెర్చ్ హెచ్ సంతోష్ మీనా అన్నారు. ప్రపంచ ఇన్వెస్టర్లలో భారత్ ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా అవతరించిందన్నారు. ఈ వారంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు దూకుడుగా కొనుగోళ్లు జరిపారన్నారు. గడచిన శుక్రవరం ఒక్కరోజునే భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐలు రూ.14వేల కోట్లకుపైగ పెట్టుబడులు పెట్టారు. ఈ వారం మార్కెట్లకు మార్గనిర్దేశం చేసే ప్రధాన ఈవెంట్స్ లేనప్పటికీ, యుఎస్ స్థూల ఆర్థికడేటా మార్కెట్‌కు ముఖ్యమైనదిగా ఉంటుంది. దేశీయ సంస్థాగత ప్రవాహాలను కూడా నిశితంగా పరిశీలించడంతో పాటు, భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు ఒక ముఖ్యమైన అంశంగా కొనసాగుతాయని మీనా అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం మార్కెట్‌పై భౌగోళిక రాజకీయ ప్రమాదాల ప్రభావం కనిపించనప్పటికీ ఇది మార్కెట్‌కు పెద్ద ముప్పును కలిగిస్తుందని మీనా పేర్కొన్నారు. డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ కారణంగా మార్కెట్లో అస్థిరత ఉండవచ్చని అన్నారు. మార్కెట్ నెమ్మదిగా పురోగమిస్తోందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ సిద్ధార్థ్ ఖేమ్కా పేర్కొన్నారు. బలమైన ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు, ఆరోగ్యకరమైన దేశీయ స్థూల కారకాలు, యుఎస్ ఆర్థికవ్యవస్థలో మంద గమనం గురించి తగ్గుతున్న ఆందోళనల కారణంగా ఈ వారం సానుకూల మొమెంటమ్ కొనసాగుతుందని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అమెరికా డాలర్‌తో రూపాయి మారకం కదలికలు, అంతర్జాతీయ చమురు బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడాయిల్ ధరల్లో హెచ్చుతగ్గులు కూడా మార్కెట్ దిశను ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# మార్కెట్లో ఐపిఒల సందడి..

**ముంబై, సెప్టెంబర్ 22:** ఐపిఒల సందడి వచ్చే వారం కూడా కొనసాగనుంది. 11 ఐపిఒలు వచ్చే వారం సబ్‌స్క్రిప్షన్‌కు రానుండగా, 14 కంపెనీలు స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. ఈ 11కంపెనీలు మార్కెట్ నుంచి రూ.900 కోట్లను సమీకరించనున్నాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన మన్బా ఫైనాన్స్ రూ.151 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో ఐపిఒకు వస్తోంది. సెప్టెంబర్ 23న ప్రారంభమై 25న ముగుస్తుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ధరల శ్రేణి రూ.114-120గా కంపెనీ నిర్ణయించింది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.45.25 కోట్లను సమీకరించింది. ఐపిఒద్వారా రూ.1.25 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది. కెఆర్‌ఎన్ హీట్ ఎక్ఛేంజర్ అండ్ రిఫ్రిజిరేటర్ సైతం 342 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు వస్తోంది. సెప్టెంబరు 25న ప్రారంభమై సెప్టెంబర్ 27న ముగియనుంది. ధరల శ్రేణిని రూ.209-220గా కంపెనీ నిర్ణయించింది. డబ్ల్యూఎల్ త్రిడి ఇండియా ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభం కానుంది. 25న ముగియనుంది. ధరల శ్రేణి రూ.142-150గా కంపెనీ నిర్ణయించింది. త్రిడి ప్రింటింగ్ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన ఈ కంపెనీ, రూ.25.6 కోట్ల నిధులను సమీకరించనుంది. రాపిడ్ వాల్వ్స్ ఐపిఒ సెప్టెంబర్ 23-25 తేదీల్లో సబ్‌స్క్రిప్షన్‌కు రానుంది. రూ.3041 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.210-222. టెక్‌ఎరా ఇంజినీరింగ్ రూ.31కోట్లు, యునిలెక్స్ కలర్స్ అండ్ కెమికల్స్ రూ.15.09 కోట్లు, థింకింగ్ హ్యాట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సొల్యూషన్స్ రూ.15.09 కోట్లు ఐపిఒలు సెప్టెంబర్ 25న ప్రారంభం కానున్నాయి. ఇక ఎస్‌ఎంఇ సెగ్మెంట్‌లో సాజ్ హోటల్స్ రూ.27.63 కోట్లు ఐపిఒ సెప్టెంబర్ 27న ప్రారంభం కానుంది.




# వాణిజ్యం

# భారత్‌లో పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** యుపిఐ ఐడిలు లేదా ఫోన్ నంబర్‌ల వంటి ప్రత్యేక ఐడెంటిఫైయర్‌లను ఉపయోగించి వినియోగదారులు డబ్బును బదిలీ చేయగల మొబైల్-ఫస్ట్ సిస్టమ్‌గా పనిచేస్తుంది. బిల్లు చెల్లింపులు, క్యూఆర్ కోడ్ ఆధారిత లావాదేవీలు, థర్డ్-పార్టీ యాప్‌లతో అనుసంధానం చేయడంతో సహా కేవలం డబ్బు పంపడమే కాకుండా అనేక రకాల ఆర్థిక సేవలకు యుపిఐ మద్దతు ఇస్తుంది. ఐఎంపిఎస్ గ్రహీత ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌పి కోడ్ వంటి వివరాలను ఉపయోగించి బ్యాంకు ఖాతాల మధ్య డబ్బును బదిలీ చేయడానికి ప్రాథమికంగా రూపొందించారు. ముఖ్యంగా యుపిఐ పీర్-టు-పీర్ లావాదేవీల కోసం సులభంగా ఉంటుంది. నగదు బదిలీకు ఖాతా నంబర్లు లేదా ఐఎఫ్ఎస్‌సి కోడ్‌ల వంటి సంక్లిష్ట వివరాలను నమోదు చేయాల్సిన అవసరం లేదు. డబ్బు బదిలీకు ఐఎంపిఎస్ మరింత అధికారికం, తరచుగా వివరణాత్మక సమాచారం అవసరం. సాధారణంగా యుపిఐ ప్రతి లావాదేవీకి రోజువారీ లావాదేవీ పరిమితి రూ.లక్ష వరకు ఉంటుంది. అయితే ఐఎంపిఎస్ రోజువారీ లావాదేవీ పరిమితులు సాధారణంగా ఎక్కువగా ఉంటాయి.

ఐఎంపిఎస్ ద్వారా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు బదిలీ చేయవచ్చు. యుపిఐ ఐడీలన్నీ ప్లాట్‌ఫారమ్‌లు, బ్యాంక్‌లలో పని చేస్తాయి. అంటే వినియోగదారులు గ్రహీతకు సంబంధించిన బ్యాంకు ఖాతా నంబర్ తెలుసుకోవాల్సిన అవసరం లేదు. ఐఎంపిఎస్ బదిలీలు నిర్ధిష్ట బ్యాంకు ఖాతాకు మాత్రమే చేస్తారు. అందువల్ల ఐఎంపిఎస్ ద్వారా నగదు బదిలీకు బ్యాంకు వివరాలు అవసరం. యుపిఐ లావాదేవీల్లో చాలా వరకు ఉచితంగా లేదా వ్యాపారులకు తక్కువ ఛార్జీలతో ఉంటాయి. అయితే ఐఎంపిఎస్ లావాదేవీలకు బ్యాంకు, లావాదేవీ మొత్తాన్ని బట్టి ఛార్జీలు సాధారణంగా తక్కువగా ఉండవచ్చు.



# 'ఇవి' రంగంలోకి టాటా ఎంట్రీ..

**ముంబై, సెప్టెంబర్ 22:** ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో ఇటీవల కాలంలో కొత్త పుంతలు తొక్కుతుంది. ఈ నేపథ్యంలో అన్నికంపెనీలు తమ హవా చూపేందుకు ఇవి రంగంలో అడుగుపెడుతున్నాయి. అయితే భారత దేశ కంపెనీ అయిన టాటా గ్రూప్ కూడా ఇవి రంగంలోకి అడుగుపెట్టనుంది. టాటా గ్రూప్ కంపెనీ స్ట్రైడర్ సైకిల్ వోల్టిక్ ఎక్స్, వోల్టిక్ గో అనే రెండు కొత్త ఎలక్ట్రిక్ సైకిళ్ల మోడళ్లను విడుదల చేసింది. ఈ రెండు సైకిళ్లపై ప్రస్తుతం 16శాతం వరకు తగ్గింపును అందిస్తుంది. వాయుకాలుష్యంతోపాటు పట్టణ ట్రాఫిక్‌రద్దీ నేపథ్యంలో ఈఇ-సైకిళ్లు కచ్చితంగా ప్రజలను ఆకట్టుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. టాటా స్ట్రైడర్‌కు సంబంధించిన వోల్టిక్ ఎక్స్ ప్రారంభ ధర రూ.31, 495. ఈ రెండు సైకిళ్లు 48వి స్ప్లాష్ ప్రూఫ్ బ్యాటరీతో వస్తున్నాయి. అందువల్ల ఇ-సైకిళ్లు కేవలం మూడు గంటల్లో పూర్తిగా ఛార్జ్ అవుతాయి. అలాగే ఒక్కోఛార్జ్‌కు 40కిలోమీటర్ల పరిధిని అందిస్తాయి. ముఖ్యంగా ఈ సైకిల్ వోల్టిక్ జిఒ ఫ్రేమ్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. ఇది రైడర్‌లకు సౌకర్యాన్ని, సౌలభ్యాన్ని అందిస్తుంది. వోల్టిక్ ఎక్స్ మౌంటేన్ బైక్-శైలి డిజైన్‌తో వస్తుంది. ఇది పట్టణ ప్రయాణాలతో పాటు తేలికపాటి ఆఫ్-రోడ్ అడ్వెంచర్‌లకు అనువైనది. ఈ రెండు మోడళ్లలో డ్యూయల్ డిస్క్ బ్రేక్‌లు ఉన్నాయి. ఇ-బైక్‌ల జనాదరణ పెరగడంతో పాటు సాంప్రదాయ సైక్లింగ్ అనుభవాన్ని అందించే ఈ సైకిళ్లు పర్యావరణ అనుకూల రవాణా మార్గాన్ని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త ఇ-బైక్ మోడల్స్ వోల్టిక్ ఎక్స్, వోల్టిక్ గో సైకిళ్లు పట్టణ ప్రయాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించామని టాటా ప్రతినిధులు చెబుతున్నారు.



# ఎఫ్‌డి పెట్టుబడిదారులకు అలర్ట్..

**ముంబై, సెప్టెంబరు 22:** బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలకు ప్రజల ఆదరణ ఎక్కువగా ఉంటుంది. డబ్బులు పెట్టుబడి పెట్టడానికి అత్యంత నమ్మకమైన మార్గాలుగా వాటిని భావిస్తారు. నిర్ణీత కాలానికి వడ్డీతో అసలు తీసుకునే అవకాశం, డబ్బులకు పూర్తి భద్రత ఉండడం దీనికి ప్రధాన కారణం. ఎఫ్‌డిలపై వడ్డీరేట్లు బ్యాంకుల వారీగా మారుతూ ఉంటాయి. సీనియర్ సిటిజన్లకు సాధారణ ఖాతా దారుల కంటే ఎక్కువ వడ్డీ అందిస్తాయి. అయితే ఎస్‌బిఐ, ఐడిబిఐ, ఇండియన్ బ్యాంకులకు సంబంధించిన ప్రత్యేక ఎఫ్‌డిలలో పెట్టుబడి పెట్టే గడువు సెప్టెంబర్ 30తో ముగియనుంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐడిబిఐ, ఇండియన్ బ్యాంకు అందించే ప్రత్యేక వడ్డీరేట్లు, నిర్ధిష్ట కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడానికి సెప్టెంబర్ 30 చివరి తేదీ. ఆ తర్వాత ఈ పథకాలను ఆపివేయనున్నారు. వీటి ద్వారా 300 నుంచి 444 రోజుల కాలవ్యవధిలో యేడాదికి 7.05 నుంచి 7.35 శాతం



వరకు వడ్డీ లభిస్తుంది. సురక్షితమైన, రాబడి కోరుకునే వారికి ఇది మంచి అవకాశం. ఇవి సాధారణ వడ్డీరేట్ల కంటే ఎక్కువ ఆఫర్ చేస్తాయి. ఐడిబిఐ బ్యాంకులో ఉత్సవ్ ఎఫ్‌డి పథకం అందుబాటులో ఉంది. దీనిలో 300, 375, 444, 700 రోజుల కాలవ్యవధికి డబ్బులు ఇన్వెస్ట్ చేయవచ్చు. సీనియర్ సిటిజన్లకు యేడాదికి 7.55 నుంచి 7.85శాతం వడ్డీ లభిస్తుంది. సాధారణ, ఎన్ఆర్ఇ, ఎన్ఆర్వో కేటగిరీలో పెట్టుబడి పెట్టేవారు యేడాదికి 7.05 నుంచి 7.35 శాతం వడ్డీని పొందవచ్చు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో అమృత్ కలాష్ అనే ఎఫ్‌డి పథకం అమలవుతోంది. దీనిలో 400 రోజుల కాల వ్యవధిలో పెట్టుబడి పెట్టాలి. సీనియర్ సిటిజన్లకు 7.10 నుంచి 7.60 శాతం వరకూ వడ్డీ రేటు అందిస్తున్నారు. ఇండియన్ బ్యాంకులో ఐఎన్డీ సుప్రీం, ఐఎన్డీ సూపర్ అనే ప్రత్యేక ఎఫ్‌డిలు అమలవుతున్నాయి. సుప్రీం పథకంలో 300 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లకు 7.05 శాతం వడ్డీరేటును అందిస్తున్నాయి. సూపర్‌కు సంబంధించి 400 రోజుల కాలవ్యవధిపై 7.25 శాతం వడ్డీరేటు ఇస్తున్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.